ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, నవంబర్ 23, 2025 | సంపుటి - 22 | సంచిక 62 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## కార్మిక కోడ్‌ల అమలును ఖండించిన TUWJ

- పత్రికా స్వేచ్ఛ, మీడియా హక్కులకు

### తీవ్రమైన ముప్పు అని హెచ్చరిక

2

**కార్మిక సంఘాలతో ఐక్యత వ్యక్తం చేస్తూ టియుడబ్ల్యూజె డిమాండ్లు**

1. నాలుగు కార్మిక కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి.
2. వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాలను పునరుద్ధరించి బలపరచాలి.
3. ఎలక్ట్రానిక్ ,డిజిటల్ మీడియా జర్నలిస్టులకు న్యాయ పరిరక్షణలను విస్తరించాలి. వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలి.
4. ప్రజాస్వామ్య చర్చల కోసం భారతీయ కార్మిక సదస్సును తక్షణమే నిర్వహించాలి.



నాలుగు కార్మిక కోడ్‌లను ఏకపక్షంగా అమలు చేసిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యు జె) తీవ్రంగా ఖండిస్తోంది. ఈ చర్య భారతదేశంలో జర్నలిస్టులు, మీడియా కార్మికులు, అలాగే పత్రికా స్వేచ్ఛ పై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు అభిప్రాయపడ్డారు.

### పెన్నే కదాని తృణీకరిస్తే

# గన్నై కూల్చింది

## కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం

## ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు



- చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు
- ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు
- అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.

**హైదరాబాద్,నవంబర్22(నినాదం):**

హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు.

▸▸తరువాయి2లో..




### విద్యా వ్యవస్థలో మార్పు తేవాలన్నదే

# మా సంకల్పం

- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో 'అగ్రగామి'గా తెలంగాణ
- యువతకు స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్ –స్కిల్లింగ్ పై ఫోకస్
- 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్' లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,నవంబర్22(నినాదం):**

విద్యా వ్యవస్థలో సమూల మార్పు తేవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కూకట్ పల్లిలోని జేఎన్టీయూ హెచ్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ - 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## దమ్ముంటే ఆధారాలతో నిరూపించు

- మీ ఫ్రీహోల్డ్ జీవోల వెనుకున్న రూ. లక్షల కోట్ల మతలబు' ఏంటి...?

వివరాలు 2

- ఏ ప్రభుత్వ భూమిని అమ్మకానికి పెట్టలేదు.. ముందు వాస్తవాలు తెలుసుకో
- 9292 ఎకరాల ఇండస్ట్రియల్ పార్కుల్లో.. పరిశ్రమలకు ప్లాటింగ్ చేసింది 4740 ఎకరాలే
- రాష్ట్రానికి కొత్తగా పెట్టుబడులు రావద్దనేదే మీ అజెండా... అర్థమవుతుంది
- హరీష్ రావు 'అవాస్తవాలపై మంత్రి శ్రీధర్ బాబు స్ట్రాంగ్ కౌంటర్

చెరుకు రైతుల సమస్యలపై

### ఉన్నతాధికారుల కమిటీ

రైతులు, పరిశ్రమల ప్రతినిధులు, సిడిసి ఛైర్మన్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ ప్రభుత్వ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం

### డైరెక్టర్‌గా జయశ్రీ



**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణా ప్రభుత్వ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం డైరెక్టర్ గా జయశ్రీ కొప్పురపు నియమితులయ్యారు. పరిశ్రమల శాఖ ఆధీనంలోని సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ నకు ఆమె నాయకత్వం వహిస్తారు. తెలంగాణా ప్రభుత్వ సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో కార్పోరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఉండేలా ఆమె కృషి చేస్తారు. కార్పోరేట్ సేవారంగంలో ఆమెకు రెండు దశాబ్దాల అనుభవం ఉంది.

అంతర్జాతీయ ప్రమాణాలతో

## యంగ్ ఇండియా గురుకులం

- డిప్యుటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- కోటి మంది మహిళలకు చీరల పంపిణీ

వైరాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



2

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):**

అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టీజీ ఎన్పీడీసీఎల్ ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి వైరాలో సుమారు 20 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల

### పరిశీలన లేదు..

# పర్యవేక్షణ లేదు..!

**పడకేసిన ఇందిరమ్మ పథకం..! 9 నెలల కాలంలో 11 ఇండ్ల నిర్మాణం**

జగిత్యాల జిల్లాలో ఇందిరమ్మ పథకం పడకేసింది.. గజం ముందుకు రెండు గజాల వెనుక్కు ఊగిసలాడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని నిరుపేదల కోసం సొంతింటి కల నిజం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చింది. 2024 మార్చి 11న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం మార్కెట్ యార్డులో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారు.




2

**జగిత్యాల ప్రతినిధి (నినాదం):**

జగిత్యాల జిల్లాలో 10341 లబ్దిదారులను గుర్తించారు. హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం క్షేత్రస్థాయిలో అధికారులు లబ్దిదారులకు ప్రోత్సాహం అందించకపోవడంతో ఇందిరమ్మ పథకం కొట్టుమిట్టాడుతుందనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో 7736 మంది లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోశారు. ఇందులో 3016 ఇండ్లు బేస్మెంట్



3లో..

కోటి మంది మహిళలను

### కోటీశ్వరులను చేస్తం

- మహిళలను ఆర్థిక బలోపేతం చేసేలా చర్యలు
- మహిళా సంఘాల సభ్యులను గుర్తించేలా డ్రెస్ కోడ్
- మంత్రి అనసూయ సీతక్క

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు) (నినాదం):

## పోలీసుల విచారణలో సహకరించని రవి

- విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం
- మూడోరోజు ముగిసిన విచారణ

సినిమాల పైరసీ కేసులో ఐ బొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు.

2

హైదరాబాద్, నినాదం: విచారణలో పోలీసులకు రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్‌వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని రవి సమాధానం చెప్పినట్లు సమాచారం.




# 50-శాతం

## మించకుండా రిజర్వేషన్లు

2

- పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ
- స్థానిక ఎన్నికలపై చర్చకు తెర దింపిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్,నవంబరు 22(నినాదం):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది.




2

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

- సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశనం
- పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము
- సేవే ధర్మం..ప్రేమే మార్గం
- తన సందేశాలతో బాబా పరివర్తన
- లక్షల మందికి తాగునీటి వసతి
- పేదలకు ఉచితంగా వైద్య సేవల కల్పన
- సాయి శతజయంతి ఉత్సవాల్లో ఏపీ సిఎం చంద్రబాబు

వివరాలు 5




సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుక ల్లో ఆమె పాల్గొన్నారు.

### పుట్టపర్తిలో రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికిన సిఎం, మంత్రులు

కేంద్రం లేబర్ కోడ్‌ను

### ఉపసంహరించాలి

ఒంగోలులో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

### దేశ అభివృద్ధిలో మైలురాయి

కొత్త లేబర్‌కోడ్‌పై చంద్రబాబు వ్యాఖ్య

వివరాలు 5

దక్షిణ అండమాన్ మధ్యలో

### అల్పపీడనం

ఎపికి వాతావరణ శాఖ భారీ వర్ష సూచన అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

## మావోయిస్టు పార్టీకి భారీ షాక్

- వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు
- లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్
- గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి



వివరాలు 2

## పరిశీలన లేదు.. పర్యవేక్షణ లేదు..!

లెవల్ కు వచ్చాయని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో మరో విధంగా ఉంది. జిల్లాలోని మూడు నియోజకవర్గాలైన జగిత్యాల కోరుట్ల ధర్మపురి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిస్థితి అధ్వానంగా తయారయింది. ఇతర నియోజకవర్గంలో 3332 మంది లబ్ధిదారులను గుర్తించి ముగ్గు పోశారు. తొమ్మిది నెలల కాలంలో 3 ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే పూర్తి చేశారు. ధర్మపురి నియోజకవర్గంలో 2551 మంది లబ్ధిదారులను గుర్తించి మార్కౌట్ చేశారు. కేవలం రెండు ఇండ్లు మాత్రమే పూర్తి చేశారు. కోరుట్ల నియోజకవర్గంలో 2982 లబ్ధిదారులను గుర్తించారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో హౌసింగ్ అధికారులు రెండు ఇండ్లు మాత్రమే పూర్తి చేశారు. ఇందిరమ్మ పథకం పట్ల జిల్లా ఉన్నతాధికారులకు హౌసింగ్ అధికారులకు మధ్య పూర్తి సమన్వయం కొరబడిందని విమర్శలున్నాయి. చొప్పదండి నియోజకవర్గం లోని రెండు మండలాలైన కొడిమ్యాల, మల్యాల కు సంబంధించి 754 లబ్ధిదారులను గుర్తించారు. ఒక్క ఇందిరమ్మ ఇల్లు మాత్రమే పూర్తి చేశారు. వేములవాడ నియోజకవర్గం లోని రెండు మండలాలైన కథలాపూర్, మేడిపల్లి సంబంధించి 722 మంది లబ్ధిదారులను గుర్తించగా 3 ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మొదలుపెట్టిన సంవత్సరంలోని పూర్తిచేయాలనేది ప్రభుత్వం అధికారం ఆదేశించింది. 9 నెలలు గడిచిన జిల్లాలోని 10341 ఇండ్లలో కేవలం 11 ఇండ్లు మాత్రమే పూర్తి చేయడం అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్ట కనబడుతుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉండగా పని ఒత్తిడితో పథకాన్ని అత్కెక్కించారని విమర్శలు వస్తున్నాయి.

## స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

## మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

**వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు**
**లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్**
**గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి**

**హైదరాబాద్, నినాదం:**
మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ`3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బుల్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడిరచారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడిరచారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడిరచారు.

## విచారణలో సహకరించని రవి

పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ, సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్‌డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విషయంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు. ప్రతీరోజూ 20 రోజులకు ఒక్కో దేశానికి రవి వెళ్లాడని.. దీనిపై ప్రశ్నిస్తే తనకు విదేశీ పర్యటనలంటే ఇష్టమని.. అందుకే వెళ్లాలని రవి చెప్పినట్లు తెలియవచ్చింది. రవి పర్యటించిన దేశాల్లో పైరసీ లింకుల కూపీ లాగుతున్నారు పోలీసులు.

## కార్మిక కోడ్‌ల అమలును ఖండించిన TUWJ



**హైదరాబాద్, నినాదం:**

నాలుగు కార్మిక కోడ్‌లను ఏకపక్షంగా అమలు చేసిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యు జె) తీవ్రంగా ఖండిస్తోంది. ఈ చర్య భారతదేశంలో జర్నలిస్టులు, మీడియా కార్మికులు, అలాగే పత్రికా స్వేచ్ఛ పై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు అభిప్రాయపడ్డారు. కొత్తగా అమల్లోకి వచ్చిన ఈ కోడ్‌లు 1955లోని వర్కింగ్ జర్నలిస్ట్స్ మరియు ఇతర న్యూస్‌పేపర్ ఎంప్లాయీస్ (కండిషన్స్ ఆఫ్ సర్వీస్) అండ్ మిసలేనియస్ ప్రొవిజన్స్ యాక్ట్ మరియు 1958లోని వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఫిక్సేషన్ ఆఫ్ రేట్స్ ఆఫ్ వేజెస్) యాక్ట్ అనే రెండు చారిత్రక చట్టాలను మాయం చేశాయన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ద్వారా సాధించిన ఈ చట్టాలు, మీడియా యజమానులు, ప్రకటనదారులు, రాజకీయ ప్రభావ కేంద్రాల నుండి జర్నలిజాన్ని స్వతంత్రంగా ఉంచే రక్షణాత్మక వ్యవస్థగా ఇంతకాలం పనిచేశాయని నేడు వాటిని ఏకపక్షంగా రద్దు చేయడం అన్యాయమన్నారు. ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా కార్మికులను కూడా ఈ చట్టాల పరిధిలోకి తీసుకురావాల్సిందిగా జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్న సమయంలో, ప్రభుత్వం రక్షణలను విస్తరించాల్సింది పోయి మరింత కుదించే ప్రక్రియను ఎంచుకోవడం 29 చట్టాల స్థానంలో నాలుగు కోడ్ లు తీసుకువచ్చి జర్నలిస్టులను కలపడం అన్యాయమన్నారు. "ఇది పత్రికా స్వేచ్ఛపై నేరుగా దాడి చేసినట్లే. వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్ ఒక సాధారణ కార్మిక చట్టం మాత్రమే కాదు——మీడియా స్వతంత్రతకు రాజ్యాంగ పరమైన హామీ అని దాన్ని కార్మిక కోడ్‌లలో విలీనం చేయడం జర్నలిస్టుల కష్టపడి సాధించిన హక్కులను హరించడమే కాక, ప్రజాస్వామ్యంలో మీడియా పోషించే కీలక పాత్రను బలహీనపరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ కోడ్‌లు మీడియా రంగ నిపుణులతో గానీ, జర్నలిస్ట్ సంఘాలతో గానీ సరైన సంప్రదింపులు జరపకుండా బలవంతంగా అమలు చేశారని,ఈ కార్మిక వ్యతిరేక మరియు మీడియా వ్యతిరేక కోడ్‌లకు ప్రతి వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఖచ్చితంగా ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. జాతీయ కనీస వేతనం, ప్రమాద పరిహారం వంటి అంశాలను,వేతనాల భద్రత,పనివేళల నియంత్రణ గురించి కోడ్ లో ప్రస్తావించినప్పటికీ జర్నలిస్టులకు ప్రత్యేక చట్టం రూపంలో ఉంచి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. కేంద్ర కార్మిక సంఘాలు, జర్నలిస్టు సంఘాలు, కార్మిక నిపుణులు వ్యక్తం చేసిన అనేక అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రభుత్వం ఈ చర్య చేపట్టిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు స్వేచ్ఛా, స్వతంత్ర జర్నలిజానికి పునాది అయిన హక్కులను కాపాడేందుకు అప్రమత్తంగా, ఐక్యంగా ఉందామని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం పిలుపునిస్తోందన్నారు.



## పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది



ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచించింది. అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడిరది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమకారులది. దేశంలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో దళితులకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సమాజంలో ఎన్ని వజ్రాలు ఉన్నా కోహినూర్ వజ్రనిదే అసలైన గొప్పతనం.. అలాగే కళాకారులు ఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా నిలుస్తాడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద అందరూ నివాళి అర్పించారు. జయజయహేతో సభ మార్మోగింది. అందెశ్రీ అమర్ రహే అన్న నినాదాలు మిన్నంటాయి.

## విద్యా వ్యవస్థలో మార్పు తేవాలన్నదే మా సంకల్పం

**మొదటిపేజీ తరువాయి**

తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఏఐ'లో బెంచ్ మార్క్ ను సెట్ చేసేలా అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యంతో త్వరలోనే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్'ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరిచిపోవద్దని, సమాజానికి తిరిగి ఇవ్వడం కృతజ్ఞతతో కూడిన బాధ్యత అని అన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రశ్నించే అవకాశాన్ని పొందగలమన్నారు. జేఎన్టీయూహెచ్ లో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫండింగ్, రీసెర్చ్ క్లస్టర్స్, ఇంటర్నేషనల్ మెంటార్ షిప్ నెట్ వర్క్స్, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సిల్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను కోరారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువ ఇంజనీర్ల ఆలోచన విధానం మారాలని, ఉద్యోగార్థిగా కాకుండా పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని మార్గనిర్దేశం చేశారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ప్రాక్టికల్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు, రెక్టార్ డా.కె.విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చెరుకు రైతుల సమస్యలపై**

## ఉన్నతాధికారుల కమిటీ:

చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారాలు సూచించేందుకు ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. శనివారం నాడు సచివాలయంలో ఆయన చెరుకు రైతులు, పరిశ్రమల ప్రతినిధులు, చెరుకు అభివృద్ధి మండళ్ల (సిడిసి) ఛైర్మన్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణాలో ఏటా చెరుకు సాగు విస్తీర్ణం తగ్గుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని చక్కెర పరిశ్రమల సమస్యలు కూడా పరిష్కరించాలన్న సంకల్పంతో సిఎం రేవంత్ రెడ్డి ఉన్నారని శ్రీధర్ బాబు తెలిపారు. సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన ప్రధాన అంశాలపై అందరితో చర్చించి నివేదిక రూపొందించేందుకు ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ఇందులో సంబంధిత శాఖల అధికారులు, చక్కెర పరిశ్రమల ప్రతినిధులు కూడా ఉంటారని చెప్పారు. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో చెరుకు రైతులకు అందుతున్న ప్రయోజనాలు, రాయితీలపై అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరలో నివేదిక అందిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. ప్రతి క్వింటాలు సన్న ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.500 బోనస్ ను చెరుకు పంటకు కూడా వర్తింపచేయాలని రైతులు కోరుతున్న విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని శ్రీధర్ బాబు అన్నారు. చెరుకు హార్వెస్టర్ యంత్రాలపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీని ఇవ్వగా ఆ తర్వాత వచ్చిన బిఆరెస్ ప్రభుత్వం ఆ రాయితీని తొలగించిన విషయం రైతులు చెబుతున్నారని ఆయన వెల్లడించారు. కూలీల సమస్య వల్ల చెరుకు నరకడం రైతులకు సమస్యగా మారిందని అన్నారు. తన నియోజకవర్గం మంథనిలో పత్తి తీసే కూలీల కొరత వల్ల ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర నుంచి లేబర్ వస్తున్న విషయం తనకు తెలుసునని శ్రీధర్ బాబు వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని చెరుకు పంటకు కొనసాగించాలని రైతులు కోరుతున్న విషయపై కూడా అధికారుల కమిటీ నివేదిక ఇస్తుందని తెలిపారు. డ్రిప్ పరికరాల వల్ల ప్రతి ఎకరానికి 8-9 టన్నుల దిగుబడి పెరుగుతుందని అధికారులు చెబుతున్నారని అన్నారు. చెరుకు రవాణా ఛార్జీలను కొంత మేరకు భరించే అంశాన్ని కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణాలోని ప్రైవేటు రంగ చక్కెర పరిశ్రమలను కాపాడుకుంటామని తెలిపారు. నిజాం షుగర్స్ పునరుద్ధరణ విషయంలో వారి అనుభవాన్ని వినియోగించుకుంటామని తెలిపారు. కార్మికులు, రైతుల శ్రేయస్సుకు తమ ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని వివరించారు. ఏపీలో చక్కెర రికవరీ శాతం 9 శాతం ఉండగా, రాష్ట్రంలో 11 శాతం వరకు వస్తుండటం సంతోషం కలిగించే అంశమని చెప్పారు. చెరుకు విస్తీర్ణం పెరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని శ్రీధర్ బాబు వెల్లడించారు. సమావేశంలో తెలంగాణా పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ ఛైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, చక్కెర పరిశ్రమల డైరెక్టర్ నర్సిరెడ్డి, పలువురు అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, సిడిసి ఛైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.



## దమ్ముంటే ఆధారాలతో నిరూపించు... లేదంటే క్షమాపణ చెప్పు

'ఆరోపణలు చేయడం, అబద్ధాలు ప్రచారం చేయడం బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మండిపడ్డారు. తిమ్మిని బమ్మిని చేయడంలో వారిని మించిన వారు మరొకరు లేరని మరోసారి నిరూపించుకున్నారంటూ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేశా చేశారు. వారు పదేపదే ప్రస్తావిస్తున్న రూ.5 లక్షల కోట్ల స్కాం ఆరోపణ పూర్తిగా నిరాధారం, అవాస్తవమని మరోసారి స్పష్టం చేశారు. దమ్ముంటే ఆధారాలను బయటపెట్టి మాట్లాడాలని సవాలు విసిరారు. లేదంటే.. మీరు పదే పదే చేస్తున్న ప్రచారం కేవలం పచ్చి అబద్ధం, రాజకీయ దురుద్దేశం అని ఒప్పుకుని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'మీరు అధికారం కోల్పోయారనే బాధతో రూ. 5 లక్షల కోట్ల స్కాం అంటూ పాత రికార్డును పదే పదే వాయించే బదులు... మీరు ఆగస్టు 2023లో తెచ్చిన ఫ్రీహోల్డ్ జీవోల (19, 20, 21) వెనుక ఉన్న 'రూ. లక్షల కోట్ల మతలబు' గురించి ముందు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి' అని ఆయన డిమాండ్ చేశారు. గతంలో మంత్రిగా సుదీర్ఘ అనుభవమున్న హరీష్ రావు తమ ప్రభుత్వంపై ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. పారదర్శకంగా రాష్ట్ర ఖజానాకు రూ. 4వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల వరకు ఆదాయాన్ని సమకూర్చేందుకు తాము ప్రయత్నిస్తుంటే... స్కాంలు చేసి చేసి అలవాటైన బీఆర్ఎస్ నేతలకు మాత్రం ఇది మింగుడు పడటం లేదన్నారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందు ప్రభుత్వ లీజ్ ల్యాండ్స్ కు ఫ్రీహోల్డ్ రైట్స్ ఇచ్చి, 100 శాతం, 200 శాతం ఛార్జీలు విధించి మీరు వసూలు చేద్దామనుకున్న రూ.లక్షల కోట్ల సంగతేంటంటూ ప్రశ్నించారు. అసలు ప్రభుత్వంతో సంబంధం లేని సీఎం రేవంత్ రెడ్డి సోదరులపై ఆరోపణలు చేస్తే రాష్ట్ర ప్రజలు నమ్ముతారనే భ్రమ నుంచి బయటకు రావాలని బీఆర్ఎస్ నేతలకు సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా యువతకు ఉద్యోగాలు దక్కకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. వాస్తవాలను దాచిపెట్టి తమ ప్రభుత్వం 9292 ఎకరాలు అమ్మకానికి పెట్టిందంటూ తమపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ భూముల్లో పరిశ్రమలకు ప్లాటింగ్ చేసిన ఏరియా లేదా ఫ్రీ హోల్డ్ ప్రాపర్టీస్ కేవలం 4,740 ఎకరాలేనని, ఇవి పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూములని స్పష్టం చేశారు. మిగిలిన భూములు రోడ్లు, డ్రెయినేజీ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నిజనిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.




## అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులం

**మొదటిపేజీ తరువాయి**

నిర్మాణ పనులకు, వైరా నియోజ కవర్గంలోని వివిధ మండలాల్లో 18 కోట్ల 46 లక్షలతో చేపట్టిన ఏడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, 58 కోట్ల 50 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గేమ్ చేంజర్ గా యంగ్ ఇండియా సమీకృత గురు కులాల నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ధీటుగా ఎదుర్కొనేలా మన విద్యా ర్థులను తయారు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు నిర్మిస్తున్నామని అన్నారు.ప్రతి యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాల ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సకల సదుపాయాలతో ఆంగ్ల మాధ్యమం లో విద్యా బోధన ఉండేలా, విద్యా బోధన చేసే స్టాఫ్, ఇతర సిబ్బంది క్వార్టర్స్ సైతం అక్కడే నిర్మిస్తున్నా మని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సాహం అందించే లా చర్యలు చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి సంబంధించి 30 కోట్ల నిధులను కలెక్టర్ ఖాతాకు ఇప్పటికే విడుదల చేసామని, పనుల వేగం ఆధారంగా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకొని బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వైరా రిజర్వాయర్ కాలువల లైనింగ్ పనులు జరుగు తున్నాయని, ఏ.టి.సి. ను సైతం మంజూరు చేసామని త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గిరిజన రైతుల కోసం ఇందిరా గిరి జల వికాసం క్రింద 5 వేల బోర్లను వేయడం జరిగిందని అన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ ఛైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యుత్ శాఖ పరిధిలో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఏడు 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు 18 కోట్ల 46 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..,.. యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం భవనం, రోడ్డు అభివృద్ధి పనులు, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణా లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇది ఉపయోగ పడుతుందని అన్నారు.గురు కులం నిర్మాణ పనులకు అనుసం ధానంగా అవసరమైన త్రాగునీటి, విద్యుత్ సరఫరా, ఇతర ఇన్ ఫ్రా పనులు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్ర మాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రారంభించిందని, 18 సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకు చీర అందుతుందని కలెక్టర్ తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... వైరా అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి,1456 స్వయం సహాయక సంఘ సభ్యులకు 153 కోట్ల 60 లక్షల బ్యాంకు లింకేజ్ రుణాలు చెక్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్త కళల కార్పొరేషన్ ఛైర్మన్ నాయి డు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, డిసి హెచ్ఎస్ డా. రాజశే ఖర్, డిఇఓ చైతన్య జైని, డిఐఇఓ రవిబాబు, వివిధ శాఖల అధికారులు, ఏపీఎంలు, విద్యా ర్థిని, విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**మహిళలను ఆర్థిక బలోపేతం చేసేలా చర్యలు**
**మహిళా సంఘాల సభ్యులను గుర్తించేలా డ్రెస్ కోడ్**
**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు) (నినాదం):** రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి మంత్రి మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. అనంతరం ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా ఋణాల చెక్కులను అందచేయడంతో పాటు 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారిని గౌరవించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ ఫలాలను ప్రవేశ పెడుతున్నారని వివరించారు. మహిళా సంఘాల గ్రూపులోని ప్రతి మహిళను గుర్తించడానికి ప్రత్యేక చీరలను పంపిణీ చేస్తున్నామని, సిరిసిల్లలో నేత కార్మికులచే తయారు చేయించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆహ్వానించడానికి చీరే సారే తో ఆహ్వానం పలుకుతామని అదే తరహాలో సంఘంలో చేర్చడానికి చీరలతో ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 8వ తేదీ లోపు ప్రతి మహిళకు చీరలను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సీతక్క సూచించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని అన్నారు. ప్రస్తుతం మహిళలు కాలంతో పోటీ పడడమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉన్నత స్థానాలలో ఉన్నత అధికారులలో తమ ఉనికిని చాటుకుంటున్నారని అటెండర్ నుంచి కలెక్టర్ వరకు కూడా మహిళ అధికారులు పని చేస్తున్నారని అన్నారు. వార్డ్ మెంబర్ నుంచి మంత్రులుగా రాష్ట్రపతి వరకు మహిళలు చరిత్రను తిరగరాస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, పిఎస్ సి ఎస్ చైర్మన్లు సత్తి రెడ్డి, రాములు, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఏ పి డి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**కమిషనర్ శరత్ చంద్ర**

**రాజేంద్రనగర్, నవంబర్22 (నినాదం) :** ప్రభుత్వం అందజే స్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలందరికీ అందేలా అధికా రులు పనిచేయాలని కమిషనర్ శరత్ చంద్ర సూచించారు. శని వారం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయ కౌన్సిల్ హాల్ లో కమిషనర్ బి.శరత్ చంద్ర, సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, త్రాగునీటి వనరులు, వార్డు వారీగా కార్యచరణ ప్రణాళిక, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ఫ్రైడే డ్రైడే, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మిషినరీ కొనుగోలు, నూతన ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, ఎల్ఆర్ఎస్,భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణల పై చర్యలు, అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, కోర్టు కేసుల, ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, షెల్టర్ ఫోర్ హెూంలెస్ సర్వే, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాధన, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, అన్-అస్సెస్డ్ అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, భువన్ జియో ట్యాగింగ్ ఐ జి ఆర్ ఎస్ రెగ్యులర్, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు వీధి దీపాల నిర్వహణ, రిపేర్స్, వన మహెూ త్సవం టార్గెట్ ప్రకారము పార్కులు, ఓపెన్ స్పేస్, ప్రభుత్వ సంస్థలలో మొక్కలు నాటుట, సంరక్షణ, అక్కౌంట్స్ విభాగము నుండి చెల్లింపులు, బ్యాలెన్స్ వివరాలు, ఆడిట్ అభ్యంతరాలు, సమాచార హక్కు చట్టము-2005 పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వివరాలు, ప్రభుత్వ ఔట్ సొర్సింగ్ ఉద్యోగుల వేతనాలు సర్వీస్ మ్యాటర్స్ పై చర్చించినారు. ఈ సమావేశంలో ఏఎంసి డి. చంద్రశేఖర్ రెడ్డి , వివిధ సెక్షన్ల అధికారు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, డీఈవోలు డబ్ల్యూ ఐ లు, బీసీ లు, ఆర్పీలు లు శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**NIZAMABAD – ARMOOR**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**23.02.2026** నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, H.No: 8-76,
Chukkala Complex, Yogeshwara Colony,
Opp: HDFC Bank, Armoor,
Nizamabad District, Telangana State,
Pin – 503224.
Phone No - 08463225335,
09188903417, 09567181004.
Email id : - mgarm2840@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

తెలంగాణ ప్రభుత్వము - దేవాదాయ ధర్మాదాయ శాఖ
**శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవాలయము**
దేవునిపల్లి (గ్రామము), పెద్దపల్లి మండలం, పెద్దపల్లి జిల్లా.

లేఖ నెం. : SLNST/2025 తేది: 22.11.2025

**ప్రకటన**

శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ. హైదరాబాద్. తెలంగాణ గారి Memo in RC No. C1/7/2025, తేది: 04-11-2025 ఉత్తర్వుల ననుసరించి సదరు ఆలయములో వివిధ ఆర్జిత సేవలు మరియు ఇతర పూజలు చేయుటకు గాను ఈ క్రింద చూపబడిన అర్చక పోస్టునకు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.M.S. No. 261, Date: 20-05-2002 and G.O.M.S. No. 888 Rev. (Endt-1) Department. Dt: 08-12-2000 ప్రకారముగా భర్తీ చేయుటకు హిందు మతస్థులైన పాంచరాత్ర ఆగమ సాంప్రదాయం సత్ ప్రవర్తన కలిగిన శ్రీవైష్ణవ పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పోస్టు వివరములు: శ్రీవైష్ణవ సాంప్రదాయ పాంచరాత్ర ఆగమ అర్చకుడు, పోస్టుల సంఖ్య: అర్చక - 01, వయస్సు: తేది: 20-11-2025 నాటికి 18 సం॥ల వయస్సు కల్గియుండి 46 సం॥ల లోపు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు అర్హులు. విద్యార్హత: శ్రీ వైష్ణవ మరియు ఆచార వ్యవహారములలో అవగాహన కలిగి దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు నిర్వహించిన అర్చక ప్రవేశ పరీక్ష నందు ఉత్తీర్ణత పొంది యుండవలెను. మరియు ఇతర విద్యార్హతలు కలిగి యుండవలెను.
పై అర్చక పోస్టు నియామకమునకై సెలక్షన్ కమిటీ ద్వారా వ్రాత/ మౌఖిక పరీక్షలు నిర్వహించి మెరిట్ ఆధారముగా ఎంపిక చేయబడును. ఆసక్తి గల వారు తమ దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్స్ జత చేసి బయోడేటా పూరించి తేది: 07-12-2025 సాయంత్రం 5-00 గం॥ల లోపు సదరు ఆలయ కార్యాలయము నందు సమర్పించవలెను. అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రము, వయస్సు ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతి మరియు విద్యార్హత సర్టిఫికెట్స్ తో పాటు నాలుగు (04) పాస్‌పోర్టు సైజు ఫోటోలు జతపరచవలెను. అర్హతగల దరఖాస్తుదారులందరికి సెలక్షన్ కమిటి వారిచే నిర్ణయించిన వ్రాత మరియు మౌఖిక పరీక్షల తేదీ తదుపరి తెలియజేయబడును. మిగతా వివరాలకు సదరు ఆలయ కార్యాలయము నందు సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయము,
దేవునిపల్లి (గ్రామము), పెద్దపల్లి మండలం, పెద్దపల్లి జిల్లా, సెల్ : 9848206779
DIPR RO NO. 11203-PP/CL/ADVT/1/2025-26, Dt: 22.11.2025

# లిఫ్ట్ మరమ్మతులు తక్షణమే చేపట్టాలి

**డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి**



**హైదరాబాద్, నవంబర్ 22 :** తార్నాక సెంటెన్స్ స్కూల్ సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి లిఫ్ట్ పనిచేయకపోవడంతో విద్యార్థులు, పెద్దలు, స్థానిక ప్రజలు ప్రధాన రహదారి దాటడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డికి లభించిన ఫిర్యాదుల నేపథ్యంలో తక్షణమే స్పందించారు. శనివారం డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాక సెంటెన్స్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్శనలో జిహెచ్ఎంసి, ఇంజినీరింగ్ అధికారులను అక్కడికే పిలిపించి, లిఫ్ట్ నిలిచిపోయిన సాంకేతిక సమస్యలపై వివరణ కోరారు. డిప్యూటీ మేయర్ అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేస్తూ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ ఈ బ్రిడ్జి ఉపయోగిస్తున్నారు. లిఫ్ట్ నిలిచిపోవడం ప్రజలు ప్రమాదంలో పడే పరిస్థితులకు దారితీస్తోంది. వెంటనే మరమ్మతులు పూర్తి చేసి, లిఫ్ట్‌ను ప్రజల ఉపయోగానికి తెరవాలి. ఈ విషయంలో ఆలస్యం చేస్తే అధికారులపై చర్యలు తప్పవు " అని స్పష్టం చేశారు. అధికారులు అవసరమైన స్పేర్ పార్ట్‌ను వెంటనే సమకూర్చి, మూడు రోజుల్లో లిఫ్ట్‌ను పూర్తిగా పని చేసేలా సిద్ధం చేస్తామని డిప్యూటీ మేయర్‌కి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యాలు అందించడం ప్రభుత్వం జిహెచ్ఎంసి ప్రాధాన్య కర్తవ్యం. ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే మా దృష్టికి తీసుకురండి. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ నివాసులు, సెంటెన్స్ స్కూల్ పర్యవేక్షకులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ

**61 మందికి రికవరీ చేసిన**
**ఫోన్లు అప్పగించిన డిసిపి సురేష్ కుమార్**




**కుత్బుల్లాపూర్, నవంబర్ 22 (నినాదం) :** బాలానగర్ డివిజన్ పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు అందించిన వివరాల ప్రకారం సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. శనివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బాలానగర్ డిసిపి సురేష్ కుమార్, (ఐపీఎస్) సమక్షంలో బాలనగర్ ఏసిపి పి. నరేష్ రెడ్డి హాజరై వారి బాధితులకు వారి ఫోన్లను అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వార జీడిమెట్ల పోలీస్ వారు 34 ఫోన్లు రికవరి చేశారు, వాటి విలువ 5,40,000/- రూపాయలు కాగా సనత్ నగర్ పోలీస్ వారు 10 ఫోన్లు వాటి విలువ 1,18,000/- రూపాయలు, జగద్గిరిగుట్ట పోలీస్ వారు 10 ఫోన్లు వాటి విలువ 1,50,000/- బాలానగర్ పోలీస్ వారు 7 ఫోన్లు వాటి విలువ 1,10,000/- గల ఫోన్స్ బాధితులకు అప్పగించినారు. మొత్తం 61 ఫోన్లు రికవరి చేయటం జరిగింది వాటి విలువ 9,80,000/- రూపాయలు. ఎవరైనా మొబైల్ ఫోన్లను పోగొట్టుకుంటే బాధితులు వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా పోలీసులు అధికారులు ప్రజలకు సూచించారు. పరిధిలోని పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వగలరని మనవి. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డ మల్లేష్ , ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

**HDFC BANK**
**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
బ్రాంచ్: ఇంటి నెం. 3-6-310, హైదర్‌గూడ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500 029,
టెలిఫోన్: 18002100018/040-66588491 - CIN: L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com

**స్వాధీనతా ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సదరు చట్టము") క్రింద **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** (ఉత్తర్వు తేది: 17 మార్చి 2023 ప్రకారం గౌరవ NCLT-ముంబయిచే ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైన పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ తమ ఆయా పేర్లకు ఎదురుగా తెలిపిన మొత్తాలను వర్తించు రేట్ల వంతున దానిపై వడ్డీ, చెల్లింపు తేది మరియు/లేదా వసూలు అయ్యేంత వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలతో కలిపి సదరు నోటీసు తేదీ నుంచి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత(లు)ను కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు | బకాయి మొత్తములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనతా తేది | స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు)ల వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ గుంజి రమేష్ బాబు (రుణగ్రహీత) శ్రీమతి గుంజి భారతి (సహ-రుణగ్రహీత) మెస్సర్స్ జిఎస్ ప్రాసెస్ ఇంజనీర్స్ (సహ-రుణగ్రహీత) ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ శ్రీ గుంజి రమేష్ బాబు | 30-జూన్-2025* నాటికి రూ. 77,34,194/- (రూపాయలు డెబ్బై ఏడు లక్షల ముప్పై నాలుగు వేల నూట తొంభై నాలుగు మాత్రమే) | 26-జులై-2025 | 17-నవంబర్-2025 (లాంఛనప్రాయ స్వాధీనతా) | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మం॥, గుండ్లపోచంపల్లి గ్రా॥, సర్వే నెంలు. 14(పి), 15(పి), 16(పి) & 17 (పి), 'స్టెర్లింగ్ హోమ్స్'లో 202 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ప్లాట్ నెం. 44 భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 45, **దక్షిణం:** ప్లాట్ నెం. 43, **తూర్పు:** రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 41. |
| 2 | శ్రీ మోహన్ జోస్యుల మురళి (రుణగ్రహీత) | 30-నవంబర్-2024* నాటికి రూ. 59,75,591/- (రూపాయలు యాభై తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల ఐదు వందల తొంభై ఒక్కటి మాత్రమే) | 27-డిసెంబర్-2024 | 18-నవంబర్-2025 (లాంఛనప్రాయ స్వాధీనతా) | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హయత్‌నగర్ క్రింద, హయత్ నగర్ సర్కిల్, జిహెచ్‌ఎంసి బ్లాక్ నెం. 9, వార్డు నెం. 4 క్రింద, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, బాగ్ హయత్‌నగర్ గ్రా॥వద్ద సర్వే నెం. 190 (భాగము)లో ప్లాట్ నెం. 95పై నిర్మించబడిన మొత్తం భూమి విస్తీర్ణము 450 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 376.2 చ॥మీ॥లలో 45 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 376.2 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న భూమిలో దామాషా ప్రకారం అవిభాజ్య వాటా మరియు వడ్డీతో కలిపి "శ్రీ రాజరాజేశ్వరి నిలయం"లో ఫ్లింత్ ఏరియా 1360 చ॥అ॥లతో (స్టిల్ట్ ఫ్లోర్‌లో కామన్ ఏరియాలు, బాల్కానీలు మరియు ఒక కార్ పార్కింగ్ కలుపుకొని) పాటు 5వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 501 యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 96, **దక్షిణం:** ప్లాట్ నెం. 94, **తూర్పు:** పొరుగువారి భూమి, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు. **5వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 501 కొరకు సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** 7 అడుగుల వెడల్పు కారిడార్, స్టెయిర్‌కేస్ మరియు లిఫ్ట్, ఆ తరువాత ఫ్లాట్ నెం. 502, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 3 | శ్రీ కొత్తమిద్దె వెంకట రమణ (రుణగ్రహీత) శ్రీమతి కొత్తమిద్దె సావిత్రి (సహ-రుణగ్రహీత) కెవిఆర్ ఎంటర్‌ప్రైజెస్ (సహ-రుణగ్రహీత) ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ శ్రీ కొత్తమిద్దె వెంకట మరణ | 29-ఫిబ్రవరి-2024* నాటికి రూ. 42,57,252/- (రూపాయలు నలభై రెండు లక్షల యాభై ఏడు వేల రెండు వందల యాభై రెండు మాత్రమే) | 23-మార్చి-2024 | 19-నవంబర్-2025 (లాంఛనప్రాయ స్వాధీనతా) | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥, జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్, మదీనగూడ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 95 మరియు 96 లో ప్లాట్ నెంలు. 32, 33, 37 మరియు 38 పై 1066.64 చ॥గ॥లు దానికి సమానమైన 891.71 చ॥మీ॥లలో 39 చ॥అ॥ల అవిభాజ్యవాటాతో **"సాయి రాఘవ టవర్స్"లో** 1500 చ॥అ॥లు లేదా 139.35 చ॥మీ॥ల ఫ్లింత్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ కలిగిన ఫ్లాట్ నెం. 402 (నాల్గవ అంతస్తు) (మున్సిపల్ నెం. 1-57/ఎస్ఆర్‌టి/402) (పిటిఐఎన్ నెం. 1129937460) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |

*వర్తించు విధముగా తదుపరి వడ్డీ, చెల్లింపు తేది మరియు/లేదా వసూలు అయ్యేంత వరకు అయిన అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటితో.
అయితే, పైన తెలిపిన రుణగ్రహీత/లు/చట్టబద్ధవారసు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(లు) బకాయి మొత్తాలు చెల్లించడములో విఫలమైనందున **హెచ్‌డిఎఫ్‌సి** యొక్క అధీకృత అధికారి/లు సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ పైన తెలిపిన స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు) పైన తెలిపిన తేదీన **లాంఛన ప్రాయముగా స్వాధీనము చేసుకున్నారని** ముఖ్యముగా పైన తెలిపిన రుణగ్రహీత/లు/చట్టబద్ధవారసు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు)తో వ్యవహరించరాదని సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు)తో జరిపే ఏ వ్యవహారమైన **హెచ్‌డిఎఫ్‌సి** తనఖాకు లోబడి ఉంటుందని ముఖ్యంగా పైన తెలిపిన రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(లు) ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తి(లు) విడిపించుకోవడానికి లభించు సమయం విషయములో చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(లు)ల దృష్టికి తీసుకురావడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 22/నవంబర్/2025
సమోదిత కార్యాలయము: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400013.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి

# భవిష్యత్‌కు శాపం బాల్య వివాహం

**బాలల పరిరక్షణ అధికారి భాను ప్రకాష్**



**చేవెళ్ల నవంబర్ 22 (నినాదం):** బంగారు భవిష్యత్తుకు శాపం బాల్య వివాహమని, బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చట్టరీత్యా నేరమని రంగారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాష్ అన్నారు. శనివారం చేవెళ్ళ మండలం ఊరెళ్ళ గ్రామంలోని తెలంగాణ బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాశ్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ. 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేసి, వారి బంగారి భవిష్యత్తుకు బాల్య వివాహం శాపంగా మారుతుందని అన్నారు. బాల్య వివాహాలు జరిపితే 1 లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు విధించబడుతుందని అన్నారు. బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామ స్థాయిలోని అధికారులు బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాల్య వివాహాలు చేస్తున్నట్టు సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని చెప్పారు. సూపర్వైజర్ అనురాధ మాట్లడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలను సక్రమంగా పంపిణీ చేయాలి

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ నవంబర్ 22(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా అర్హులకు ఇందిరమ్మ చీరలు సక్రమంగా పంపిణీ చేయాలని స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. మిర్యాలగూడ డివిజన్ కు మంజూరైన 1.80లక్షల ఇందిరమ్మ చీరెలు సరిపోను మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ గోదాములో నిల్వ ఉంచారని, ఇప్పటి వరకు 60,000 చీరలు గ్రామాలకు చేరవేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు గోదాముల నుండి ప్రతి గ్రామానికి పంపామని మంగళవారంలోగా లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. క్వాలిటీ, డిజైన్ సంబంధించి మంచి చీరెలు వచ్చాయి ప్రభుత్వ ఆదేశాలు, సూచించిన మహిళలకు పంపిణీ చేయాలని కోరారు. రెండు రోజులలో గ్రామాల్లో చీరెల పంపిణీ పూర్తి చేయాలని స్త్రీ శక్తి కేంద్రం డిపిఎం సోమయ్య అన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ సురేష్ కుమార్, స్త్రీ శక్తి కేంద్రం ఎపీఎమ్ లు కృష్ణమూర్తి, జానకి, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన తప్పనిసరి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి**



**మల్లాపూర్, నవంబర్ 22 (నినాదం) :** యువత కు, తల్లిదండ్రుల కే కాకుండా విద్యార్థులకు కూడా చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు. శనివారం మెట్ పల్లి మండల లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనాటి కుమారులు, కుమార్తెలు వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రుల్ని పోషించడం చట్టపరమైన బాధ్యత అని అన్నారు. తప్పులు చేసాక చట్టం గూర్చి తెలియదని చెప్పడం బాధ్యతారాహిత్యం అన్నారు. ఈనాటి స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని అటు తల్లిదండ్రులకు, ఇటు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాలలో కీ. శే. రుద్ర బుచ్చిరాజం స్మారకార్థం నిర్మించిన సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. చదువుల తల్లి విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడం మరచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మొదటి అదనపు న్యాయమూర్తి సుగాలి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల పావని, డి ఎస్ పి రాములు, జిల్లా విద్యా అధికారి రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్ల పల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్ , రిటైనర్ లాయర్ కాజీపేట స్రవంతి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్, సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు రాజు, కిరణ్ కుమార్, అనిల్, ప్రిన్సిపాల్ భూమేశ్వర్, తహసీల్దార్ రమేష్ గౌడ్ , యంఈవో దామోదర్ రెడ్డి , విగ్రహ దాత రుద్ర రాంప్రసాద్, లోక్ అదాలత్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# యువత యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం) :** జిల్లాలోని యువత తమలో దాగి ఉన్న కళను ప్రదర్శించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు జిల్లా స్థాయి యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జనవరి 12న జరిగే స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాల్లోని యువత కళను వెలికి తీసి ఉత్తమంగా రాణించిన కళాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పంపించేందుకు నిర్వహిస్తున్న యువజనోత్సవ కార్యక్రమంలో ఫోక్ డ్యాన్స్, చిత్ర లేఖనం, పాటలు, వక్తృవ, ఉపన్యాస పోటీలు తదితర 7 రంగాల్లో పోటీల నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అలుపెరగకుండా సాధన వైపు దూసుకెళ్లాలని సూచించారు. జిల్లాలోని యువత తమ అత్యుత్తమ కళా ప్రదర్శన ద్వారా డిసెంబర్ లో జరిగే రాష్ట్ర స్థాయి, జనవరి 12న జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవ వేడుకల్లో రాణించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఉన్న ఇండోర్ స్టేడియాన్ని యువత సద్వినియోగం చేసుకొని, శారీరక దృఢత్వంతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అధికారి సుధీర్ రెడ్డి యువజనోత్సవాల ప్రాధాన్యతను యువతకు వివరించారు. జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డిప్యూటీ కలెక్టర్ శ్రావ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఆనంద్, పిడి సురేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఇక ఉద్యమాలే

**టియూడబ్ల్యూజె(ఐజెయూ)**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ**

**విద్య, హెల్త్, వెల్ఫేర్, దాడుల నివారణా కమిటీలు ఎన్నిక**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో ఉద్యమాలు విస్తృతంచేయనున్నట్లు టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ పేర్కొన్నారు. ఐజెయూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెం కటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని డిపిఆర్‌సి భవన్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా హాజరైన రాం నారాయణ మాట్లాడుతూ జర్నలి స్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. అందుకే ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మండలాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ, జిల్లా కేంద్రంలోనూ ఏక కాలంలో ఆందోళనలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లస్థలాన్ని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలం, డివిజన్ కేంద్రాల్లోనూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు హెల్త్‌కార్డులు అందచేయాలన్నారు. పోరాట బాట పడితేనే ప్రభుత్వంలో కదలిక వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మైసా పాపారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఇంకా ఈ సమా వేశంలో యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు మాటేటి వేణుగోపాల్, స్తంభాద్రి హౌజింగ్ సొసైటి అధ్యక్షులు కనకం సైదులు ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఎడ్యుకేషన్, హెల్త్, సెమినా ర్ నిర్వహణ, సంక్షేమం, దాడుల నివారణా కమిటీలను ఎన్నుకు న్నారు. ఈ సమావేశంలో యూని యన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాప్పినేని మురారి, ఎల్‌క్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు భూపాల్, కార్యదర్శి మహేందర్, నగర అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, యూనియన్ నగర కార్యదర్శి జనర్దనాచారి, కోశాధి కారి ఏలూరి వేణు, సీనియ ర్ జర్నలిస్టులు తాళ్లూరి మురళీ కృష్ణ, మైహిద్దీన్, వేగినాటి మాధ వరావు, పి.సత్యనా రాయణ, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా హెల్త్ క్యాంప్

**హైదరాబాద్ అగస్త్య హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు**

**సరళ వాలంటరీ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్..**

**జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** నేడు ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ హైదరాబాద్ అగస్త్య హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేశామని, జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దారా రమేష్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రజలందరూ ఈ మెగా హెల్త్ క్యాంపునకు విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ క్యాంప్ నందు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటుగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యులు ఈ క్యాంపులో పాల్గొననున్నారని తెలిపారు. ఆర్థోపెడిక్, న్యూరాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఫిజియోథెరపీ వైద్య నిపుణులు రానున్నారని, అంతేకాకుండా వైద్యులు సూచనల మేరకు 2డి ఇకో, బి.ఎమ్.డి, ఈ.సి.జి, ఎక్స్ రే, షుగర్ తదితర వైద్య పరీక్షలు ఉచితంగా చేయనున్నారని, ఈ క్యాంప్ నకు దాదాపు 50 మంది వైద్య బృందం హైదరాబాద్ నుండి రానున్నారని తెలిపారు. ఈ క్యాంప్ లక్ష్మీదేవిపల్లిలోని దారా ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించనున్నామని, జిల్లా ప్రజలు ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా కొత్తగూడెం పట్టణానికి సరళ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కూడా ఏర్పాటు చేశామని, తలసేమియా పిల్లలకు చేయూత అందించాలన్న సంకల్పంతో ఏర్పాటు చేయనున్న ఈ క్యాంపులో యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో భాగస్వాములు కావాలని కోరారు.




## వృద్ధాశ్రమ నిర్వాహకుడు వెంకటయ్యను సత్కరించిన అడిషనల్ కలెక్టర్

**కల్వకుర్తి నవంబర్ 22 (నినాదం):** కల్వకుర్తి పట్టణంలోని ప్రజల భాగస్వామ్య సంస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉత్తమ సేవలందిస్తున్న వృద్ధాశ్రమ నిర్వాహకుడు పెరుమాళ్ళ వెంకటయ్యను జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్,డిడబ్ల్యూఓ రాజేశ్వరిలు సత్కరించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డీడబ్ల్యూఓ రాజేశ్వరి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ అమరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో గత 16 ఏండ్లుగా వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు అన్ని విధాలుగా తోడుగా ఉంటూ సేవలందిస్తున్న నిర్వాహకుడు పెరుమాళ్ళ వెంకటయ్యను అడిషనల్ కలెక్టర్ అమరేందర్, డిడబ్ల్యూఓ రాజేశ్వరిలు అభినందిస్తూ శాలువా, మెమొంటోతో సత్కరించారు. వృద్ధులకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు సీనియర్ సిటిజన్స్ నాయకులు,అధికారులు, బిజినపల్లి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రాణి కుమారి,పలువురు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రకు మంజీరా ఇసుక

## ఆటంకం లేకుండా పెట్రోలింగ్

**2 టిప్పర్లు, 2 పైలటింగ్ కార్లు స్వాధీనం**

**అక్రమ రవాణాకు మద్నూర్ పోలీసుల చెక్.. ఆరుగురిపై కేసు నమోదు**




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** మంజిరా పరివాహక ప్రాంతం నుంచి మహారాష్ట్రకు తరులుతున్న ఇసుక అక్రమ రవాణాకు తెలంగాణ పోలీసులు చెక్ పెట్టారు. ఈ దందా కోసం అక్రమార్కులు హైటెక్ పద్ధతుల్ని అవలంబిస్తున్నారు. ముందస్తు రెక్కీతో ఖరీదైన కార్లను ఉపయోగించి ఇసుకను మహారాష్ట్రకు తరలిస్తున్నారు. కాగా సదరు ఈ గ్యాంగ్ ను అత్యంత వ్యూహాత్మకంగా మద్నూర్ పోలీసులు పట్టుకున్నారు.

**వివరాలిలా ఉన్నాయి.....**

కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు పై దందాకు సంబంధించి సమాచారం అందింది. దాంతో తెలంగాణ సరిహద్దులోని మద్నూర్ పోలీసులను ఆయన అప్రమత్తం చేశారు. కోటగిరి, పోతంగల్ శివారులోని మంజిరా పరివాహక ప్రాంతం నుంచి టిప్పర్లలో ఇసుక తరలించేందుకు రెండు కార్లు పైలెట్ గా ముందు వెళ్తున్నట్లు గుర్తించి పోలీసులు నిలిపివేశారు. ఈ ఆపరేషన్‌లో 2 టిప్పర్లు, 2 కార్లు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఇద్దరు టిప్పర్ డ్రైవర్లు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా ఔరాద్ మండలం డిగ్గి గ్రామానికి చెందిన కుంబర్ ఉమాకాంత్, ఔరాద్ మండలం ఓల్ల్ గంజికి చెందిన మస్కాలే శివాజిలను అరెస్టు చేశారు. అదే విధంగా కార్లలో పైలెట్లుగా వ్యవహరిస్తున్న కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా ఔరాద్ మండలం బుట్టేగల్లికి చెందిన బుట్టే రాజ్ కుమార్, హైదరాబాద్ లోని బిర్లా టెంపుల్ సమీపంలో గల విజయలక్ష్మీ ట్రాన్స్ పోర్టు యజమాని ఆలపాటి రవి, కర్ణాటకలోని బీదర్ జిల్లా ఔరాద్ మండలం మహందగావ్ గ్రామానికి చెందిన పవర్ చందర్, హైదరాబాద్ లోని బీర్ల టెంపుల్ సమీపంలోని అప్పాజిలను అదుపులోకి తీసుకున్నారు. ఆరుగురిని అరెస్టు చేసి, వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

## జనని సెషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్‌వో



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో గల జనని సెషన్ ను డిఎంహెచ్వో డా.రాజశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం నిర్వహించే ఔట్రీచ్ జననీ సెషన్ల కార్యక్రంలో భాగంగా చంద్రశేఖర్ నగర్ కాలనీ లోని అంగన్వాడీ కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి వ్యాక్సిన్ల నాణ్యతను ఐస్ ప్యాక్లను పరిశీలించారు. రికార్డులను, హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి చిన్నారి టీకాలు 100 శాతం పూర్తి చేయాలని, అర్హులై ఉండి ఇంకా వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని వారిని పేరుపేరునా పరిశీలించి పర్యవేక్షించి టీకాలు ఇవ్వాలని కోరారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలో రికార్డులను రిపోర్టులను హాజరు పట్టికను పరిశీలించి మాతా శిశు ఆరోగ్య సేవలను అందరికీ అందేలా చూస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా అసంక్రమిక వ్యాధులను నిరంతరం పరీక్షిస్తూ చికిత్స అందించాలని తెలిపారు. పిఎస్సిల వారిగా కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శిఖర, ఏఎన్ఎం సావిత్రి, ఆశా కార్యకర్తలు, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకమత్యంగా ఉన్నప్పుడే సమస్యలన్నీ పరిష్కరించుకుంటాం




**టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్**

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే సమస్యలన్నీ సాధించుకుంటామని ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ సూచించారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ అధ్యక్షతన టీఎన్జీవో మెగా సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్,



టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడారు. ఉద్యోగులందరికీ సహాయ సహకారాల వలన నేడు ప్రభుత్వంతో ఉద్యోగుల సమస్యలు ఒకటొకటిగా పరిష్కారం చేసుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం ప్రతినెల 700 కోట్ల రూపాయల ఉద్యోగుల పెండింగ్ బిల్లులు పాస్ అవుతున్నాయని, దీనికి మనందరం ఐకమత్యంగా ఉండడమే నిదర్శమని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల కోసం నిరంతరం శ్రమిస్తున్న యువ నాయకుడు సుమన్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్కరూ సంఘం యొక్క ఔన్నత్యం పెంచుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, కేంద్ర కార్యవర్గ సభ్యులు మచ్చకూరి సతీష్ కుమార్,జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, నారాయణరెడ్డి, కోశాధికారి దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు అతిక్, సునీత, మంజుల, శ్రీనివాస్, మాణిక్యం, జాఫర్ హుస్సేన్, శ్రీవేణి ,పద్మ, విజయలక్ష్మి, అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, శశికాంత్ రెడ్డి, సృజన్ కుమార్, ప్రవీణ్ రాజ్, సూర్య ప్రకాష్, రాజశేఖర్, మారుతి విశాల్, సాయిలు, శ్రీనివాస్, సతీష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ




**పాలేరు నవంబర్ 22 (నినాదం):** తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటగా సీఎంఆర్ఎఫ్ సహాయం అందింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. మొత్తం 49మంది లబ్ధిదారులకు రూ.19.84 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సీఎంఆర్ఎఫ్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చొరవతో గత ప్రభుత్వం కంటే త్వరగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, ఉన్నం రాజశేఖర్, జడల నగేష్ గౌడ్, సైపుద్దీన్ , విక్రమ్ రెడ్డి, ముక్కపాటి నాగేశ్వరరావు, సిరిగద్దె ఉపేందర్, చీమ్లా నాయక్, తవడబోయిన కృష్ణ, సురేష్, రంగాపురం వీరన్న గౌడ్, లక్ష్మయ్య, రమేష్, గణేష్, వెంకట్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం, నగదు చోరీ చేసిన మహిళ అరెస్ట్



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** నిజామాబాద్ నగరంలోని కుమార్ గల్లీలో తాను పనిచేస్తున్న బ్యూటీ పార్లర్ పై అంతస్తులోని ఇంటిలో చోరీలకు పాల్పడ్డ మహిళలను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఒకటవ టౌన్ ఎస్ హెచ్ఒ రఘుపతి తెలిపారు. కుమార్ గల్లిలో నివాసం ఉండే గంగా విషన్ ఇంటిలో ఈనెల 13న బెడ్ రూం లోని సేఫ్ లాకర్ లో బంగారం, నగలను ఉంచగా చోరీకి గురి అయ్యాయి. అప్పటికే ఇంటిలో నగదు చోరీకి గురి అవుతుండటంతో అనుమానంతో గంగా విషన్ తన ఇంటిలో రహస్య కెమెరాలను అమర్చాడు. అక్కడ సీసీ టీవి పుటేజీలను పరిశీలించగా గంగా విషన్ భవనంలోని మొదటి అంతస్తులోని సౌజన్య బ్యూటీపార్లర్ లో పనిచేసే రాచకొండ హరిక అలియాస్ గాయత్రి దొంగతనం చేసినట్లు గుర్తించారు. గత కొంత కాలంగా హరిక గంగావిషన్ కుటుంబ సభ్యులతో స్నేహం చేసింది. అదే సమయంలో ఇంటి తాళాలకు డూప్లికేట్ చేయించి దాచింది. ఇటీవల ఇంటి యాజమాని ఇంటికి తాళం వేసి వెల్లగా చోరీకి పాల్పడింది. శనివారం హరిక అలియాస్ గాయత్రిని అరెస్టు చేసి ఆమే వద్ద ఎనిమిది తులాల బంగారం,1300 గ్రాముల వెండి,50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆమెను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్హెచ్ ఓ రఘుపతి తెలిపారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో 'సర్వజ్ఞ' విద్యార్థుల ప్రతిభ




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** వీడిఓస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో తమ ప్రతిభను చాటుకొని మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించారు. శాంతినగర్ స్కూల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం లో జ్ఞాన విజ్ఞాన కేంద్ర వేదిక ప్రతిని ధులు విజేతలకు బహుమతులు అందజేశారు. పదో తరగతి విద్యా ర్థిని మధు పల్లవి, తొమ్మిదో తరగతి విద్యార్థిని కోకిల ప్రియ, ఎనిమిదో తరగతి విద్యార్థిని జస్మితశ్రీ విజే తలుగా నిలిచారు.ఈ సంద ర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వా రా వారి జ్ఞానం, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, భవిష్య త్తులో మరిన్ని విజయాలు సాధిం చి పాఠశాల పేరును మరింత ఎత్తు కు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. విజేతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.




# నేలకొండపల్లి ప్రభుత్వ ఆస్పత్రి పరిస్థితి మరీ అధ్వాన్నం!



**సర్కారు దవాఖానాలకు నిధులు కరువు..!**

**బడ్జెట్ విడుదల కాక ఏడాదిన్నర..!**

**మందులు బయటకు రాస్తున్న వైద్యులు..!**

**మూలనపడ్డ జనరేటర్..!**

**పేదలకు అందని మెరుగైన వైద్య సేవలు..!**

**పాలేరు నవంబర్.22.(నినాదం): నేలకొండపల్లి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి (సీహెచ్సీ) జబ్బు చేసింది. గతేడాది నుంచి ప్రభుత్వం బడ్జెట్,కేటాయించకపోవడంతో సరిపడా మందులు అందుబాటులో లేక బయట ప్రైవేట్ మెడికల్ షాపులకు రాయాల్సిన దుస్థితి ఏర్పడింది.దీంతో ఆస్పత్రికి నిత్యం 250 నుంచి 300 వరకు ఓపీలు వస్తుండంతో..వైద్య సేవలు అంతంత మాత్రమే అందిస్తున్నారు.దాదాపు 300 రకాల మందులు ఉండాల్సి ఉండగా..150 రకాల మందులతో మొక్కుబడి గా మమ అనిపిస్తున్నారు.**



**రూ.లక్షల్లో అప్పలు..**

2024 ఆగస్టు నుంచి నేటి వరకు ఆస్పత్రికి వచ్చే బడ్జెట్ రాకపోవడంతో అత్యవసర మందులను స్థానిక వైద్యులు అప్పుచేసి మరీ మందులు కొనుగోలు చేస్తున్నారు.దీంతో ఇప్పటి వరకు రూ.2.70 లక్షల వరకు అప్పులు చేసేరంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.కనీసం ఓపీ రాసే స్లిప్పులకూ డబ్బులు లేక రూ.50 వేల వరకు అప్పులు చేసి ఓపీ స్లిప్పులు తీసుకొచ్చారు. ఆస్పత్రిలో పని చేసే దోబికి రూ.20 వేల వరకు చెల్లించాల్సి ఉంది. అత్యవసరమైన ఇంజక్షన్లు, ఆయింట్మెంట్ కూడా లేక ప్రైవేట్ మెడికల్ షాపులకు పంపిస్తున్నారు. కుటుంబనియంత్రణకు అవసరమైన మత్తు మందు, ఆపరేషన్కు వినియోగించే దారం కూడా లేకపోవడంతో ఉన్న కొద్దిపాటి వాటిని వినియోగించి కుటుంబనియంత్రణ ఆపరేషన్లు నిలిపివేస్తామని అధికారులు తేల్చి చెబుతున్నారు.ఇటీవల ఆస్పత్రికి వచ్చిన వారికి మందులు,ఆయింట్మెంట్ కోసం బయట మెడికట్ షాపులకు స్లిప్ రాయడంతో పేషంట్లు మండిపడుతున్నారు.

**పాడైన జనరేటర్..**

ఇదిలా ఉండగా..గత 40 రోజులుగా ఆస్పత్రిలో జనరేటర్ చెడిపోయింది. మరమ్మతులకు డబ్బులు లేక అలాగే వదిలేశారు. ఆస్పత్రిలో ఏదైనా ఆపరేషన్లు చేస్తే పరిస్థితి ఏంటని ప్రజలు నిలదీస్తున్నారు.ప్రజా వైద్యం పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యం అంటూ ప్రజలు మండిపడుతున్నారు.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న సామెతగా నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యం తీరు ఉందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏడాదు న్నారా నుంచి బడ్జెట్ లేకుంటే ఎలా వైద్య సేవలు అందుతాయని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు సంబంధించి మందుల కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**విభజన' సంగతేంటి..?**

నేలకొండపల్లిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహె చ్సీ)లు ఒకే ఆవరణలో ఉండడం వలన సేవలు అస్తవ్యస్తంగా మారాయి. ఎవరి బడ్జెట్ ఎంత వస్తుంది..ఎవరు సకాలంలో అందిస్తున్నారు.అనేవి తెలియక మందులు మావి అంటే మావి అని ఇరువురు చెప్పుకునే పరిస్థితి ఉంది. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో ఈ రెండిండిటిని వేర్వేరుగా ఉండాలని ఆదేశించగా...మరుసటి రోజే పీహెచ్సీని వేరే చోటుకు మార్చారు.అక్కడ రెండు రోజులు మాత్రమే వైద్య సేవలు అందించి తిరిగి మళ్లీ యథాస్థితికి తీసుకొచ్చారు.దీంతో చెరువుమాధారానికి మంజూరైన పీహెచ్సీని వెంటనే తరలించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ నేపథ్యాన విభజన సంపూర్ణంగా జరిగితే ఎవరి కోటా వారికి వస్తుందని, ఫలితంగా కొంత సమస్య తీరుతుందని వైద్యులు చర్చించుకుంటున్నారు. మొత్తం మీద విభజన సమస్యను తిరిగి కలెక్టర్ పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# సేవే ధర్మం...ప్రేమే మార్గం

**తన సందేశాలతో బాబా పరివర్తన**

**లక్షల మందికి తాగునీటి వసతి సౌకర్యం**

**పేదలకు ఉచితంగా వైద్య సేవల కల్పన**

**సాయి శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు**




**పుట్టపర్తి, నవంబర్ 22 (నినాదం):** సత్య సాయి బాబా తన సందేశాలతో చాలామం దిలో పరివర్తన తెచ్చారని ఏపీ సీఎం చంద్ర బాబు అన్నారు. పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి సమస్య లేకుండా బాబా అనేక ప్రాజెక్టులు నెలకొల్పారు. విరాళాల రూపంలో వచ్చిన నిధులను ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించారు. అనేక గ్రామా ల్లో లక్షల మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి ట్రస్టుకు లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారు. భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. లవ్ ఆల్.. సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలని... ఎవ్వరినీ నొప్పించకూడదు అనేది సత్యసాయి బాబా సిద్ధాంతమని చంద్రబాబు నాయుడు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనే ఈ ఐదు సూత్రాలను సత్యసాయి బాబా చెప్పేవారని గుర్తు చేశారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుందన్నారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారన్నారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులను సమకూర్చారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. ఇప్పటికీ అదే స్ఫూర్తిని సత్యసాయి బాబా భక్తులు కొనసాగించడం తనకు సంతోషాన్ని ఇస్తోందన్నారు. సత్యసాయి బాబాతో తనకు మంచి అనుబంధం ఉందని సీఎం గుర్తుచేశారు. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారిని సత్యసాయి బాబా ట్రస్టు ఆదుకుంటోందని సీఎం పేర్కొన్నారు. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్టు అమలు చేసి చూపిస్తోందన్నారు. శాంతికి బ్రాండ్ అంబాసిడర్ లాగా సత్యసాయి బాబా నిలుస్తారని చెప్పుకొచ్చారు. 7.50 లక్షల మంది వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్టు ద్వారా సేవలందించారని... ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదన్నారు. ఇవాళ సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రొగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఏమైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారన్నారు. ధనవంతులు, పెద్ద ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారన్నారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రపతి ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ శ్రీనివాస రావు కంచర్ల ....రుణగ్రహీత, 2. శ్రీమతి సుధారాణి కంచర్ల ....సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం: 1-136, హౌస్ గణేష్, ఫిరంగిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522529. రుణ నెం. AP/VWD/VJDA/A000000407. | 24-12-2024 & రూ. 10,12,629/- (రూపాయలు పది లక్షల పన్నెండు వేల ఆరు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | 22-11-2025 రూ. 11,96,718/- | 20-11-2025 |
| | **ఆస్తి వివరణ:** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఫిరంగిపురం సబ్ జిల్లా, ఫిరంగిపురం మం॥, హవుజు గణేష్ గ్రా॥, హవుజు గణేష గ్రామపంచాయతీ ఏరియా, వద్ద 242.0 చ॥గ॥లు లేదా 200.0 చ॥మీ॥ల విస్తీర్ణములోని స్థలం, సరిహద్దులో ఉన్న ఆర్‌సిసి భవనం నెం. 100, అసెస్‌మెంట్ నెం. 199, డోర్ నెం. 1-136, అన్ని ఈజ్‌మెటంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కంచర్ల సౌరి యొక్క ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజారు రోడ్డు, పడమర: పుల్లా ఇస్రాయెల్ యొక్క ఆస్తి, ఉత్తరం: కంచర్ల రాయప్ప యొక్క ఆస్తి. | | | |
| 2 | 1. శ్రీమతి హేమ నాగ రత్న కుమారి ఏలేశ్వరపు ...రుణగ్రహీత, 2. కుమారి నాగ లక్ష్మి కుమారి ఏలేశ్వరపు ....సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం: 4-204, గణపవరం, కర్లపాలెం, అర్జున్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్-522111. రుణ నెం. AP/GNT/CHRL/A000000068. | 17-09-2024 & రూ. 7,60,835/- (రూపాయలు ఏడు లక్షల అరవై వేల ఎనిమిది వందల ముప్పై ఐదు మాత్రమే) | 22-11-2025 రూ. 9,07,116/- | 21-11-2025 |
| | **ఆస్తి వివరణ:** బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్‌ఆర్‌ఓ బాపట్ల, కర్లపాలెం మండలం, గనపవరం గ్రామం, గనపవరం పంచాయతీ ఏరియా వద్ద 242 చ॥గ॥లు లేదా 203.28 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణముతో కూడిన భూమి మరియు ఆర్‌సిసి భవనము పాత అసెస్‌మెంట్ నెం. 668, కొత్త అసెస్‌మెంట్ నెం. 736, డోర్ నెం. 4-204, డి.నెం. 250/16, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కర్రి రాములు కు చెందిన ఇల్లు, పడమర: పంచాయతీ బజారు, ఉత్తరం: ఇమడబత్తుని వెంకట రత్తయ్య కు చెందిన ఇంటి స్థలం, దక్షిణం: బడుగు శ్రీను కు చెందిన స్థలం, రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 1756/2023, తేది: 02.03.2023 ఎస్‌ఆర్‌ఓ బాపట్ల. | | | |

ప్రదేశం: విజయవాడ, తేది: 23-11-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# కవులు రచయితలు కళాకారుల సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలు

**సాంస్కృతిక కళా సంపదలు భావితరానికి వన్నెతగ్గని వనరులు..**

**కళాకారులను ప్రోత్సహించడంలో భాగస్వాములు కండి..**

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ, నవంబర్ 22(నినాదం):** కవు లు రచయితలు కళాకారులు అందిస్తున్న సేవ లు దేశ ఔన్నత్యానికి ప్రతీకలని భారత సంస్కృతి సాంప్రదాయాలు భావితరానికి తరగని వనరులవంటివని కవులు, రచయి తలు, కళాకారులను ప్రోత్సహించడంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కొహాన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కవులు, రచయితలు, కళాకారులు, కార్టూని స్టులను అందించిన సాంస్కృతి రచన కళా సంపదలు భావితరానికి తరగని వనరులల ాంటివన్నారు. రచయితలు కళాకారులు కళలను ఆదరించిన ప్రదేశం ఎప్పటికి ప్రజ్వరి ల్లుందన్నారు. ఆధునిక జీవనశైలిలో మసక బారుతున్న కళలు, సాంస్కృతిక కళా సంపద ను పరిరక్షించుకుంటూ వాటిని భావితరాలకు అమూల్యమైన వారసత్వ సంపదగా అందిం చేందుకు కవులు, రచయితలు, కళాకారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మల్లె తీగ సాహిత్య సేవ సంస్థ కవులు రచయితలు కళాకారులు కార్టూనిస్టులను ప్రోత్సహించేం దుకు కథలు కవితలు కార్టూల పోటీలను నిర్వహించి జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన మల్లెతీగ సాహిత్య సేవ సంస్థ కన్వీనర్ కలిమిశ్రీ ఇతర సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వ హించేందుకు ముందుకు వచ్చేవారికి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గొప్ప సాంస్కృతిక కేంద్ర బిందువైన విజయవాడ నగరం కవులు రచయతలు కళాకారులకు పుట్టినిల్లువంటిద న్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కూచిపూడి నృత్యం ఉమ్మడి కృష్ణాజిల్లాకు కేంద్ర బిందువుకావడం జ్ఞాన పీఠం అవార్డు గ్రహీతలు, గాయక రత్నాలు, ఘన చరిత్ర కలిగిన ఎందరో జానపద కూచిపూడి భరతనాట్య కళాకారులు రచయతలు కవులు సినిరంగ కళాకారులు పుట్టినట్టువంటి గడ్డపై జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిం చడం గర్వకారణమన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రప్రంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్‌టి రామారావు స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి సాంస్కృతిక రంగాన్ని ప్రాధాన్యతనిచ్చి కవులు రచయతలు కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు మరిన్ని నిధులను కేటాయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కళా రంగానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చేలా తనవంతు కృషిచేస్తానన్నారు. తెలుగు భాషను పరిరక్షించేందుకు బడి ఏలుబడిలలో తెలుగు భాషను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా కార్టుల పోటీలలో గెలుపొందిన కార్టూన్ల ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో ఏపి సృజనాత్మక మరియు సంస్కృతి సమితి సిఇఓ రేగుళ్ళ మల్లికార్జున రావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ప్రసిద్ధ రచయిత డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు శ్రీమతి మంజులూరి కృష్ణ కుమారి, కృష్ణా జిల్లా రచయతల సంఘం ప్రధాన కార్యదర్శి డా. జి . పూర్ణచంద్, సాహితీ ఫౌండేషన్ చైర్మన్ చిన్ని నారాయణ రావు, పుట్ట సురేంద్రబాబు కవులు రచయతలు కార్టూనిస్టులు సాంస్కృతిక సాహిత ప్రియులు కళాకారులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి చేరుకున్న రాష్ట్రపతి

**ముర్మకు ఘనంగా స్వాగతం పలికిన సిఎం, మంత్రులు**



**పుట్టపర్తి, నవంబర్ 22(నినాదం):** సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనడానికి శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే లు కలిసి రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ఉన్న సత్యసాయి బాబా మహాసమాధికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి లోకేష్, తదితరులు నివాళులర్పించారు. ప్రశాంతి నిలయంలోని ఆలయంలో రాష్ట్రపతి ప్రార్థించారు. వేద పండితులు కలిసి రాష్ట్రపతికి వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సెంట్రల్ టెస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం లేబర్ కోడ్‌ను ఉపసంహరించాలి

**ఒంగోలులో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

**ఒంగోలు,నవంబర్22(నినాదం):** కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించా లని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ సెంటర్లో నిరసన తెలిపారు. లేబర్ కోడ్ ఉత్తర్వులను దగ్గం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి ఎస్ డి హుస్సేన్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు కార్మిక సంఘాలు ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న వారి ఆందోళనను పరిగణలోకి తీసుకోకుండా నోట్రి÷ ఉత్తర్వులను ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాల క్రితం సాధించుకున్న 29 చట్టాలను కలిపి నాలుగు లేబర్ కోడ్లుగా చేశారు. దీని వలన కార్మికులు వేతనాలు కోల్పోవడం సౌకర్యాలు తగ్గిపోవడం లేబర్ ఆఫీస్ జోక్యం లేకపోవడం వంటి చర్యలు జరుగుతాయి అంతిమంగా కార్మికులు నష్టపో తారు. కాబట్టి వెంటనే లేబర్ కోడ్లును ఉపసంహ రించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే తిరుపతయ్య వెంకటేశ్వర్లు సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ అండమాన్ మధ్యలో అల్పపీడనం

**ఎపికి వాతావరణ శాఖ భారీ వర్ష సూచన**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**



**అమరావతి,నవంబర్22(నినాదం):** మలక్కా- దక్షిణ అండమాన్ సముద్రం మధ్య అల్పపీడనం ఏర్ప డింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి ఈ నెల 24న ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు వాతా వరణ శాఖ అంచనా వేస్తోంది. వా యుగుండం మరింత బలపడే సూచ నలు ఉన్నాయని వాతావరణ నిపుణు లు చెబుతున్నారు. ఈ క్రమంలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. 48 గంటల్లో రాయలసీమ, దక్షిణకో స్తాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప, జిల్లాల్లో తేలికపాటి వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇటీవల మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. అనేక జిల్లాల్లో వర్ష బీభ త్సం కొనసాగింది. ఆ పరిస్థితులను నుంచి ప్రజలు కోలుకుంటున్న తరు ణంలో మరోసారి వర్షాలు ఏపీని ముంచెత్తనున్నాయి. ఉపరితల ఆవర్తన ప్రభావంతో దక్షిణ అండ మాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులు తూ ఈనెల 24 సోమవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయు గుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తరువాత 48 గంటల్లో పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖా తంలో మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఈనెల 28 నుంచి డిసెంబర్ 1 వరకు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికా రులు తెలిపారు. వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులకు విపత్తుల నిర్వహణ సంస్థ పలు ముఖ్య సూచనలు చేసింది. ప్రస్తుతం వరి కోతలు జోరుగా సాగుతున్న నేప థ్యంలో రైతులు వెంటనే కుప్పలు వేసుకోవాలని తెలిపింది. పండిన ధాన్యాన్ని వర్షంలో తడవకుండా సురక్షితంగా భద్రపరచుకోవాలని సూచించింది. ధాన్యం తడిసి రంగు మారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని పేర్కొం ది. తడిసిన గింజలు మొలకెత్త కుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ సూచనలు చేసింది.

# ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు లేచావా

**ఆనాడు కృష్ణాజలాల గురించి తెలియదా**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి నిమ్మల**




**పాలకొల్లు,నవంబర్22(నినాదం):** కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట ప్రభుత్వ వాదనలపై జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఐదేళ్లపాటు ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు ఆయన ఎక్కడ నిద్రపోయారని ప్రశ్నించారు. జలవనరులపై ఇప్పుడు ప్రదర్శిస్తున్న కపట ప్రేమ అధికారంలో ఉన్నప్పుడు ఏమైందని మండిపడ్డారు. కేవలం రాజకీయంగా పబ్బం గడుపుకునే చర్య తప్ప మరోటి కాదన్నారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ వాటాగా 512 టీఎంసీలు, తెలంగాణ వాటాగా 299 టీఎంసీలు వాడుకునే విధంగా రాష్ట్ర ప్రయోజనాల ను కాపాడింది చంద్రబాబేనని గుర్తు చేశారు. 2020 లో అక్టోబర్‌లో అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఏపీ ప్రాజెక్టుల నీటి వాడకంపై పునఃసమీక్ష చేయాలని అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ కోరారు. ఆ భేటీలో జగన్ మౌనంగా ఉండి రాష్ట్రానికి అన్యాయం చేశారు. కృష్ణా జలాల ట్రిబ్యునల్-2 గెజిట్ నోటిఫికేషన్ 2023లో విడుదలైంది. అంటే అపెక్స్ కౌన్సిల్ భేటీలో తీసుకున్న నిర్ణయం ఆమోదానికి మూడేళ్లు పట్టింది. భేటీ తర్వాత మూడేళ్లపాటు జగన్ పట్టించుకోలేదు. గెజిట్ నోటిఫికేషన్‌కు ముందే సుప్రీం కోర్టులో జగన్ ఎందుకు రిట్ పిటిషన్ దాఖలు చేయలేదన్నారు. 2023 అక్టోబర్ 6న గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన రోజునే ప్రధానిని కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లుతోందని ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? 2014-19 మధ్య కాలంలో రాయలసీమకు రూ.12 వేల కోట్లు ఖర్చు పెడితే.. 2019-24 మధ్య కాలంలో కేవలం 2వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి జగన్ దగా చేశారు. 5 ఏళ్లలో చేయలేని హంద్రీనీవా పనులకోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రూ.3860 కోట్లు ఖర్చు చేసింది. మండు వేసవిలోనూ రాయలసీమలోని జలాశయాలు జలకళతో ఉండటం చంద్రబాబు కృషికి నిదర్శనమని రామానాయుడు అన్నారు.

# సత్యసాయి ఆశీస్సులతో అగ్రస్థానానికి భారత్



**సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి**

**సాయి సమాధి వద్ద నివాళి అర్పించిన రాధాకృష్ణన్**

**పుట్టపర్తి, నవంబర్ 22(నినాదం):** సత్యసాయి ఆశీస్సులతో 2047 నాటికి భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశిస్తున్నట్లు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలిపారు. సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవంబర్ 22 విశిష్టత గురించి సీఎం చెప్పగానే వస్తానని చెప్పా. ఇప్పటికే దేశంలో ముగ్గురు ప్రముఖులు పుట్టపర్తిని సందర్శించారు. సమాజ సేవ కోసం సత్యసాయిబాబా నాయకులను తయారు చేశారు. విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ ఆహ్వానించగానే అందరూ స్వాగతించారు. విద్యార్థులు దేశ నాయకులుగా ఎదుగుతారనేందుకు ఇదే నిదర్శనం. జీవితంలో ప్రతి రోజూ చాలా కీలకం. మానవ జీవితాలు యాంత్రికంగా, ఆధ్యాత్మికంగా సాగుతున్నాయి. విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం నేర్పుతున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే కేంద్రంగా సత్యసాయి విద్యాసంస్థ విలసిల్లుతోందని ఉప రాష్ట్రపతి అన్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. సత్యసాయి మహా సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు ఉన్నారు. అనంతరం.. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. వ్యక్తిత్వ కేంద్రంగా సత్యసాయి వర్సిటీ నిలుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సత్యసాయి వర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రత్యేక ఆశయంతో సత్యసాయిబాబా భూమిపైకి వచ్చారు. సత్యసాయి.. భగవాన్ సాయి సిద్ధాంతం వ్యాప్తి చేశారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలని చెప్పారు. భారత్.. వేల ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలతో వర్ధిల్లుతోంది. వసుదైక కుటుంబం.. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనేది మన సంస్కృతిలో ఉంది. సత్యసాయి విద్యాసంస్థ నైతికత, విలువలతో కూడి ఉంటుంది. విద్యార్థులకు ఆధ్యాత్మికత, సేవాభావాన్ని విద్యాసంస్థ నేర్పిస్తుంది. అందరినీ ప్రేమించాలి.. సేవ చేయాలి అనేది భగవాన్ సాయి సిద్ధాంతం. సహాయ గుణం కలిగి ఉండాలే కానీ, ఎవరినీ నొప్పించవద్దనేది సిద్ధాంతం. సత్యం, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు సూత్రాలు చెప్పారని సీఎం అన్నారు.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

**సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశనం**


**పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము**




**పుట్టపర్తి,నవంబర్22(నినాదం):** సత్యసాయి మహాసమాధిని దర్శించు కోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుక ల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న అనం తరం రాష్ట్రపతి ప్రసంగించారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్య సాయి జీవించారు. ఆయన బోధన లు లక్షల మందికి మార్గం చూపా యి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తు న్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అం దించారు. ఈ ట్రస్టుకు మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నానని రాష్ట్రపతి అన్నారు. పుట్టపర్తి సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందని ప్రభావితం చేశాయని అన్నారు. లక్షలాది మందికి మార్గం చూపాయని వ్యాఖ్యానించారు. పుట్టపర్తికి వచ్చిన రాష్ట్రపతికి సీఎం, మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని పూర్ణచంద్ర ఆడిటోరి యంలో నిర్వహించిన ప్రత్యేక కార్య క్రమంలో ముర్ము పాల్గొన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్య సాయి జీవించారని కొనియాడారు. బాబా సందేశంతో కోట్లాదిమంది భక్తులు మానవ సేవ చేస్తున్నారని ప్రశంసించారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారని కీర్తించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు ఆమె వెంట ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. అంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి చంద్రబాబు, లోకేశ్ ఘన స్వాగతం పలికారు.

# దేశ అభివృద్ధిలో మైలురాయి

**కొత్త లేబర్‌కోడ్‌పై చంద్రబాబు వాఖ్య**



**అమరావతి, నవంబర్ 22 (నినాదం):** కొత్త లేబర్ కోడ్స్.. భారత అభివృద్ధి దిశలో మైలురాయి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యా ఖ్యానించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలు స్తాయని చెప్పారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. వీటితో ఉద్యోగుల భద్రత మరింత బలో పేతమవుతుందని, వేతనాల హామీ ఉంటుం దని పేర్కొన్నారు. కార్మికుల గౌర వం, హక్కులకు ప్రాముఖ్యత లభి స్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డా రు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపంలోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు.

## ఐదేళ్లలో ఉక్కు పరిశ్రమకోసం వైసీపీ నేతలు ఏంచేశారు

**అమరావతి, నవంబరు 22(నినాదం):** విశాఖ లో జరిగిన సీఐఐ సమ్మిట్ తర్వాత ప్రపంచమే మన వైపు చూస్తుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీఐఐ సమ్మిట్ తర్వాత ఆంధ్రపదేశ్ ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలిచింది.. వైసీపీ నేతలు రాష్ట్రంలో ఏం మా టాడుతున్నారో వాళ్లకే తెలియటం లేదు.. విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం వైసీపీ నేతలు ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విశాఖ ఉక్కు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చింది.. విశాఖ ఉక్కుకి సొంత గనులు లేవు.. యువ నేత నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రం లో 20 లక్షలు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తు న్నాం అన్నారు. గత ఐదేళ్లు ధాన్యం కొనుగోలు విషయంలో వైసీపీ ఏం చేసిందని మంత్రి శ్రీనివాసరావు అడిగారు. అయితే, నేడు 3 లక్షలు మెట్రిక్ టన్నులను ప్రభుత్వం కొను గోలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా గన్నీ సంచులు తీసుకుంటే, వాళ్లకు డబ్బులను చెల్లిస్తున్నామన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.. జిల్లాలో అనేక పరిశ్రమలు వస్తున్నాయి, త్వరలో భారీగా ఉద్యోగాలు రాబో తున్నాయి.. అలాగే, త్వరలో విజయనగరంలో ఐటీ కంపెనీలు పెట్టబోతున్నారు.. రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లుకు పంపించిన గంటల వ్యవధిలోనే అన్నదాతల అకౌంట్లో సొమ్ము జమ అవుతుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు వెల్లడించారు.

# సుప్రీం తీర్పు.. గవర్నర్ల వ్యవహారం !

సంపాదకీయం

పదవీ విరమణ చేయబోతున్న సమయంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధ, గురు వారాల్లో రెండు రాజ్యాంగ ధర్మాసనాలకు నేతృత్వం వహించి తీర్పులిచ్చారు. రాష్ట్రపతి న్యాయ సలహా కోరిన అంశంపై గురువారం ఏకాభిప్రాయంతో తీర్పు సంచలనంగానే పేర్కొనాలి. ఎందుకంటే తమిళనాడు కు సంబంధించిన పలు బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా తొక్కిపెడు తుండటంతో అక్కడి ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు గవర్నర్‌ను ఆదేశించింది. బిల్లులను తొక్కిపట్టే విధానాన్ని తప్పుబట్టింది. అయితే, గవర్నర్ మాత్రం బిల్లులను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఈ ఏడాది ఏప్రిల్ 8న సంచలన తీర్పు వెలువ రించింది. గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా పది బిల్లులను నిరవధికంగా తొక్కిపట్టారని ప్రకటించింది. రాజ్యాంగ విధుల్లో విఫలయ్యారని, రాజ్యాంగబద్ధ పాలన కూలిపోయే పరిస్థితి కల్పించారని మండిప డిరది. బిల్లులు తిప్పిపంపకుండా దగ్గర పెట్టుకోవడం కుదరదని చెప్పింది. తిప్పి పంపిన తర్వాత మళ్లీ శాసనసభ ఆమోదిస్తే గవర్నర్ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేసింది. గవర్నర్‌కు పంపిన బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మే 13న రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టును 14 ప్రశ్నలతో న్యాయ సలహా కోరింది. వాటికి సుప్రీంకోర్టు గురువారం సమాధానం ఇచ్చింది. వాదనల సమయంలో ఏప్రిల్ 8 నాటి సుప్రీంకోర్టు తీర్పును తోసిపుచ్చే ఉద్దేశం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పదేపదే చెప్పారు. గురువారం నాటి తీర్పు కాపీలోనూ... మరో తీర్పును తోసిపుచ్చేందుకు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సలహా కోరడాన్ని ఉపకరణంగా వాడటం కుదరదని పేర్కొంది. ప్రత్యేకించి కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు ఆయా ప్రభుత్వా లకు వ్యతిరేకంగా కొంత పెత్తనం చెలాయిస్తున్నారు. ప్రధానంగా బిల్లుల ఆమోదం విషయంలో వారు సకాలంలో నిర్ణయం తీసుకోవడం లేదు. లేదా తిప్పి పంపడం లేదు. ప్రధానంగా బెంగాల్, తమిళనాడు, తెలంగాణల్లో ఇలాంటి పరిస్థితులను చూశాం. అయితే రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు విధించడం తగదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇటీవలే తేల్చిచెప్పింది. ఈ తీర్పుతో ఇప్పుడు గవర్నర్ల వద్ద బిల్లులు పెండిరగ్‌లో ఉన్నా ప్రశ్నించే అవకాశం లేకుండా పోయింది. అలాగే బిల్లులను సకాలంలో పంపాలన్న నిబంధన లేకపోతే వారు రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చెలాయిస్తారని తమిళనాడు, బెంగాల్ తదితర రాష్ట్రలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ దీనిపై చర్చించాల్సి ఉంది. గవర్నర్లకు ఉండే వెసలుబాటులోనూ సమయాభావన ఉండాలన్న దానిపై చర్చించాలి. అవసరమైతే చట్టపరంగా మార్పులకు శ్రీకారం చుట్టాలి.అప్పుడే రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలకు ఆమోదం దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లుల ఆమోదంలో గవర్నర్ సొంత విచక్షణతో నిర్ణయం తీసుకోవచ్చని కూడా స్పష్టం చేసింది. అయితే, గవర్నర్ ఎటువంటి కారణం చెప్పకుండా నిరవధికంగా ఆలస్యం చేయడం తగదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం అభిప్రాయ పడిరది. అటువంటి సమయంలో సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవా లని గవర్నర్‌ను న్యాయస్థానం ఆదేశించవచ్చని చెప్పింది. రాష్ట్రాల శాసన సభలు ఆమోదించి పంపించిన బిల్లులకు గవర్నర్ సమ్మతి తెలిపే అంశానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక నిర్ణయాన్ని వెలువరించింది. రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే చర్యలు న్యాయస్థానాల పరిశీలనకు అతీతం కాదని చెబుతూనే రాజ్యాంగ అధినేతలకు బిల్లుల ఆమోదం కోసం గడువు విధించడం సరైంది కాదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి రాజ్యాంగాధినేత కావడం వల్ల కొంత ఆలోచన చేయవచ్చు. కానీ గవర్నర్లు ఈ విషయంలో కొంత రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎందుకంటే బిల్లులను తొక్కిపెట్టి కాలయాపన చేయడం వల్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయి. సుప్రీం తీర్పు తరవాత తమిళనాడు సిఎం స్టాలిన్ కూడా స్పందించారు. గవర్నర్లకు సమయం ఉండాలని, నిర్దేవజత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇకపోతే గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయని సుప్రీంకోర్టు తెలిపింది. ఒక బిల్లు గవర్నర్ దగ్గరికి వచ్చినప్పుడు అన్నీ పరిశీలించి సమ్మతి తెలియ జేయడం లేదా ఏదైనా సహేతుకమైన కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం చేయాలి. లేదా బిల్లును తిరస్కరించి తిరిగి అసెంబ్లీకి పంపడం చేయాలి. కానీ చాలా సందర్భాల్లో అలా జరగడం లేదు. తమిళనాడు గవర్నర్ రవి ఇలాంటి నిబంధనలు పక్కన పెట్టారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సమయంలో తమిళసై సైతం ఇదే ధోరణితో ఉన్నారు. ప్రభుత్వాలు ఏదైనా నిర్ణయం తీసుకుంటే సకాలంలో ఔనని లేదా కాదని చెబితే బాగుండేది. కానీ దానిపై సమాధానం ఇవ్వక పోవడం అన్నది, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేదే తప్ప మరోటి కాదు. అయితే ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో రాజ్యాంగంలోని 200 నిబంధన కింద గవర్నర్ విచక్ష ణాధికారాన్ని ఉపయోగిస్తారని, అటువంటి సమయంలో న్యాయస్థానాలు గడువు విధించడం సరికా దని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయ పడిరది. బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు కానీ, ఆమోదాన్ని నిలిపివేసే సమయంలో కానీ గవర్నర్ తన సొంత విచక్షణ ప్రకారం వ్యవహరించవచ్చని కూడా సూచించింది. అలాంటి సమయాల్లో మంత్రి మండలి సలహా ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం లేదు. అయితే, సుదీర్ఘకాలం వివరించలేని కారణాల వల్ల ఒక బిల్లుపై నిర్ణయం తీసుకోక పోతే సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా కోర్టు గవర్నర్‌కు పరిమితమైన ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. 361 అధికరణ కింద వారికి రక్షణ కవచం ఉన్నప్పటికీ సుదీర్ఘమైన ఆలస్యం జరిగినప్పుడు హేతుబద్ధమైన సమయంలో బిల్లులను ఆమోదించేందుకు, తిరిగి పంపేందుకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. ఇకపోతే తన పరిశీలనకు వచ్చిన ప్రతి బిల్లుపై రాష్ట్రపతి రాజ్యాగంలోని 143వ అధికరణం కింద సుప్రీంకోర్టు సలహా కోరనవ సరం లేదు. గవర్నర్లు నిరవధికంగా ఒక బిల్లును తమ వద్ద ఉంచుకోరాదు అనేదే ప్రధానం. అందువల్ల పరిమితమైన న్యాయ సమీక్ష ఉండవచ్చని రాజ్యాంగ ధర్మాసనం తన ఏకగ్రీవ తీర్పులో అభిప్రాయపడిరది. రాజ్యాంగంలో బిల్లును సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలని ఉన్నప్పటికీ దాన్ని గవర్నర్లకు, రాష్ట్రపతికి డెడ్‌లైన్ పెట్టేందుకు రాజ్యాంగం ఇచ్చిన అనుమతిగా భావించనక్కరలే దని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. డెడ్‌లైన్ పెట్టి, ఆలోగా ఆమోదం ఇవ్వకపోతే లభించిన ట్లుగానే భావించడం రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి భంగం కలిగిస్తుందని తెలిపింది. మొత్తంగా గవర్నర్లకు ఇప్పుడు విచక్షణ ఉందని తేల్చింది. అంటే బిల్లులను ఎంతకాలమైనా పెండిరగ్‌లో పెట్టుకునే అవకాశం ఉంది. అయితే అది ఎంతకాలం అన్న చర్చ జరగాలి. లేదా దానికి కూడా పరిమిత కాలం అంటూ ఉండాలి. అప్పుడే గవర్నర్ల పెత్తనం అతిగా ఉండదు. తమిళనాడు వ్యవహారం, సుప్రీం తీర్పు నేపథ్యంలో గవర్నర్లకు సంబంధించి తప్పకుండా చర్చచేయాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ పూనుకోవాలి. ఇలాంటి విషయాల్లో విపక్షపార్టీ సభ్యులు చర్చకు పట్టుబట్టాలి. అప్పుడు సమస్యకు మార్గం దక్కగలదు.

# భారత విప్లవోద్యమ చేగువేరా.. హిడ్మా

## కలల స్వప్నం కళ్లముందే కరిగిపోయిందా..





**తాను చదివింది 5వ తరగతే కావచ్చు. అకడమిక్ క్వాలిఫికేషన్ కన్నా మహోన్నతమైన ఆశయం కోసం, దోపిడీ, పీడన, అణచివేత, వివక్ష లేని మనుషులను మనుషులుగా గౌరవించే సమాజం కోసం ఆయన స్వప్నించాడు. స్వప్నించిన లక్ష్యం కోసం తాను ఎంచుకున్న మార్గాన్ని అచరించాడు. సుమారు రెండున్న ర దశబ్దాల పాటు ఆయన ఆదివాసీలకు ఆరాధ్యదైవం అయితే, దోపిడీ పాలకవ ర్గాలకు సింహ స్వప్నం అయ్యాడు. ఆయన ఎంచుకున్న మార్గం మీద చాలా మందికి భేదాభిప్రాయాలు ఉండొచ్చు, అదే సమయంలో అంతకంటే ఎక్కువ మందికి ఆయన మార్గం సరైందేననే అభిప్రాయమూ ఉంది.**

**కలల స్వప్నం కళ్లముందే కరిగి పోతున్నట్టుగా... హిమాలయ పర్వతం లాంటి ఆశయం ద్రవీ భవించి సముద్రంలో నీరై కలుస్తు న్నట్టుగా.... మహోన్నత ఆశయం కోసం కలలు కన్న వారు ఒక్కరొక్కరుగా నెలకొరుగుతున్నారు. భారత దేశంలో ఎన్నటికైనా విప్లవం రాకపోతుందా అని ఆశించిన, ఆశపడ్డ, కలలుగన్న లక్షలాది మంది హృదయాలు బరువెక్కిపోతున్నాయి. ఎముకలు కొరికే చలిలో నెత్తురు గడ్డ శవాలుగా మారిన శరీరాలకు కూడా ఏకే 47 తుపాకులతో కాపలాలు. విప్లవం వాళ్లను ఎంతగా భయపెడుతుందో అర్థం చేసుకోవచ్చు. తాము కర్కశంగా హతమార్చిన వారు మళ్లీ జీవం పోసుకొని వస్తారమో అన్నంత భయం.**

పరిస్థితులు మారాయి, పోరాట పంథాను కూడా మార్చుకోవాల్సిన అవసరం ఉందని లోతుగా చర్చలు సాగుతున్నసమయంలో మాడవి హిడ్మా ఎన్ కౌంటర్ తీవ్ర చర్చనీయాంశం అయింది. అనారోగ్యం మారిన పడి చికిత్స కోసం వచ్చిన ఆయనను పోలీసులు నిరాయుధునిగా పట్టుకొని కాల్చిచంపారనే విమర్శలు గట్టిగానే వస్తున్నాయి. ఆయన చేతిలో ఆయుధం, ఆయనతో పాటు ఉన్న దళ సభ్యుల చేతుల్లో ఆయుధాలు ఉంటే హిడ్మాను హతమార్చడం సాధ్యం కాదన్న విషయం పోలీసు శాఖలో అత్యున్నత కరుడుగట్టిన విభాగాల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులుకు కూడా తెలుసు. అది నిజమైన ఎన్ కౌంటర్ కాదు, బూటకపు ఎన్ కౌంటర్ అని చాల బలంగా ప్రజా సంఘాల వారు, పౌరహక్కుల సంఘం నేతలు విమర్శలు చేస్తున్నారు. సరే పోలీసుల వాదన ఎప్పుడూ చెప్పే పిట్టకథే ఉంటుంది. హిడ్మా ఎంత మంది పోలీసులను చంపాడు, హిడ్మాను చంపడం కోసం వెళ్లిన వందలాది మంది పోలీసులు అడవిలో, దండ కారణ్యంలో ఎంతమంది ఆదివాసీలను, మహిళలను, చిన్న పిల్లను అత్యంత క్రూరంగా చంపారు. హిడ్మా పోలీసులను చంపడం ముందా?, నక్సలైట్ల పేరుతో పోలీసులు అమాయకులైన అదివాసీలను ఎన్ కౌంటర్ల పేరుతో కాల్చి చంపడం ముందా? అనే చర్చను మరో సారి చేద్దాం.

కానీ హిడ్మా ఎన్ కౌంటర్ తర్వాత మెయిన్ స్ట్రీమ్ మీడియాలో, సోషల్ మీడియాలో ఆయనకు మద్దతుగా గత రెండు రోజులుగా వస్తున్న కథనాలు, పోస్టింగ్ లను చూస్తే ఒక అజ్ఞాత నక్సలైట్ నాయకుడు మరణిస్తే ఇంత స్పందనా...? అని నిజంగా అందరూ ఆశ్చర్చపోవాల్సిందే. బహుశా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాళ్ల కేశవరావు అలియాస్ బస్వరాజ్ ఎన్ కౌంటర్ లో మరణించినప్పుడు కూడా ఇంత స్పందన రాలేదేమో అనిపిస్తోంది.

నిజానికి హిడ్మా బయటి ప్రపంచానికి పెద్దగా ఎవరికీ తెలిసిన వ్యక్తి కాదు.

ఆయన పుట్టింది ఒక మారు మూల గోండు గూడెంలో, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో పువ్వర్తి అనే చిన్నగూడెంలో. యవ్వనంలోనే హిడ్మా మావోయిస్టు పార్టీలోకి వెళ్లాడు. సుమారు 25 ఏళ్లుగా ఆయన ఆయుధంతో పోరాడుతున్నాడు. ఆయన పనిచేసే ప్రాంతంలో, ఆదివాసీల గుండెల్లో హిడ్మాకు వెలకట్టలేని స్థానం ఉంది. కాబట్టే ఇంత కాలం వేలాది మంది రకరకాల పోలీసు బలగాలు గాలించినా, దాడి చేసినా దొరకలేదు. కానీ ఆయన ఎన్ కౌంటర్ తర్వాత ఆయనకు మద్దతుగా స్పందిస్తున్న వారు కానీ, ఆయన ఆశయాన్ని సమర్థిస్తున్నవారు కానీ ఆయనను ఎన్నడూ చూసి ఉండరు. కనీసం ఆయనతో మాట్లాడి ఉండరు. అయినా హిడ్మాను వారు ఆకాశానికి ఎత్తి జోహార్లు ప్రకటిస్తున్నారు. అంటే హిడ్మా వ్యక్తిగా చాలా మందికి పరిచయం లేకపోయినా, ఒక విప్లవోద్యమ నాయకుడిగా ఈ ప్రపంచానికి సుపరిచితుడు. అందుకే హిడ్మా మరణం తర్వాత ఆయన ఆచరించి నడిచిన సిద్ధాంత ఆశయాలను స్వప్నించిన వారంతా ఆయనకు మద్దతుగా మాట్లాడుతున్నారు. సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంలోని ఫేస్ బుక్, వాట్సప్, ఇన్ స్టాగ్రామ్ వంటి మధ్యమాల్లో హిడ్మాకు మద్దతుగా పోస్టింగ్ లు మారుమోగిపోతున్నాయి. హిడ్మా బ్రతికుంటే బాగుండు అని వేల గొంతులు నిన దిస్తున్నాయి. ఆయనను ఆదరించి, అభిమానించి గుండెల్లో దాచుకున్న ఆదివాసీలకు అక్షర జ్ఞానం తెలిసి ఉంటే, ఈ సోషల్ మీడియాను వాడుకోవం వారికి తెలిస్తే, సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంలు ఇంక ఎంతగా మారుమోగిపోయోవో!. ఒక ఆదివాసీ బిడ్డ విప్లవోద్యమంలో పనిచేస్తూ పెద్దగా బయటి ప్రపంచానికి వ్యక్తిగతంగా తెలియని నేత ఇంతగా ఆదరాభిమానాలను కూడగట్టుకోవడం అన్నది మామూలు విషయం కాదు. చాలా మంది ఈ మధ్య కాలంలో ఒక విమర్శ చేస్తున్నారు. పట్టణాల్లో అన్ని సౌకర్యాలతో జీవిస్తున్న వారు ఎవరో అడవుల్లో తుపాకులు పట్టి పోరాటం చేయాలని భాస్తున్నారు అని, తాము చేయలేని పనిని తమ నాయకుడు, ఒక హీరోగా చేయాలని ప్రజలు కోరుకుంటారు. అందుకే వీళ్లు అభిమానులు మాత్రమే అవుతారు, వాళ్లు చరిత్రలో హీరోలు అవుతారు.

దండకారణ్యంలోనిసుక్మా అడవుల్లో హిడ్మా అంత్య క్రియల దృశ్యాలను చూస్తే ఆయనకు ఆదివాసీల్లో ఎంతటి ఆదరణ ఉందో అర్థమవుతుంది.

జాతీయ, అంతర్జాతీయ, స్థానిక మీడియా సంస్థల ప్రతినిధులతో పూవర్తి కిక్కిరిసిపోయింది. తమ నాయకున్ని విగత జీవిగా చూసి ఆదివాసీలు బోరున విలపిస్తూ కన్నీరు పెట్టుకున్న దృశ్యాలు, శవాన్ని గుండెలకు హత్తుకొని ముద్దాడిన సన్నివేశాలు ఆదివాసీల గుండెల్లో హిడ్మా పదిల పర్చుకున్న స్థానికి నిదర్శనం. చరిత్రలో కొమురం భీం, రాంజీ గోండు, అల్లూరి సీతారామరాజుల వారసుడిగా హిడ్మాకు ఆదివాసీల ఉద్యమ నాయకుడిగా స్థానం దక్కుతుంది.

అర్జెంటీనాలో పుట్టి, క్యూబా విప్లవంలో ఫెడల్ కాస్ట్రోతో పాటు పనిచేసి, క్యూబా విప్లవం విజయవంతం అయిన తర్వాత, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో కూడా విప్లవబీజాలు నాటిన చెగువేరా ప్రపంచ విప్లవోద్యమ చరిత్రలో ఎంతటి ఐకాన్ గా నిలిచాడో, భారత విప్లవోద్యమ చరిత్రలో కూడా చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా మారుమూల గోండు గూడెం పువ్వర్తిలో పుట్టి, చత్తీస్ ఘడ్ దండకారణ్యం, మహారాష్ట్రలోని గఢిచిరోలి, ఒరిస్సా, ఏఓబి ప్రాంతాల్లో విప్లవోద్యమ జ్వాలను రగిలించిన నేతగానే కాదు, విప్లవోద్యమ ప్రస్థానంలో కొందరి గుండెల్లో నిద్రించిన యోధుడుగా మాడవి హిడ్మా భారత విప్లవోద్యమ చరిత్రలో మరో చేగువేరాగా నిలిచిపోతాడు.

చేగువేరా ఎంతటి పాపులారిటి పొందాడంటే, ఆయన ఫోటోతో ఉన్న టి–షర్ట్ లను నేటి తరం కాలేజీ కుర్రాళ్లు ఫ్యాషన్ తో వేసుకుంటున్నారు. అందులో ఎంతోమందికి చేగువేరా సిద్ధాంతం అంటే ఏమిటో తెలియదు, కానీ చేగువేరా ఫోటో ఉన్న టి–షర్ట్ ను వేసుకోవడం ఒక ఫ్యాషన్ గా ఫీల్ అవుతున్నారు. అలాగే రాబోయే రోజుల్లో హిడ్మా ఫోటోతో ఉన్న టి షర్ట్ ను నేటి, రాబోయే తరం కుర్రాళ్లు తప్పక వేసుకుంటారేమో... హిడ్మా ఫోటోతో ఉన్న టి–షర్ట్ ను వేసుకోవడం ఒక ఫ్యాషన్ గా ఫీల్ అయ్యేరోజు ఒకటి వస్తుందేమో...., ఆయన మరణం తర్వాత సోషల్ మీడియాలో ఆయనకు మద్దతుగా వెలుస్తున్న పోస్టింగ్ లే నిదర్శనం.

**ఎఆర్ కె.**
**సీనియర్ జర్నలిస్టు.**

# పార్టీకి తెలయచేసి లొంగిపోయాం

**- ఇప్పుడున్న స్థితిలో ఇక ఉద్యమించలేం - ఆరోగ్యం కూడా సహకరించడం లేదన్న ఆజాద్**

హైదరాబాద్, నినాదం: మేం పార్టీకి చెప్పే లొంగిపోయామని మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు సాంబయ్య అలియాస్ ఆజాద్ తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తుందని పేర్కొన్నారు. స్టేట్ కమిటీలో ఉన్న ఇంకా ఇద్దరు అగ్రనేతలు కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. తామంతా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని నిర్ణయం తీసుకున్నామని దండకారణ్యం స్పెషల్ జోన్ సభ్యుడు ఎర్రా తెలిపారు. మారుతున్న పరిస్థితుల్లో ఉద్యమాన్ని నడిపించడం కష్టమని పేర్కొన్నారు. మా ఆరోగ్య పరిస్థితులు కూడా సహకరించడం లేదని చెప్పారు. మిగతా మావోయిస్టులు కూడా లొంగిపోవడం మంచిదని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యాల సాంబయ్య అలియాస్ ఆజాద్, అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్రా ఉన్నట్లు డీజీపీ తెలిపారు. మిగతా 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో 25 మంది మహిళలే ఉన్నట్లు తెలుస్తోంది. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, 9 మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు డీజీపీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు నగదుతోపాటు మరికొన్ని వెసులుబాట్లు కూడా కల్పిస్తామని చెప్పారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాసి నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉందని డీజీపీ తెలిపారు. వీరితో పాటు లొంగిపోయిన మావోయిస్టులు అందరిపైనా కలిపి మొత్తం 1.41 కోట్ల రివార్డు ఉందని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని వారికే అప్పగిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తామని తెలిపారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు ఉన్నారని.. వారు కూడా తొందరగా లొంగిపోవాలని పిలుపునిచ్చారు.

# అంతరించిపోతున్న తెలంగాణ జానపద సాంప్రదాయ కళారూపాలు



:సంగీతం, నృత్యం, అభినయం, గాత్రం ఉండే ప్రదర్శన కలలన్నీ ఈ విభాగంలో భాగం అవుతాయి. గాత్ర సంగీతం వాద్య సంగీతం తోలుబొమ్మలాటలు యక్షగానం వీధి భాగవతం కోలాటం పగటి వేషాలు బుర్రకథలు ఒగ్గు కథ జంగం కథలు విద్యలు మొదలైన వన్నీ తెలంగాణ జానపద కలల కిందికే చేరుతాయి. తెలంగాణ చరిత్ర సంస్కృతి అతి ప్రాచీనమైంది. నాటి నుండి నేటిదాకా శాతవాహనులు కాకతీయులు వెలమరాజులు మధుర విజయనగర రాజులు తంజావూరు నాయక రాజుల కాలం వరకు ఎంతగానో ఈ కలలు వర్ధిల్లాయి అందుకు సాక్ష్యమే తంజావూరు సరస్వతి మహల్ లో ఉన్న నాలుగు వందల యక్షగానాలే .పాల్కురికి సోమనాథిని పండితారాధ్య చరిత్రలోనూ బసవ పురాణంలోనూ తిక్కన భారతంలోనూ శ్రీనాథుని పలనాటి వీర చరిత్రలోనూ దశావతార చరిత్రలోనూ భీమేశ్వర పురాణంలోనూ చంద్రశేఖర శతకంలోను జయాప సేనాని నృత్య రత్నాలలోను ఇలా ఎన్నో గ్రంధాలలో నాటి జానపద కళారూపాలను గురించి వర్ణించారు. అంతేకాకుండా తెలంగాణలో ఉన్న అనేక దేవాలయాల మీద జానపద కళలకు సంబంధించిన కళారూపాలు చిత్రించి ఉన్నాయి. ఈనాడు చాలామందికి జానపద కళారూపాలంటే అర్థం కాదు జానపద అంటే పల్లెటూరు అని జానపదంలో నివసించేవారు జానపదులని వారు పాడుకునే పాటలు గాని ఆటలు గాని జానపద కళారూపాలని పెద్దలు నిర్వహించారు. అలా జానపద సాహిత్యం అని జానపద గేయాలను జానపద నృత్యం అని జానపద సంగీతం అని జానపద వీధి నాటకం అని తోలుబొమ్మలాటలని బుర్రకథలని యక్షగానాలని పిచ్చుగుంటల కథలని పగటి వేషాల ఎన్నో వందల కళారూపాలు ఆనాటి పల్లె ప్రజలకు విజ్ఞానాన్ని వినోదాన్ని కలిగించాయి. ఏది ఏమైనా శతాబ్దాలుగా రాజులు పోయిన రాజ్యాలు పోయిన జానపద కలలు మాత్రం ప్రజా హృదయాల్లో అలాగే నిలిచి ఉన్నాయి. ఎన్ని ఆట పాటలు వచ్చినా ప్రజలు వాటిని పోషించారు కలలను కళారూపాలను కన్న బిడ్డల్లా చూసుకున్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ కళారూపాలువి.

### యక్షగానం:

సాహిత్యం, సంగీతం, నృత్యం, అభినయం గానం వాచకం అలంకరణ దుస్తుల వంటి వేషధారణ కాకుండా ఇంకా ఎన్నో ప్రక్రియలు తనలో విలువలను చేసుకుని సర్వ కలలకు సమూహారంగా పరిపూర్ణతను సాధించిన జానపద దృశ్య ప్రక్రియ యక్షగానం. ఇది ప్రాంతాన్ని బట్టి ప్రదర్శకులను బట్టి పేరులోని రూపంలోని కొద్ది తేడాలు కలిగి ఉంది. వీధి నాటకం, వీధి భాగవతం, తూర్పు భాగవతం, గంటె భాగవతం, మొదలైన కళారూపాలలో సామ్యాన్ని కలిగి ఉంటుంది. ఈ యక్షగానాన్ని ఎర్ర గొల్లలు, జంగాలు, సాతాని వైష్ణవులు, దాసరులు, బోడి దాసరులు, బ్రాహ్మణ భాగవతులు, శారద కాండ్రు, చెంచులు, మొదలైన వారు తెలంగాణలో యక్షగానాలను ప్రదర్శిస్తున్నారు.

### తోలుబొమ్మలాటలు:

తెలంగాణలో తోలుబొమ్మలాటకు ప్రాముఖ్యత ఉంది. ఆపాల గోపాలన్ని రంజింప జెసే జానపద కళారూపమే తోలుబొమ్మలాట. ఈ కల ప్రాచీన కాలం నుండి వర్ధిల్లుతూ అనేక కలలకు మూలమైంది. తోలుబొమ్మలాట కళారూపంలో సాహిత్యం సంగీతం శిల్ప చిత్రలేఖనాది కలలకు మిలితమై ఉంటాయి. దీనిలో హాస్య రసం ఎక్కువ పాళ్లలో కనిపిస్తుంది. ఈ కళా ప్రదర్శన శ్రవణానందకరమే కాక నైనానంద కరంగా కూడా ఉంటుంది. తోలుబొమ్మలాట కళాకారులు సంచార జీవులు కాబట్టి వీరికి ప్రత్యేకమైన రంగస్థలం గానీ అనుకూలమైన ప్రదేశాలు కానీ ఉండవు. అందువల్ల మీరు గ్రామాల్లో నాలుగు బజార్ల కూడలి వద్ద వెదురు భూములతో డేరాలను తప్పుతారు తర్వాత మూసివేస్తారు వీరికి కావలసిన సామాగ్రి అంటే రేకు డబ్బాలు చెక్కలు, చిన్న బాలులు హార్మోనియం తాళాలు బొమ్మలు సిద్ధం చేసుకుంటారు. పందిరికి మందు భాగంలో తెల్లని వస్త్రాన్ని తెరలాగా కడతారు. ఆ తెరకు లోపల బొమ్మలను ఇస్తారు. ముందుగా వినాయకుని బొమ్మ సరస్వతి దేవమ్మ హస్య పాత్రలో చిత్రాల పలికే కేతిగాడు, బంగారక్క జుట్టు పోలిగాడు మొదలైన బొమ్మలను గుచ్చు ఉంచుతారు. తోలుబొమ్మలాట కళారూపాలు తాము ప్రదర్శించే యుద్ధ ప్రదర్శనలు ముఖ్యమైనవి రామాయణంలోని లక్ష్మణ మూర్ఛ, లంక దహనం, మైరావణ యుద్ధం, రావణాసుర యుద్ధం, బాగోతం లోని విరాటపర్వం, తదితర కళకు ఈ తోలుబొమ్మలాటీ ప్రసిద్ధి.

### గంగిరెద్దులవారు:

బసవన్న అయ్యగారికి దండం పెట్టు అమ్మగారికి దండం పెట్టు అంటూ ఉదయాన్నే మన ఇంటి ముంగిటకు వస్తారు గంగిరెద్దులవారు. గంగిరెద్దులవారు యాదవుల్లో ఒక తెగకు చెందినవారు. ప్రాచీన కాలం నుండి వంశపారంపర్యంగా వస్తున్న జానపద కళారూపాల్లో ఈ గంగిరెద్దులాట ఒకటి. గంగిరెద్దులవారు సంచార జాతులకు చెందినవారు. ఈ గంగిరెద్దులే వీరికి జీవనాధారం ధనుర్మాసంతో ప్రారంభమయ్యే వీరి సంసారం అశ్వయుజ మాసం నాటికి పూర్తవుతుంది. అంటే సంక్రాంతి నెలలో ప్రారంభమయ్యే వీరి సంచార జీవితం దసరా నాటికి పూర్తి చేసుకొని ఇంటికి చేరుతారు. గంగిరెద్దులవారు ఉదయాన్నే ఆరు గంటలకల్లా లేచి ఎద్దుల కొమ్ములకు ఇనుప గొట్టాలకు తగిలించి రంగురంగుల గుడ్డలు చుట్టి చివరి కుత్తులగా ఏర్పాటు చేసి కొచ్చులకు అలంకరణ చేసి బాసికాలుకడతారు. గంగిరెద్దుల వారిలో ఒకరు డోలు కొడుతూ శృతి అవుతారు. దీన్నే బూర అంటారు. రెండవ వారు సన్నాయి ఉంటూ చక్కని పాటలు పాడుతూ అలాపన చేస్తారు. దీన్ని గంగిరెద్దుల మేళం అని కూడా అంటారు .మీరు ఇంటింటికి తిరిగి యాచన చేస్తుంటారు. ఒక్కొక్కసారి ఒక వ్యక్తి తోలు వాయిస్తూ సన్నాయి వెంటబెట్టుకొని ఇంటి ముంగిటకు వస్తాడు. ఈ విధమైన కల నేటికి అంతరించిపోతుంది అంటే బాధాకరం.

### సాధన సూరులు:

సాధన సూరులని ఇంద్రజాల ప్రదర్శకులనీ అంటారు. ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రతి ఇండ్లకు వెళ్లి తమ గారడి విద్యను ప్రదర్శించి వారికి మాత్రమే యాచిస్తారు. ప్రస్తుతం వీరి సంఖ్య స్వల్పం .సాధనాసురుల పుట్టుక గురించి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. సాధనసురులు ఒక గ్రామంలో రెండు నుండి మూడు రోజులు ఉండి తమ విద్యను ప్రదర్శిస్తారు.


### కాటి పడిగలవారు:

కాటి పడగల వారు ప్రతి రెండు లేదా మూడు సంవత్సరాలకు ఒకసారి ఒక కులానికి లేదా కులసంఘాలను కేవలం వారినే యాచిస్తారు. వీరు కూడా సంచార జీవులు. వీరికి కాకి రెక్కల వారు కాకి పడకడ వారు అని కూడా అంటారు. వీరికి తెలంగాణ అంతట విరాశి గ్రామాలు ఉన్నాయి. పడిగే అనే పదానికి పతాకం, టెక్కం, ధ్వజము, చిహ్నము, అనే గుర్తు పదాలు అర్థాలు ఉన్నాయి. తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా ఈదమ్మ కథ మాత పురాణంలోని ఈ పడిగ పదం ప్రస్తుతం వీరు ఖమ్మం కరీంనగర్ మెదక్ వరంగల్ జిల్లాలో కనిపిస్తారు. వరంగల్ లోని నర్మెట్ట, బచ్చన్నపేట చేర్యాల, ప్రాంతాల్లో వీరు అధిక సంఖ్యలో ఉన్నారు. తెలంగాణ సాంప్రదాయ కలలు సాంస్కృతికి పుట్టినిల్లు. తెలంగాణలో ప్రాచీన కథలకు అనేకమైన కలలకు తెలంగాణ ముఖ్యంగా ప్రాచీన కలలైనా విప్లవినోదులు, బట్రాజులు, పిచ్చుకుంట్ల వారు, మందెచ్చు వారు, రుంజవారు, పాండవుల వాళ్లు, పెక్కర్లు , చిందుబాగోతుల వారు, పట ప్రదర్శన కథకులు, కూనపులి వారు, పటం వారు, గౌడ జెట్టీలు, దక్కని వారు, తదితర కళలతో తెలంగాణ కానాచి అయ్యింది. వాటికి ఆదరణ లేకుండా చేశారు. ఈనాడు ధనిక వర్గాలు బలహీన వర్గాలను ఎలా అలపివేచారో అలాగే జానపద కళాలను కూడా భూస్థాపితం చేశారు. ఇప్పటికైనా మేధావులు ఆలోచన పనులు కళాభిమానులు చొరవ తీసుకొని తెలంగాణ ప్రాచీన కలలను వెలికి తీయాలని ముఖ్యంగా జానపద కలలకు పునరుజ్జీవం చేయాలని కళాభిమానులు కోరుకుంటున్నారు.

**పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె (జర్నలిజం) పిజిడిసిజే (జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.**

# ఆనపకాయల జ్యూస్‌ను రోజూ తాగడం మరిచిపోకండి..

ఎన్నో లాభాలను పొందవచ్చు.. ఆనపకాయలు మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉండే కూరగాయల్లో ఒకటి. వీటినే కొందరు సొరకాయలు అని కూడా పిలుస్తారు. సాధారణంగా వీటిని తినేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ వీటితో పచ్చడి, టమాటా కర్రీ చేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. చారు, సాంబార్ వంటి వాటిల్లోనూ వీటిని వేస్తుంటారు. ఇక ఉత్తరాది వారు ఆనపకాయలతో ఎక్కువగా పాయసం చేస్తుంటారు. ఇది కూడా ఎంతో రుచిగా ఉంటుంది. అయితే ఆనపకాయలు మనకు అనేక పోషకాలను అందిస్తాయి. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.



ముఖ్యంగా ఆనపకాయలతో జ్యూస్ తయారు చేసి రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ మోతాదులో తాగుతుంటే అనేక లాభాలు కలుగుతాయి. ఆనపకాయలు అనేక వ్యాధుల నుంచి మనల్ని బయట పడేలా చేస్తాయి. కనుక వీటిని రోజూ తీసుకోవాలి.

**శరీరంలోని వేడి తగ్గేందుకు..**
ఆనపకాయల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇందులో 92 శాతం వరకు నీరే ఉంటుంది. అందువల్ల ఇవి శరీరానికి కావల్సిన ద్రవాలను అందజేస్తాయి. చర్మం తేమగా మారుతుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎలక్ట్రోలైట్స్ సైతం సమతుల్యంలో ఉంటాయి. ఆయుర్వేద ప్రకారం ఆనపకాయ మనకు చలువ చేస్తుంది. ఇది శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. కనుక దీన్ని తింటే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. శరీరంలో ఎల్లప్పుడూ వేడి అధికంగా ఉన్నవారు వీటిని తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఆనపకాయలను తినడం వల్ల ఆయుర్వేద ప్రకారం శరీరంలో ఉండే పిత్త దోషం తొలగిపోతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**
ఆనపకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు మలబద్దకాన్ని తగ్గిస్తుంది. అసిడిటీ సమస్య ఉన్నవారు తరచూ ఆనపకాయలను తింటున్నా లేదా ఈ కాయలకు చెందిన జ్యూస్‌ను రోజూ తాగుతున్నా ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ కాయల్లో ఉండే నీరు వల్ల పొట్టలోని మంట తగ్గిపోతుంది. అలాగే జీర్ణాశయ లోపలి పొర సంరక్షించబడుతుంది. దీంతో అల్సర్లు నయమవుతాయి. అలాగే గ్యాస్ కారణంగా వచ్చే గుండెల్లో మంట సైతం తగ్గుతుంది. ఆనపకాయల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని ద్రవాలను నియంత్రిస్తుంది. సోడియం స్థాయిలు తగ్గేలా చేస్తుంది. దీని వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు.

**కొలెస్ట్రాల్ లెవల్స్‌కు..**
ఆనపకాయల జ్యూస్‌ను రోజూ తాగితే శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయలకు చెందిన జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఫైబర్ అధికంగా లభించి కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్న వారు రోజూ ఈ కాయలకు చెందిన జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఆనపకాయల్లో కోలిన్ అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ప్రశాంతంగా మారుస్తుంది. దీని వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. ఇలా ఆనపకాయలను తరచూ తింటున్నా లేదా వాటి జ్యూస్‌ను రోజూ తాగుతున్నా ఎన్నో లాభాలను పొందవచ్చు.

నినాదం అవని 10

# మైదా పిండితో చేసిన ఆహారాలను అధికంగా తింటున్నారా..? జాగ్రత్త..!



ఈ ఆధునిక యుగంలో చాలా మంది ఇంట్లో తయారు చేసిన ఆహారాల కన్నా బయట ఫుడ్స్‌నే ఎక్కువగా తింటున్నారు. అయితే అక్కడి వరకు బాగానే ఉన్నా చాలా మంది జంక్ ఫుడ్‌ను తింటున్నారు. జంక్ ఫుడ్‌కు అలవాటు పడిన ప్రజలు ఆ ఫుడ్స్‌ను తినకుండా ఉండలేకపోతున్నారు. గతంలో జంక్ ఫుడ్‌ను చాలా తక్కువగా తినేవారు. కానీ ప్రస్తుతం సోషల్ మీడియా పుణ్యమా అని ఫుడ్ రీల్స్‌ను చూసి చాలా మంది జంక్ ఫుడ్ ఎక్కడ లభిస్తుందో తెలుసుకుని మరీ తింటున్నారు. అయితే ఈ రకమైన ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యానికి తీవ్రమైన హాని చేస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం మంచిది కాదని వారు సూచిస్తున్నారు. బయట మనం తినే అధిక శాతం ఆహారాల్లో చాలా వరకు మైదా కలుస్తుందని, ఇది మన ఆరోగ్యానికి ఎంతో కీడు చేస్తుందని అంటున్నారు. మైదా పిండి కలిసిన ఆహారాలను తినడం వల్ల అనేక వ్యాధులు వస్తాయని వారు హెచ్చరిస్తున్నారు.

**అనేక ఆహారాల తయారీకి..**
మైదా పిండి మనకు చాప కింద నీరులా అనేక రోగాలను కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. మైదా పిండితో తయారు చేసిన వంటకాలు రుచిగానే ఉంటాయి. కానీ వాటిని తరచూ తినడం మంచిది కాదని వారు చెబుతున్నారు. ప్రస్తుతం చాలా వరకు ప్రాసెస్ చేయబడిన ఆహారాలతోపాటు బయట లభించే అనేక రకాల ఆహారాల్లో మైదా పిండిని అధికంగా ఉపయోగిస్తున్నారు. మైదా పిండి అంటే రీఫైన్ చేయబడిన పిండి అని అర్థం. ఇందులో ఎలాంటి పోషకాలు ఉండవు. ఈ పిండిని ఎక్కువగా రోటీలు, పూరీ, చపాతీ, బేకరీ ఐటమ్స్ వంటి ఆహారాల్లో ఉపయోగిస్తున్నారు. అందుకనే ఈ ఆహారాలు టేస్టీగా ఉంటాయి. కానీ పోషక విలువలు అసలు ఉండవు. కనుక అలాంటి ఆహారాలను తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మైదా పిండి తెల్లగా ఉంటుంది. ఎందుకంటే గోధుమ పిండిని బాగా ప్రాసెస్ చేసి రీఫైన్ చేసి దాన్ని తయారు చేస్తారు. కనుకనే మైదా పిండి తెల్లగా వస్తుంది.

**గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ..**
ఇక మైదా పిండి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా అధికంగా ఉంటుంది. ఇది ఏకంగా 71 వరకు ఉంటుంది. అంటే ఈ పిండితో తయారు చేసిన ఆహారాలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయన్నమాట. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఏమాత్రం మంచిది కాదు. ఇక ఆరోగ్యవంతమైన వారు కూడా మైదా పిండితో తయారు చేసిన ఆహారాలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు దీర్ఘకాలం పాటు అధికంగా ఉంటాయి. కనుక దీర్ఘకాలంలో ఈ పిండి డయాబెటిస్ వచ్చేలా చేస్తుంది. అలాగే మైదా పిండిని తినడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరుతుంది. దీని వల్ల అధికంగా బరువు పెరుగుతారు. ఇక ఈ పిండిని అధికంగా తింటే క్యాన్సర్‌కు కారణం అవుతుందని కూడా హెచ్చరిస్తున్నారు.


**ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు..**
మైదా పిండిని రుమాలీ రోటీ, నాన్, కేకులు, రొట్టెలు, కాల్చిన ఆహారాలు, బిస్కెట్లు, స్నాక్స్, పాస్తా, నూడుల్స్, సమోసాలు వంటి ఆహారాల్లో ఉపయోగిస్తారు. ఇలా చెప్పుకుంటూ పోతే మైదా పిండి కలిసే ఆహారాల జాబితా చాంతాడంత అవుతుంది. కనుక మీరు ఆహారాలను ఎక్కువగా బయట తింటుంటే మైదా లేని వాటిని తినడం మంచిది. లేదంటే అనారోగ్యాలను కొని తెచ్చుకున్నట్లు అవుతుంది. హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, రహదారుల పక్కన చిరు వ్యాపారులు, బేకరీల్లో తయారు చేసే ఆహారాల్లో మైదా పిండిని అధికంగా ఉపయోగిస్తున్నారు. కనుక ఇలాంటి చోట్ల ఆహారాలను మీరు తింటుంటే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది తెల్లని విషంగా మారిందని, తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలగజేస్తుందని అంటున్నారు. మైదా పిండి కలిసిన ఫుడ్స్‌ను తినడం వల్ల శరీరంలో కొవ్వు నిల్వలు పెరిగిపోతాయి. దీని వల్ల మెటబాలిజం మందగిస్తుంది. అధికంగా బరువు పెరుగుతారు. ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణం అవుతుంది. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్, ఆర్థరైటిస్ వంటి వ్యాధులు వస్తాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా పెరుగుతాయి. ఇలా మైదా పిండి అన్ని రకాలుగా మనకు కీడు చేస్తుంది, కనుక దీన్ని ఎట్టి పరిస్థితిలోనూ తీసుకోకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ఈ లక్షణాలు మీలో కనిపిస్తున్నాయా..?

## అయితే మీరు ఉప్పును అధికంగా తింటున్నట్లే..!

మనం నిత్యం అనేక రకాల వంటల్లో ఉప్పును వేస్తుంటాం. ఉప్పు వేయకుండా ఏ వంటకమూ పూర్తి కాదు. ప్రతి వంటకంలోనూ ఉప్పు కచ్చితంగా ఉండాల్సిందే. ఉప్పు వల్ల కూరలకు రుచి వస్తుంది. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మంది ప్రజలు రోజూ కావల్సిన దాని కన్నా అధిక మొత్తంలో ఉప్పును తింటున్నారని తేలింది. రోజుకు మనకు 5 గ్రాముల ఉప్పు సరిపోతుంది. కానీ చాలా మంది 8 నుంచి 10 గ్రాముల వరకు ఉప్పును తింటున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఉప్పును అధికంగా తినడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయి. ఉప్పు అనేక వ్యాధులకు కారణం అవుతుంది. అయితే చాలా మందికి తాము ఉప్పును అధికంగా తింటున్నామని తెలియదు. కానీ ఉప్పును అధికంగా తింటుంటే శరీరం మనకు పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది. వాటిని గమనించడం ద్వారా మన శరీరంలో ఉప్పు అధికంగా ఉందని సులభంగా గుర్తించవచ్చు. దీంతో ఉప్పును తక్కువగా తింటూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవకాశం ఉంటుంది.

**సోడియం స్థాయిలు పెరిగి..**
శరీరంలో ఉప్పు అధికంగా ఉంటే సోడియం స్థాయిలు పెరుగుతాయి. ఈ క్రమంలో ఆ సోడియంను బయటకు పంపించేందుకు కిడ్నీలు తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. సోడియంను బయటకు పంపించాలంటే నీరు అధికంగా అవసరం అవుతుంది. అందువల్ల శరీరం మనకు ఎక్కువగా నీళ్లను తాగాలని దాహం రూపంలో తెలియజేస్తుంది. ఈ క్రమంలోనే సోడియం లెవల్స్ అధికంగా ఉన్నవారికి తరచూ దాహం అవుతుంది. ఎన్ని నీళ్లను తాగినా కూడా



దాహం ఇంకా తీరదు. షుగర్ లేని వారికి తరచూ ఇలా దాహంగా ఉంటే వారు నీళ్లను తక్కువగా తాగుతున్నారని లేదా ఉప్పును ఎక్కువగా తింటున్నారని అర్థం చేసుకోవాలి. ఒకవేళ ఉప్పును గనక అధికంగా తింటుంటే దాన్ని తినడం తగ్గించాలి. దీంతో అతి దాహం సమస్య సులభంగా తగ్గుతుంది. ఇక ఉప్పును అధికంగా తినేవారి శరీరంలో సోడియం అధికంగా ఉంటుంది కనుక శరీరం తరచూ వాపులకు గురవుతుంది. ఈ లక్షణం కనిపిస్తున్నా కూడా ఉప్పును అధికంగా తింటున్నారేమో చెక్ చేసుకోవాలి.

**తలనొప్పి, మూత్ర విసర్జన..**
ఉప్పును అధికంగా తింటే శరీరంలోని ద్రవాలు త్వరగా బయటకు వెళ్లిపోతాయి. దీంతో శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. ఫలితంగా తలనొప్పి వస్తుంది. తరచూ తలనొప్పి వస్తుంటే మీరు ఉప్పును అధికంగా తింటున్నారేమో తెలుసుకోవాలి. దీని వల్ల తలనొప్పి నుంచి కూడా సులభంగా బయట పడవచ్చు. ఇక శరీరంలో ఉప్పు అధికంగా ఉంటే సోడియం స్థాయిలు పెరిగి దాని ప్రభావం ఎముకలపై పడుతుంది. దీంతో ఎముకలు బలహీనంగా మారుతాయి. ఎముకలు తరచూ నొప్పిగా ఉంటాయి. చిన్న దెబ్బ తగిలినా కూడా విపరీతమైన నొప్పిగా ఉంటుంది. ఈ నొప్పి ఒక పట్టాన తగ్గదు. అలాగే ఉప్పును అధికంగా తింటే శరీరంలోని ద్రవాలు అధికంగా బయటకు వెళ్లే క్రమంతో తరచూ మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట ఇలా ఎక్కువగా జరుగుతుంది. మీకు షుగర్ లేకపోయినా తరచూ మూత్ర విసర్జన చేయాల్సిన అవసరం వస్తుందంటే మీరు ఉప్పును అధికంగా తింటున్నారేమో చెక్ చేసుకోండి.

**బీపీ..**
ఉప్పును అధికంగా తింటే శరీరంలో సోడియం స్థాయిలు పెరిగి రక్త నాళాల గోడలపై ఒత్తిడి పడుతుంది. దీంతో రక్త సరఫరాకు ఆటంకం కలుగుతుంది. ఫలితంగా బీపీ పెరుగుతుంది. మీకు బీపీ ఉన్నట్లుండి సడెన్‌గా పెరిగి అది అలాగే కొనసాగుతూ ఉంటే మీరు ఉప్పును ఎక్కువగా తింటున్నారేమో పరిశీలించండి. ఉప్పును తక్కువగా తీసుకోండి. లేదా కొన్ని రోజులు మానేయండి. దీంతో బీపీని ఆరంభంలోనే తగ్గించుకోవచ్చు. దీని వల్ల జీవితాంతం మందులను వాడాల్సిన అవసరం ఉండదు. ఇలా పలు లక్షణాలను గమనించడం ద్వారా మీరు ఉప్పును అధికంగా తింటున్నారో లేదో సులభంగా తెలిసిపోతుంది. దీని వల్ల తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని రక్షించుకునేందుకు అవకాశం ఉంటుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు. కొత్త వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి. 11 ఏసీ 3 టైర్, 4 ఏసీ 2 టైర్, ఒకటి ఏసీ ఫస్ట్ క్లాస్ ఉంటాయి. ఇంటిగ్రేటెడ్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్, విజువల్ డిస్‌ప్లే, కెమెరాలు, మాడ్యులర్ కిచెన్, నైట్ లైటింగ్ వంటి అత్యాధునిక కెమెరాలతో స్లీపర్ రైళ్లు త్వరలో పరుగులు తీయనున్నాయి. ఇక బయో వాక్యూమ్ టాయిలెట్లు, బేబీ కేర్, హాట్ వాటర్ షవర్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. ఇక రీడింగ్ లైట్స్, పవర్ ఛార్జింగ్ పాయింట్లు, ఆటోమేటిక్ డోరింగ్ సిస్టం, ఎమర్జెన్సీ కమ్యూనికేషన్, ప్రతీ కోచ్‌లో సీసీటీవీ కెమెరా, రిజనరేటివ్ బ్రేకింగ్ సిస్టం వంటివి ఉండనున్నాయి.

# ఇక ట్యూబ్‌లెస్ టైర్లకు స్వస్తి..

## గాలిలేని టైర్లు రానున్నాయ్.. వీటి ధర ఎంతో తెలుసా?

ఆటోమొబైల్ ప్రపంచంలో ఎయిర్‌లెస్ టైర్లను ఒక ప్రధాన సాంకేతిక విప్లవంగా పరిగణిస్తారు. అవి పంక్చర్-రహితం. నిర్వహణ-రహితం. అలాగేచాలా మన్నికైనవి. అయితే ధర, రైడ్ నాణ్యత ప్రస్తుతం అతిపెద్ద సవాళ్లు. ఈ సాంకేతికత మరింత సాధారణం అవుతున్న కొద్దీ ధరలు తగ్గుతాయి.. భారతీయ ఆటో మార్కెట్ వేగంగా మారుతోంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు ట్యూబ్‌లెస్ టైర్లు సాధారణంగా ఉండేవి. కానీ తరువాత ట్యూబ్‌లెస్ టైర్లు అందుబాటులోకి వచ్చాయి. భద్రత, సౌలభ్యం రెండింటినీ పెంచాయి. అయితే ఎయిర్‌లెస్ టైర్లు ఇప్పుడు మార్కెట్లో హాట్ టాపిక్‌గా మారాయి. టైర్ టెక్నాలజీలో తదుపరి పెద్ద మార్పుగా వీటిని పరిగణిస్తారు. ఎయిర్‌లెస్ టైర్లు అంటే ఏమిటి? అవి ఎలా పనిచేస్తాయి?, వాటి ప్రయోజనాలు, అప్రయోజనాలు గురించి తెలుసుకుందాం. అలాగే ట్యూబ్‌లెస్ టైర్ల కంటే ఎలా భిన్నంగా ఉంటాయో కూడా తెలుసుకుందాం.

**గాలిలేని టైర్లు అంటే ఏమిటి?**
గాలిలేని టైర్ల అత్యంత ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే వాటికి గాలి అవసరం లేదు. దీని అర్థం గాలిని నింపాల్సిన అవసరం లేదని. పంక్చర్ల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. టైర్ పగిలిపోతుందనే భయం లేదు. గాలికి బదులుగా ఈ టైర్లలో బలమైన రబ్బరు చువ్వలు, బెల్టులు అమర్చబడి ఉంటాయి. ఇవి టైర్‌కు దాని ఆకారం, బలాన్ని ఇస్తాయి. ఇది రాళ్ళు, గాజు లేదా మేకులు



వంటి వస్తువులను సులభంగా దాటడానికి వీలు కల్పిస్తుంది. దెబ్బతినే అవకాశం చాలా తక్కువ.

**భారతదేశంలో అత్యంత రద్దీగా ఉండే 10 రైల్వే స్టేషన్లు ఇవే!**

వాటి డిజైన్ కూడా చాలా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉంటుంది. ఎందుకంటే వాటి లోపలి భాగం బయటి నుండి కనిపిస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా అవి పూర్తిగా నిర్వహణ లేనివి. గాలిని తనిఖీ చేయాల్సిన అవసరం లేదు లేదా తరచుగా మరమ్మతులు చేయాల్సిన అవసరం లేదు. ఇది వాటిని లాంగ్ డ్రైవ్‌లు, కఠినమైన రోడ్లకు అనువైనదిగా చేస్తుంది. ఇది కూడా చదవండి: దుబాయ్‌లో కూలిపోయిన భారత్ తేజస్ ఫైటర్ జెట్ ధర ఎంతో తెలుసా? దానికి బీమా ఉంటుందా?

**భారతదేశంలో ఎయిర్‌లెస్ టైర్ల ధర:**
ప్రస్తుతం గాలిలేని టైర్ల ధర చాలా ఎక్కువగా ఉంది. గాలిలేని టైర్ల ధర 10,000 నుండి 20,000 రూపాయల మధ్య ఉంటుందని, ప్రామాణిక ట్యూబ్‌లెస్ టైర్ల ధర 1,500 నుండి 7,000 రూపాయల మధ్య మాత్రమే ఉంటుందని నివేదికలు సూచిస్తున్నాయి. దీని అర్థం గాలిలేని టైర్లు ప్రస్తుతం ట్యూబ్‌లెస్ టైర్ల కంటే చాలా రెట్లు ఎక్కువ ఖరీదైనవి. అయితే, డిమాండ్ పెరిగేకొద్దీ ధరలు తగ్గుతాయని భావిస్తున్నారు.

**గాలిలేని టైర్లు ఎలా పని చేస్తాయి?**
గాలిలేని టైర్లు రోడ్డుపై ఉన్న ఏదైనా గుంత లేదా పదునైన వస్తువుకు తగిలినా దాని అకారానికి అనుగుణంగా వాటి స్పోక్‌లను వంచుతాయి. వాటిలో గాలి లేనందున అవి పగిలిపోవు లేదా పంక్చర్ కావు. ఈ సాంకేతికత వాటిని పూర్తిగా పంక్చర్-ప్రూఫ్‌గా చేస్తుంది.

**ఈ టైర్ భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉందా?**
ఆటోమొబైల్ ప్రపంచంలో ఎయిర్‌లెస్ టైర్లను ఒక ప్రధాన సాంకేతిక విప్లవంగా పరిగణిస్తారు. అవి పంక్చర్-రహితం. నిర్వహణ-రహితం. అలాగేచాలా మన్నికైనవి. అయితే ధర, రైడ్ నాణ్యత ప్రస్తుతం అతిపెద్ద సవాళ్లు. ఈ సాంకేతికత మరింత సాధారణం అవుతున్న కొద్దీ ధరలు తగ్గుతాయి. రైడ్ నాణ్యత మెరుగుపడుతుంది. ప్రస్తుతం ఎయిర్‌లెస్ టైర్లు భవిష్యత్తులో భారతీయ రోడ్లపై వాహనాలను సురక్షితంగా, మరింత సౌకర్యవంతంగా చేయగలవని స్పష్టమైంది.

నినాదం మార్కెట్

# మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు..

## హైదరాబాద్‌లో తులం ఎంతుందంటే.



బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నాయి.. ఇటీవల కాలంలో ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత తగ్గాయి.. అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుతుండటంతో.. ఇటీవల దేశీయంగా తగ్గాయి.. ఈ క్రమంలోనే, గోల్డ్ ధరలు మళ్లీ పెరుగుతుండటంతో పసిడి ప్రియులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా.. మళ్లీ బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల బంగారంపై రూ.1,860 పెరిగింది. వెండి కిలోపై రూ.3వేలు పెరిగింది. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. శనివారం (నవంబర్ 22 2025) ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.1,860 మేర ధర పెరిగి.. రూ.1,25,840 గా ఉంది. 2 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములపై రూ.1,700 మేర ధర పెరిగి.. రూ.1,15,350 గా ఉంది. వెండి కిలోపై రూ.3వేల మేర ధర పెరిగి.. రూ.1,64,000 లుగా ఉంది.

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..**
హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,840 ఉండగా.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,15,350 ఉంది.. కిలో వెండి ధర రూ.1,72,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,840, 22 క్యారెట్ల ధర రూ.1,15,350 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,72,000 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,990, 22 క్యారెట్ల ధర రూ.1,15,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,64,000 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,840, 22 క్యారెట్ల ధర రూ.1,15,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,64,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,26,880 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,16,300 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,72,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్నిఉంటాయి.

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..?

## లాభ, నష్టాలు ఇవే..

క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం. ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని




పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.

**సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం**
బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషసన్ రేషియా పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియా 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

**నష్టాలు ఇవే**
బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

### భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
# చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, నవంబరు 22 (నినాదం) : ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిహామీ ఇచ్చారు.ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో అలాగే మరియు ఏపీఐఐసీ కాలనీ లో 34 లక్ష రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డీజీఎం సతీష్ , ఏఈ అలేఖ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైష్ణవిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




కూకట్ పల్లి, నవంబర్ 22 (నినాదం) : జగద్గిరి గుట్టలోని వైష్ణవి టెక్నా పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రి లు సం యుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషా లు ముఖ్యఅతిథిలు గా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజ మాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజలో ఎమ్మెల్యే



అల్వాల్, నవంబర్ 22 (నినాదం) : మచ్చ బొల్లారం డివిజన్లోని సూర్య నగర్ కాలనీ కి చెందిన శ్రీ సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఎమ్మెల్యే మ రాజశేఖర్ రెడ్డి అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తుల భక్తి, నియమాచారాలు, సేవాభావాన్ని ప్రశంసించారు. స్థానిక భక్తులతో కలిసి పాల్గొని అందరికీఅభివందనం తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొని ఈ మహోత్సవాన్ని భక్తి పూర్వకంగా నిర్వహించారు.బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, శరణగిరి, పవన్, రేవంత్ రెడ్డి తదితరులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఎమ్మెల్యే గారి సమక్షంలో పాల్గొన్న భక్తులు, ఆయన చూపిన ఆదరణకు, సమయాన్ని కేటాయించి భక్తులతో కలిసి పూజ చేయడంలో చూపిన వినయానికి ధన్యవాదాలు తెలియజేశారు.

### నాగారం హైస్కూల్లో ఉపాధ్యాయులకు
# గౌరవ వేతనం అందజేత



**మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి**

కీసర, నవంబర్ 22, (నినాదం) : కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్లకు గత 11 సంవత్సరాలుగా ఇద్దరు ఉపాధ్యాయులకు నెలకు 13000 రూపాయలు నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి, పాల్గొనడం జరిగింది. పరిపాలన దినోత్సవం కార్యక్రమంకు హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రాములు, పిటి పాండురంగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ధర్నా



అల్వాల్, నవంబర్ 22 (నినాదం): ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర పిలుపు మేరకు అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించామని ఏఐటియుసి మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్రన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ,గతంలో పూర్వీకులు పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే నిలబెట్టుకోవాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 108 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు , జిహెచ్ఎంసి అన్నిటిలో 26 వ తారీకున రాష్ట్ర సిడిఎంఏ దగ్గర ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ , జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహేందర్, హరినాథ్,శేఖర్,శ్రీనివాస్, వెంకటేష్,తిరుపతి,విష్ణు వర్ధన్ రెడ్డి, నరసింహ మరియు పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## 6.95 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ నవంబర్ 22 ( నినాదం): శంషాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రూ. 5 కోట్ల తో హాస్పిటల్ భవనానికి 1.95 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది అన్నారు. చుట్టుపక్కల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. "ప్రజల ఆరోగ్యం మా ప్రభుత్వా నికి అత్యంత ప్రధానం. ఈ హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే, చిన్న చిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ప్రజలకు తప్పుతుందన్నారు. .ఎయిర్పోర్ట్ కాలనీ కొత్వాల్ గూడ బీటీ రోడ్డు రహదారి ప్రజల రాకపోకలను సులభతరం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్, మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నవజ్యోతి హైస్కూల్లో ఘనంగా (ఆలూమ్ని మీట్) పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**విద్యార్థులు విషయపరిజ్ఞానాన్ని మార్పిడి ద్వారా ఇతరులతో పంచుకోవాలి**

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**





కుత్బుల్లాపూర్, నవంబర్ 22 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 128 – చింతల్ డివిజన్ ఐడిపిఎల్ చౌరస్తాలోని నవజ్యోతి హై స్కూల్ లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల (1985–2015) సమ్మేళనంలో భాగంగా నిర్వ హించిన ఆలుమ్ని మీట్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో, పూర్వ విద్యార్థులు పాఠశాలల ఉపాధ్యాయులు, వారికి ఉన్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.పూర్వ విద్యార్థులు వారి, వారి రంగాలలో గల విషయ పరిజ్ఞానాన్ని మార్పిడి ద్వారా ఇతరులతో పంచుకొని అభివృద్ధి చెందినపుడే చదువు చెప్పిన పాఠశాలకు, పుట్టిన ఊరికి మంచి పేరు గండించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఇందిరా మలిరెడ్డి, పాఠశాల వ్యవస్థాపకులు రవీందర్ రెడ్డి బొమ్మారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి మలిరెడ్డి, ప్రిన్సిపాల్ రూపాంజలి బొమ్మా రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ రామిరెడ్డి, శ్రేయోభిలాషి శాస్త్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బంటి, బాలు నేత, ఇర్ఫాన్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి
## 10వేలు ఆర్థిక సహాయం అందజేత





కుత్బుల్లాపూర్, నవంబర్ 22 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ పి పి నగర్ కు చెందిన చామకూర అశోక్ రెడ్డి భార్య సుజాత మూడు రోజుల నుంచి మల్లారెడ్డి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఆమెకు శరీరంలో రక్తం తక్కువ కావడం తో ఐసీయూ లో న్నారు. సుజాత ఆరోగ్య పరిస్థితి సీరియ స్ గా మారడంతో కె హెచ్ ఆర్ సేవ సమితి ఆధ్వర్యంలో పల్లి నరేష్ కుమార్ రెడ్డి 10వేల రూపాయలను ఎండో స్కోప్, ఇతర వైద్య ఖర్చులు, టాబ్లెట్ల కోసం ఆర్థిక సహా యాన్ని అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి ప్రకటనలో తెలిపారు.

### సీసీ రోడ్డు పనులను
### పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, నవంబరు 22 (నినాదం) : చర్లపల్లి డివిజన్ మీనాక్షి నగర్లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తయ్యేలా అధికారులు, కాంట్రాక్టర్లకు తగు సూచనలు చేశారు. ప్రాంతంలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానికులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా రోడ్డును దృఢంగా నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సురేష్ గుప్తా, గోపాల్ యాదవ్, నర్సింగ్ రావు, ప్రకాష్ రెడ్డి, బాల్ నర్సింహ, ప్రాబ్జన్ రెడ్డి, మురళి, శ్రీనివాసరెడ్డి, గోపాల్, శ్రీను, డేవిడ్, రాజు, భాను నేత, రాజు, జ్యోతి, రామ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞానమనే ఒక ఖనిబి వెలికితీయడం సైన్స్ ఫెయిర్ పని

**ఆర్చిడ్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్ ప్రదర్శన**

**విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి**

**స్కూల్ కరెస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ కవిత**





జవహర్నగర్, నవంబర్ 22 (నినాదం) : విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆర్చిడ్ స్కూల్ కరెస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ కవిత అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో శనివారం ఆర్చిడ్ కాన్సెప్ట్ స్కూల్లో విద్య, విజ్ఞాన (సైన్స్ పెయిర్) ప్రదర్శన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఫెయిర్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు రోజువారీ జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత, దాని ఉపయోగాలు పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు, పలు రకాల ప్రాజెక్ట్ లను సొంతంగా తయారు చేసి, ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, పలువురు తిలకించి వారిని అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు ఆది మానవుల పరిణామం, రామాయణం, మహా భారతం, లో ఉన్న అంశాలపై నీతి బోధన పలువురిని ఆకట్టుకున్నాయి. సూర్యరశ్మి ద్వారా విద్యుత్తు ఉత్పత్తి, నీటి చక్రం ద్వారా ఉచిత శక్తి వినియోగం, సోలార్ స్మార్ట్ సిటీ, రెయిన్ సెన్సార్, వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్, వేస్ట్ మేనేజ్మెంట్, సోలార్ సిస్టమ్, స్క్రాచ్ సాఫ్ట్వేర్, పైథాన్, సోలార్ పవర్ ఇరిగేషన్ సిస్టమ్, వేదిక్ మ్యాథ్స్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భావితర శాస్త్రవే త్తలుగా నమూనాలను తయారు చేసి పలువురిని ఆలోచింపజేశారు. సైన్స్, గణితం, ఆంగ్లము, తెలుగు, హిందీ తదితర సబ్జెక్టులకు సంబం ధించి సుమారు 100 ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అధ్యంతం విజ్ఞాన భరితంగా కొనసాగింది.

# శాంతి భద్రతలే తొలి ప్రాధాన్యం

**జిల్లా నూతన ఎస్పీ శస్నేహ మెహ్రా ఐపిఎస్**



వికారాబాద్, నవంబర్ 22(నినాదం): హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన స్నేహ మెహ్రా ఐపిఎస్ బదిలీపై వచ్చిన ఆమె శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమెకు సీనియర్ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చార్జ్ తీసుకున్న సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితులను, గత చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తామని, అందుకు అనుగుణంగానే పోలీసు విధానాలలో పోలిసింగ్ లో అవసరమైన మార్పులు తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. నేర నియంత్రణ క్రైమ్ కంట్రోల్ తన ప్రధాన లక్ష్యమని, జిల్లాలో నేరాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని, తద్వారా ప్రజలు మరింత ప్రశాంతంగా, భద్రతగా ఉండే వాతావరణాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు, ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మహిళలు, పిల్లల భద్రతకు, రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, సిబ్బంది సంక్షేమానికి కూడా తగిన చర్యలు తీసుకుంటూ, జిల్లా పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేస్తానని ఆమె అన్నారు.

# సీఎం రాకతో భారీ ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



కొడంగల్, నవంబర్ 22(నినాదం):ఈనెల 24 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్ కి రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి ఏర్పాట్ల ను పరిశీలించారు. శనివారం కొడంగల్ నియోజకవర్గం ఎన్కే పల్లి గ్రామ శివారు నందు అక్షయ పాత్ర భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా, రెండు అంబులెన్సు లు, వైద్య సౌకర్యాలు అన్నింటిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. శానిటేషన్, బారికేడ్స్,మొబైల్ టాయిలెట్స్, త్రాగునీరు, స్టేజి ఏర్పాట్లు, వి ఐ పి పార్కింగ్ పూర్తి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.ముందు జాగ్రత్త గా ఫైర్ ఇంజన్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఆర్ అండ్ బి, ఎలక్ట్రిసిటీ రవి కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ ,తహసిల్దార్ రాంబాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయిలో మూడో స్థానం
## కైవశం చేసుకున్న నారాయణ విద్యార్థిని




అల్వాల్, నవంబర్ 22 (నినాదం) : అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్ పరిధి కొంపల్లి రోడ్డులో ఉన్న నారాయణ హైస్కూల్ విద్యార్థిని లలిత చౌదరి మూడవ స్థానంలో దక్కించుకుంది, ఈ సందర్భంలో సర్టిఫికెట్ తో పాటు 7500 రూపాయల చెక్కును అందజేశా రు, విద్యార్థులకు చదువుతో పాటు సృజనాత్మక ఊహలను ఉపయోగిస్తూ అందమైన చిత్రలేఖనం ఛాయాగ్రహణం వంటి వివిధ భౌతిక ప్రదర్శనలను వ్యక్తపరిస్తుందని, ఎ.జి. ఎం పురుషోత్తంరెడ్డి, ప్రిన్సిపాల్ జాస్మిన్ మాథ్యూస్ తెలుపుతూ విద్యార్థిని లలిత చౌదరి ను అభినందించారు.

## సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ది ప్రత్యేక పాత్ర



మహేశ్వరం, నవంబర్ 22 (నినాదం) : సామాజిక సేవలో లైన్స్ క్లబ్బది ప్రత్యేక పాత్ర అని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు, తహసిల్దార్ ఉమా, ఎస్సై వీరబాబులు అన్నారు. శనివారం చారకొండ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లైన్స్ క్లబ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించడంతోపాటు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. శిబిరంలో 265మందికి ఉచితంగా డయాబెటిక్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్ల పల్లి శ్రీధర్, జోన్ చైర్మ న్ జూలూరి లింగయ్య, చార్టర్ ప్రెసిడెంట్ కల్మచర్ల రమేష్, ప్రచార కార్యదర్శి గణేష్, మేకల శ్రీనివాస్, గందె రవి, క్యాంపు చైర్మన్ వాడకట్టు సంపత్ కుమార్. నిర్వాహకులు శ్యాంసుందర్, రాముని రామనాథం మాజీ జెడ్పిటిసి వెంకట్ గౌడ్, మాజీ ఎంపిటిసి బలరాం, గజ్జె యాదయ్య, మండల ఆర్య సంఘ అధ్యక్షుడు రాచమల్ల చంద్రశేఖర్, లక్ష్మణ్, జెసిబి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు.

## గ్లోబల్ సమ్మిట్కు ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్



రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 22 (నినాదం) : డిసెంబర్ 8, 9వ తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం వైల్కుంట తాండలో డిసెంబర్ 8 మరియు 9వ తేదీలలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను, హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లుకు తావ్వివకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విధులని బాధ్యతో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఏసీపీ కె.వి.రాజు, తహశీల్దార్ గోపాల్, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి నామస్మరణతో దత్తాపీఠం



చేవెళ్ల నవంబర్ 22 (నినాదం): చేవెళ్ల మున్సిపల్ పరిధి దామరగిద్ద వార్డులోని దత్తపీఠం క్షేత్రంలో శనివారం.చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మిట్ట వెంకట్ రంగారెడ్డి ఆధ్వర్యంలో పాండు గురు స్వామి కరకమలములచే అయ్యప్ప మహపడి పూజ కన్నుల పండువగా జరిగింది. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో దత్తాపీఠ క్షేత్రం మార్మోగింది. గణపతి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి 18 పడి మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజశేఖర్ భజన బృందంచే భక్తి గీతాలు ఆలపించారు. అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహా పడిపూజ జరిపి పడిని కాల్చారు. అనంతరం భక్తులు, స్వాములకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, యువ నాయకులు డాక్టర్. మల్గారి వైభవ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, చేవెళ్ల అయ్యప్ప సన్నిధాన స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## టీయూడబ్ల్యూజేఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

## ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని కోరిన జర్నలిస్టులు



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబరు 22 (నినాదం):** దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని శనివారం టీయూడబ్లుజేఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడాకుల భిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదొడుకుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలని, జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

### ఇండ్ల స్థలాలు కేటాయించాలి..

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న అనేక మంది జర్నలిస్టులకు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జర్నలిస్టులకు అనుకూలంగా కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు.

### అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి..

కొత్త అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికి కొత్త అక్రిడిటేషన్ కార్డులివ్వాలివ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. దీంతో పాటు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. పలు సంఘటనల్లో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తేవాలని కోరారు.

### మహిళా జర్నలిస్టులను ప్రోత్సహించాలి..

జర్నలిజంలో మహిళలది ప్రత్యేక స్థానమని ఆ జర్నలిస్టులకు పని చేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, ప్రభుత్వం మీడియా సంస్థలు వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు.

### ఎంపానల్‌లో చేర్చాలి..

అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలన్నింటికి అవకాశం కల్పించి వాటిని ఎంపానెల్మెంట్లో చేర్చి వారికి కూడా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని అవకాశాలు కల్పించాలి. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమిటీ, కలెక్టరేట్ ఏవో దురుశెట్టి శ్రీనివాసకు ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట జర్నలిస్టులు, కమిటీ సభ్యులు రమేష్, రాజు, శివ, లింగన్న, పూసల రవి, కోటేష్, క్రాంతికిరణ్, రాజ్ కుమార్, సంపత్ కుమార్,శోభన్ బాబు, ఉన్నారు.



# పంచ పరివర్తన్‌తో సమాజంలో పరివర్తన

## పంచ పరివర్తనతో సమాజంలో మార్పు, చైతన్యం

## ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి

**కరీంనగర్, నవంబర్ 22(నినాదం):** శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ విషయాలు సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఎంతగానో దోదపడతాయని , పంచ పరివర్తన్ తో సమాజంలో మార్పు , చైతన్యం పరివర్తన వస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని పలు దేవాలయాల వద్ద స్వయం సేవకులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు ముందుగా పూజలు నిర్వహించి , గృహ సంపర్క్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీఏ నిరంజనా చారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి లు మాట్లాడుతూ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి పూర్తిచేసుకుని, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సమాజంలో పెరిగిందన్నారు. ఆ దిశలోనే ఆర్ఎస్ఎస్ ప్రతి ఇంటికి చేరుకోవడానికి గృహ సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నేటి నుండి నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులు గడప గడపకు వెళ్లి పంచ పరివర్తన్ విషయాలు సామాజిక సమరత, కుటుంబ ప్రబోధన్ , పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి , సాంప్రదాయాలు, పౌర నియమాలు అనే ఐదు విషయాలు, ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేస్తారన్నారు.సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి కి సమాజంలోని అన్ని వర్గాలు తోడ్పాటు అందించి నప్పుడే దేశం ఉన్నత స్థితికి చేరుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు

# మృతిచెందిన కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం

**జమ్మికుంట, నవంబర్ 22 (నినాదం):** జమ్మికుంట మండలం నాగంపేట గ్రామంలో ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సోమల్ల హరీష్ కుటుంబాన్ని పదవ తరగతి విద్యార్థు లు పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక చేయూత ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రుడు పల్లెర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పదో తరగతి బ్యాచ్ మిత్రులు సహకారంతో స్థానికంగా ఉన్నటువం టి విద్యార్థి నాయకులు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపి, వారి కుటుంబానికి మా వంతు సహాయంగా రూ. 26,000/-ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి మిత్రులు బొమ్మిదేని అజయ్, కనుమల్ల వెంకటేష్, కుర్రి అభిషేక్, బుర్ర వంశీ,విద్యార్థి నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గట్టు సాయిరాం సందీప్ తదితరులు పాల్గొన్నారు.






## కార్మిక హక్కులను హరించే నాలుగు

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

**జమ్మికుంట, నవంబర్ 22 (నినాదం):** కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడు అమలుకు ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా, పెట్టుబడుదారులకు కార్పోరేట్ కంపెనీలకు మేలు చేసేందుకు కార్మిక చట్టాలను సవరిస్తూ, 29 చట్టాలను సవరించి కార్మికులకు ఉపయోగపడే చట్టంలోని అంశాలను తొలగిస్తూ నాలుగు లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ తీసుకొస్తూ అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని నోటిఫికేషన్ విడుదల చేసిందని, దానిని వెంటనే ఉపసంహరించుకొవాలని, 2025 జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో కోట్లాదిమంది ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొట్లాదిమంది కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కొద్దిమంది పెట్టుబడుదారుల కోసం చట్టాలను సవరించే అమలు చేస్తుందని. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో పెట్టి బీహార్ ఎన్నికలు అయిపోగానే కార్మికులపై భారం మోపే విధంగా నోటిఫికేషన్ విడుదల చేసిందని ఖబర్దార్ నరేంద్ర మోడీ ప్రభుత్వం అంటూ నినాదాలు ఇస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదిస్తూ గాంధీ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రానున్న రోజులలో అన్ని సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున దేశం మొత్తం పోరాటాలకు రూపకల్పన జరుగుతుందని దానిలో భాగంగానే ఇప్పటికైనా ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బైరం సమ్మయ్య, బండ సురేష్, ఇల్లందుల సమ్మయ్య పోచయ్య,చేరాలు, కరుణాకర్, పుల్లూరి రాములు,రావుల ఓదెలు, కార్మికులు, సురేష్,రాకేష్ శంకర్,నరసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యాంను పరిశీలించిన రెవెన్యూ అధికారులు



**జమ్మికుంట, నవంబర్ 22 (నినాదం):** జమ్మికుంట మండలంలోని తనుగుల మానేరు నదిపై ఉన్న చెక్ డ్యామును గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి కూల్చివేశారన్న సమాచారం మేరకు శనివారం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి. గుర్తు తెలియని వ్యక్తులు చెక్ డ్యామ్ ను కూల్చివేశారన్న సమాచారం మేరకు మంథని ఈ ఈ బలరామయ్య డి ఈ కాల్వ శ్రీరాంపూర్ తో పాటు ఓదెల తహసిల్దార్ ధీరజ్ తో పాటు స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ సర్వేయర్ మనోజ్ రావు జమ్మికుంట ఎస్సై సతీష్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఆస్తులను ధ్వంసం చేస్తే సహించేది లేదని చెక్ డాం కూల్చివేతకు కారణమైన వారిని త్వరలోనే గుర్తిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులకు తాత్కాలిక(అడహక్) కమిటీ



**కరీంనగర్, నవంబర్ 22 (నినాదం):** ప్రభుత్వ జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ మహాసభలో చీఫ్ ప్రమోటర్ , ప్రమోటర్లుగా 12 మందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. కానీ వీరు చైర్మన్, డైరెక్టర్లు అని ప్రెస్ ద్వారా , సోషల్ మీడియా ద్వారా పబ్లిసిటీ చేసుకోవడం జరిగినది. ఆ రోజు ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులకు తాత్కాలిక(అడహక్) కమిటీ అని, డిసెంబర్ 2025లో పూర్తిస్థాయి ఎన్నికలు నిర్వహిస్తామని జిల్లా అధికారులు స్పష్టంగా వివరించడం జరిగినది. కానీ దానికి బదులుగా మేము చైర్మన్, డైరెక్టర్ అని అసత్య, తప్పుడు ప్రచారం చేసుకోవడం వలన గ్రామాల అధ్యక్షులంతా అయోమయంలో పడుతున్నారు.ఇట్టి విషయమై జిల్లా అధికారులు స్పష్టమైన వివరణ ప్రెస్ ద్వారా జిల్లా సభ్యులందరికి తెలియపరచవలసిందిగా కోరుచున్నాము. జిల్లా అధ్యక్షులు బండి మల్లయ్య యాదవ్ కోరారు.ఈ కార్యక్రమం లో సందబోయిన ప్రసాద్ యాదవ్, బోయిని పోచమల్లు యాదవ్, శంకర్ యాదవ్, పరశురాముల యాదవ్, నాగరాజు యాదవ్, సహకార సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమే

## విశ్రాంత జీవితం ప్రశాంతంగా ఉండాలి...

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య



**జమ్మికుంట, నవంబర్ 22 (నినాదం):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమే అని ఉద్యోగ విరమణ తర్వాత విశ్రాంతి జీవితం ప్రశాంతమైన వాతావరణం లో కొనసాగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలో గల గీతా మందిర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి నూక సురేష్ పదవి విరమణ అభినందన సభలో మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూక సురేష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులకు విద్యా బోధన చేసి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని భవిష్యత్తులో వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. పదవి విరమణతో పాటు షష్టిపూర్తి జరుపుకున్న సురేష్ సంధ్యారాణి దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దిడ్డి రామ్మోహన్ వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు అయిత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ప్రయోగం

## అధికారుల ప్రశంసలు పొందిన అభేదాభాను



**జమ్మికుంట, నవంబర్ 22 (నినాదం):** జమ్మికుంట పట్టణానికి చెందిన అబేదాబాను ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పట్టణంలో భాను టైలర్స్ అండ్ మగ్గం వర్క్ షాప్ ను నిర్వహిస్తూ పలువురు మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ చిత్రపటాన్ని కంప్యూటర్ ద్వారా చిత్రించి వారికి బహుకరించి గవర్నర్ ప్రశంసలను అందుకున్నారు. శనివారం మరో కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టి మెప్మా లోగో తో పాటు స్త్రీ నిధి లోగోను తయారుచేసి మెప్మా పీడీకి మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా అందించారు. అభేదాబాను చేసిన ప్రయోగాన్ని చూసి వారు ఆమెను ప్రశంసించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న ఆబెదాభాను ను వారు అభినందించారు.

## కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





## తెలంగాణలో నూతన డీసీసీ అధ్యక్షులను ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం

## పలుచోట్ల ఎమ్మెల్యేలకు అధ్యక్ష భాధ్యతలు అప్పగించిన అధిష్టానం

**కరీంనగర్, నవంబర్ 22(నినాదం):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను నియమిస్తున్నట్లు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. అలాగే, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ గా అంజన్ కుమార్ ను అధిష్టానం ఖరారు చేసింది. పలువురు ఆశావాహులు పోటీలో ఉన్నప్పటికీ, అధిష్టానం మేడిపల్లి సత్యం, అంజన్ కుమార్లకు ఈ బాధ్యతలను అప్పగించింది.వీరి నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తి వందేమాతరం






**ధర్మపురి, నవంబర్ 22 (నినాదం):** అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో యావత్ భారతావనికి స్వాతంత్ర్య స్ఫూర్తిని అందించింది వందేమాతర గేయం అని భా.జ.పా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ అన్నారు. బంకించంద్ర ఛటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ధర్మపురి లోని లింబగిరి హైస్కూల్ , విద్యా భారతి పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ నలమాసు వైకుంఠం, గాజు భాస్కర్ మాట్లాడుతూ 1875 వ సంవత్సరం లో బంకిచంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం స్వాతంత్ర ఉద్యమ సమయంలో భారతీయులందరినీ ఏకం చేయటానికి స్ఫూర్తి గా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గేయం ఉద్యమకారులకు మనోధైర్యాన్ని బలాన్ని ఇచ్చిందని, సామాన్యులను సైతం సమరయోధులుగా మార్చిందన్నారు. 1947 లో స్వాతంత్ర్యం సిద్ధించిన రోజున వందేమాతరాన్ని తొలి విజయగీతంగా ఆకాశవాణి ద్వారా వినిపించారని గాజు భాస్కర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటుగా సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టిందని దేశ భక్తి పెంపొందించేందుకు వాడవాడలా ప్రతీ భారతీయుడు గీతాలాపన చేయాలని కోరారు . ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్,వందేమాతరం గీతాలాపన జిల్లా కన్వీనర్ నలుమాస్ వైకుంఠం,పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందస్ సత్య నారాయణ, సీనియర్ నాయకులు స్తంభంకాడి శ్యామ్,తోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేల్పొందుల ప్రణీత్,కార్యదర్శి ఠాగూర్ రాకేష్,కళకోట రాజు,పాత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి పనిచేస్తుంది

## ఇప్పుడు ఉన్న రాజకీయ పార్టీలకు దీటుగా జాగృతి నిర్మాణం

## ఈ రాష్ట్రానికి కవితక్క నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు

## గుంజపడుగు హరిప్రసాద్ జాగృతి జిల్లా అధ్యక్షులు

**కరీంనగర్, నవంబర్ 22(నినాదం):** కరీంనగర్ జిల్లాలో జాగృతి మండలాల వారిగా కమిటీల ఎన్నికలను త్వరలోనే పూర్తి చెయ్యాలని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని జాగృతి కమిటీలు ఎన్నుకోవాలని వారు అన్నారు.శనివారం రోజున జాగృతి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో జాగృతి బలోపేతానికి త్వరలోనే జిల్లాలో అన్ని మండల కమిటీలు పూర్తిచేయాలని ఆయా కమిటీల ఎన్నికల కోసం అన్ని మండలాలకు ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని అన్నారు. మండల ఇంచార్జ్ లు ఉన్న నాయకులు రేపటి నుండి వారికి కేటాయించిన మండలాలకు వెళ్ళి అయా మండలాల్లో ఉన్న జాగృతి పాత, కొత్త నాయకులను కలుపుకొని మండలాల, గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలు పడుతున్న దీర్ఘకాలిక ఇబ్బందులను సమస్యలు తెలుసుకుని జిల్లా జాగృతికి నివేదించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను, కుల సంఘాల నాయకులను, స్వచ్ఛంద సంస్థలలో పనిచేసే నాయకులను, సమాజ హితం కోసం ఆలోచించే మేధావులను, మహిళలను, విద్యార్థులను, యువకులను కలిసి వారి ఆలోచనలను, సూచనలు, సలహాలను తీసుకుని జాగృతి బలోపేతానికి కృషి చెయ్యాలని వారు అన్నారు. మండలంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం పనిచేసి మంచి కమిటీల ఎన్నుకునే బాధ్యతలు కూడ ఇప్పుడు మండల ఇంచార్జ్ లపైన ఉంటుందని అన్నారు.జాగృతి మండల ఇంచార్జ్ వివరాలు చొప్పదండి -రంగరవేణి లక్ష్మణ్,చిగురుమామిడి- మేకల తిరుపతి,తిమ్మాపూర్. గుండేటి తిరుపతి, యాకూబ్.మానకొండూర్- కొత్తూరు రఘు, హుస్సేన్, వంగల విరాచారి,రామడుగు అంకం శివరాణి, సంగీతారెడ్డి,గంగాధర- శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్.గన్నేరువరం గాలిపెల్లి రత్నాకర్, దుర్శేట్టి లక్ష్మణ్,హుజురాబాద్ - బుడిగె పర్వారం గౌడ్ జమ్మికుంట- పెండ్యాల మహేష్ శంకరపట్నం -చంటి శ్రీనివాస్, సైదాపూర్ -రాజ్ కుమార్, సురేందర్ రెడ్డి, ఇల్లందకుంట -ఎండి సల్మా, పోతల రూప, బండ అశోక్.,వీణవంక- కుతాడి శ్రీనివాస్,కరీంనగర్ అపర్ణ, రోజా రెడ్డి, నౌశీన్, కొత్తపల్లి -ఎంఏ రాజీ, పుసాల పవన్. తదితరులను మండల ఇంచార్జ్ లుగా వేయడం జరిగింది.



# సిబిఎస్ఇ సైన్స్ ఛాలెంజ్‌లో పారమిత హెరిటేజ్ విద్యార్థి ప్రతిభ

**కరీంనగర్, నవంబర్ 22(నినాదం):** జాతీయస్థాయి సి.బి.ఎస్.ఇ సైన్స్ ఛాలెంజ్ లో పారమిత హెరిటేజ్ విద్యార్థి ప్రతిభ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి "సైన్స్ ఛాలెంజ్-2025 పోటీలలో భారతదేశ వ్యాప్తంగా 23 వేల కు, పైగా పాఠశాలల నుండి లక్ష యాభై వేల మంది విద్యార్థులు పాల్గొనగా , ఈ పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి అన్నాడి ఆశ్రిత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయి లో 4వ ర్యాంకు సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. సి.బి.ఎస్.ఇ బోర్డు సైన్స్ ఛాలెంజ్-2025 లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకువచ్చిన ఆశ్రిత్ ను, ఈ ఘనత సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం పట్ల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు,వినోదరావు, వియుయం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానో పాధ్యాయులు గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

### మహిళలని కోటీశ్వరులను చేయడమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం





### ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో
### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు నవంబర్ 22 (నినాదం):** మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన, మునుగోడు శాసనసభ్యులు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని, కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు..గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామని లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంది అందుకే ఇప్పుడు ఈ పరిస్థితి దాపురించిందన్నారు.మహిళలకు ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ హరీష్ రావు అంటున్నారని, మాట తప్పడానికి కారణం ఎవరు ఈ రాష్ట్రం అప్పుల పాలవడానికి కారణం ఎవరు మొదట మీరు చెప్పండని ప్రశ్నించారు..రిటైర్మెంట్ అయిన ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మీరు అధికారం లో ఉన్నప్పుడు చేసిన పాపాలకు ఈరోజు మేము అనుభవిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర మొత్తం మీద చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన బిల్లుల అప్పులు 40 వేల కోట్లని, వీళ్ళు చేసిన అప్పులకు ప్రస్తుతం కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేని పరిస్థితి నెలకొందన్నారు..కెసిఆర్ టిఆర్ఎస్ వాళ్ళు చేసిన లూటి, మోసాలు, అవినీతి అధికార దుర్వినియోగం వల్ల ఈరోజు మనం బాధపడుతున్నప్పటికీ మహిళలు ఎవరు అధైర్య పడవద్దన్నారు.. రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని గతంలో ఉన్న ప్రభుత్వమ్ వంద రూపాయల చీరలు ఇచ్చిందని ఇప్పుడు మహిళలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని సంతోషంగా ఉండాలని ఎనిమిది వందల రూపాయల విలువ గల చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. 2014 నుండి బెల్ట్ షాపులు గ్రామాలలో విచ్చలవిడిగా తయారయ్యాయని దానికి కారణం కేసీఆర్ అని అన్నారు. మద్యపాన నిషేధానికి నిన్ను వ్యతిరేకం కాదని, కానీ పొద్దంతా మద్యం తాగే విధానానికి వ్యతిరేకం అని మరోసారి స్పష్టం చేశారు.. ఉదయం నుండి సాయంత్రం వరకు పొద్దంతా పనిచేసుకొని సాయంత్రం పూట కొద్దిగా తాగాలే కానీ విచ్చలవిడిగా తాగొద్దని సూచించారు... ఇంటి యజమాని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, కుటుంబం ఆరోగ్యం ఉన్నప్పుడే చదువు విషయంలో ఉద్యోగ విషయంలో వ్యాపారం విషయంలో రాణిస్తారని అన్నారు... ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం నియంత్రణపై మహిళలు చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో శ్రీదేవి , ఎంపీడీవో యుగంధర్ రెడ్డి , ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్ , మహిళా సంఘాల గ్రూపు లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాల సాధనపై దృష్టిపెట్టాలి

**-కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపా ధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో 10వ తరగతి ఫలితాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు, యుడైస్, ఆధార్, అపార్ జారీ, పాఠశాలల్లో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు, హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, గత సంవత్సరం జిల్లా 93.55 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని మెరుగు పరచడానికి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు ప్రస్తుతం 68.30 శాతం మాత్రమే ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు తక్కువగా ఉంటే విద్యార్థుల హాజరు ఎలా పెరుగుతుందని అని ప్రశ్నించారు. విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు 62 శాతంగా ఉండటంతో, దీన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్లస్టర్ స్థాయి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి, వివరాలను తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. గత నెలలో జరిగిన సమావేశంలో 32 పాఠశాలల్లో జీరో ఎన్‌రోల్మెంట్ ఉందని, ప్రస్తుతం వాటికి అదనంగా 7 పెరిగి 39 అయ్యాయని పేర్కొంటూ, తగ్గాల్సిన సంఖ్య పెరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన 943 పనులకు 634 పనులు పూర్తి అయ్యాయని, సంవత్సరన్నర కాలం గడిచినా ఇంకా ఎందుకు పెండింగ్ ఉన్నాయని సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తెచ్చి నెల రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనంగా ఏఐ లాబ్స్ ఏర్పాటుకు ప్రతి పాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు సంస్కృతి కళల రంగాల్లో రాణించాలి

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 22( నినాదం) :** యువత చదువులోనే, సంస్కృతి ,కళలు, సాహిత్యం ,పెయింటింగ్ రంగాలలో రాణించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో2025- 26 జిల్లా స్థాయి యువజన ఉత్సవా లను శనివారం ఆయన కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. యువతను ఉద్దేశించి జె సి మాట్లాడుతూ నేటి యువత తమ ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. యువత శక్తివంతంగా ఉంటే దేశం శక్తివంతంగా ఉంటుందని, మీ భవిష్యత్తును నిర్ణయించి శక్తి మీలోనే ఉందని, స్వామి వివేకానంద బోధనలు ప్రతి యువతలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని అన్నారు. గమ్యస్థానం చేరుకునే దాకా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మీలో ఉన్న ఉత్తేజం దేశానికి, శక్తికి ప్రతీక కావాలని,యువత చదువులోనే కాకుండా సంస్కృతి ,కళలు, సాహిత్య రంగంలో రాణించాలని, వివేకానందుడు ప్రపంచానికి భారతీయ సంస్కృతి, విలువలు, యువత శక్తిని గుర్తు చేసిన మహానుభావుడు అని అన్నారు.జిల్లా యువజన క్రీడ ల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ ఉపేందర్, ఒకేషనల్ ప్రిన్సిపల్ రాకేంద్ ,నాగార్జున డిగ్రీ ఓపెన్ కళాశాల ప్రిన్సిపల్ బొజ్జ అనిల్ , కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మనీషా సింగ్, బాలు,తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల శాఖ ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నిక




**డోర్నకల్/మరిపెడ నవంబర్ 22(నినాదం న్యూస్):**
మరిపెడలో జరిగిన మండల మహాసభలో 2025-26 టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల మహాసభలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షు లుగా గుగులోతు లింగా నాయక్,ప్రధాన కార్యదర్శిగా చెరుకూరి ప్రభాకర్ రావు, మండల ఉపాధ్యక్షులుగా గుగులోత్ కళ్యాణి మరియు కేళోత్ నెహ్రూ లు, కోశాధికారిగా కొండా యాకయ్య, కార్యదర్శులుగా భూక్యా దేవ్లా, మురళీకృష్ణ, మారెడ్డి, ఐలయ్య, లాల్ చంద్, నాగార్జున, ఉప్పలమ్మ, జ్యోతి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా రామకృష్ణ ,జిల్లా డెలిగేట్స్ (ప్రతినిధులు)గా జనార్దనా చారి, గోవర్ధన్,మంగులు రెండ వసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు నామ వెంకటేశ్వర్లు వ్యవహరించారుఈ సమావేశంనకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు మందాడి రామచంద్రు,గుండెపుడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ,డోర్నకల్ మండల అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,మోడల్ స్కూల్ రాష్ట్ర బాధ్యులు నాగరాజు మరియు రంజిత్ విచ్చేసి తమ సందేశాలను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జనార్ధనా చారి, యుటిఎఫ్ కార్యకర్తలు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు..

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మహాముత్తారం, నవంబర్ 22(నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం మహాముత్తారం, ములుగుపల్లి, కోనంపేట, మీనాజీపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్, తహశీల్దార్ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. రైతులు తమ ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలన్నారు., దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అనూష, సీఈఓ మార్క శ్రీధర్, డైరెక్టర్లు అనీల్ రెడ్డి , జయపాల్ రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యల
## పరిష్కారంలో ముందుంటాం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుంటామని గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం సంఘ జిల్లా అధ్యక్షుల నాగేష్ ఆధ్వర్యంలో గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఫోకల్ పాయింట్స్ లో ఎస్టీ ఉద్యోగుల నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎప్పటికీ వెన్నంటే ఉంటామని, కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా కార్మికులంతా సేఫ్టీ ప్రికాషన్స్ పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి ఎస్ఈ ఆపరేషన్స్ మౌచూర్ నాయక్, కంపెనీ ప్రెసిడెంట్ హర్జినాయక్, కంపెనీ సెక్రటరీ శ్రీరామ్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ తారాచంద్ సింగరేణి కార్మిక వైస్ ప్రెసిడెంట్ బానోత్ గోపీచంద్,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బెంచీల పంపిణీ

**చింతపల్లి, నవంబర్ 22 (నినాదం):** మండలంలోని నసర్లపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం మంచాల చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బెంచీలను పంపిణీ చేశారు. తమ మిత్రుడు భార్గవ్ జ్ఞాపకార్థం పాఠశాలకు 20 బెంచీలను విరాళంగా అందించినట్లు ఫౌండేషన్ సభ్యులు అజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిటి కృష్ణ యాదవ్, అనిల్, తరుణ్, సుజిత్, రమేష్, శివ, నవీన్, ప్రసాద్, రాము, పంచాయతి సెక్రటరీ వినోద్ రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పల్ల వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, ఎస్ ఎం సి.చైర్మన్ వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహిళలను కోటీశ్వరులు చేయడానికి
# మహిళా సంఘాలతో రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తాం

**పైలెట్ పద్ధతిలో జిల్లాలో వీటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 22 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తెచ్చిదిద్దాలన్న సంకల్పంతో మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, బస్సులు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ ద్వారా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేందుకు చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు .మహిళలు స్వయంకృషితో పైకి వచ్చేందుకు పెట్రోల్ పంపులు కేటాయించామని, నల్గొండ జిల్లాలో రద్దీ ప్రాంతంలో ఎస్ఎల్బీసీలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు ద్వారా ప్రతి నెల 10 లక్షల ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ జిజిహెచ్ ,మెడికల్ కళాశాలలు ఎంతో అభివృద్ధి చేశామని, జిజిహెచ్‌లో ప్రతినెల 800 డెలివరీల తో పాటు, అత్యాధునిక శస్త్ర చికిత్సలు కూడా చేస్తున్నారన్నారు.వచ్చే 3 సంవత్సరాల్లో నల్గొండ నియోజకవర్గంలో పదివేల ఇండ్లు కట్టించేందుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా 29 వేల కోట్ల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లపై ఖర్చు చేయడం జరుగుతున్నదని, 400 కోట్లతో నల్గొండ జిల్లాలో డబుల్ రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట చేస్తున్నదని, ఇందులో బాగానే మంచి నాణ్యమైన చీరలను మహిళలకు పంపిణీ చేస్తున్నామని, వడ్డీ లేని రుణాలు ,ఉచిత బస్సు, బస్సు నిర్వహణ వంటి సౌకర్యాలు కలగజేసామని ,వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల చీరలు ఇస్తున్నామని, ఇవి మంచి సిల్క్, కాటన్ చీరలని, సిరిసిల్లలో తయారైనవని, అర్హులైన ప్రతి ఒక్కరికి చీర అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ హఫీజ్ ఖాన్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు
## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**నల్లబెల్లి, నవంబర్ 22( నినాదం ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు హారిక, మహాలక్ష్మి, అక్షిత రాష్ట్రస్థాయి క్రీడల్లో తమ ప్రతిభను చాటుకోడానికి అర్హత సాధించారు. ప్రాంతీయ స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ విభాగాల్లో మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో, నల్లబెల్లి పి ఆర్ టియు-టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ మండల అధ్యక్షుడు ఉడుత రాజేందర్ మాట్లాడుతూ,పల్లె పాఠశాల నుండి రాష్ట్రస్థాయికి చేరడం విద్యార్థినుల కృషి, క్రమశిక్షణ, పట్టుదలకి నిదర్శనం. ఇలాంటి చిన్నారులు రాష్ట్రస్థాయిలో కూడా రాణించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురాగలరనే నమ్మకం ఉంది అన్నారు.విద్యార్థినుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, రాష్ట్రస్థాయికి చేర్చడంలో ప్రధాన పాత్ర పోషించిన ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య, ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.సన్మాన కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర బాధ్యులు లడే రవీందర్, డి. శ్రీధర్ బాబు, పురం బద్రీనాథ్, జిల్లా బాధ్యులు కే. నాగరాజు, శనిగరం శ్రీనివాస్ పాల్గొని విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ ఉపాధ్యాయులు ఏ. పద్మజ, బి. ప్రమీల, కే. భారతి, జి. రజిత, బి. మల్లల్ రావు, ఎన్. ప్రశాంత్, ఏ. రాము, బలరాం నాయక్, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా భారీగా హాజరయ్యారు.రాష్ట్రస్థాయిలో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని అందరూ ఆకాంక్షించారు.

### 23 నుంచి 27 వరకు
## అడ్వకేట్‌ల (మధ్యవర్తిత్వం) శిక్షణ

**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 22( నినాదం) :**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవలు ప్రాధికార సంస్థ నల్గొండ జిల్లా న్యాయ సేవలు ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల అడ్వకేట్‌ల కోసం 5 రోజుల మెడియేషన్ (మధ్యవర్తిత్వం) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ శిక్షణ కార్యక్రమం 2025 నవంబర్ 23వ తేదీ నుండి నవంబర్ 27వ తేదీ వరకు నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, అన్నేపర్తిలో జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవలు ప్రాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ హైకోర్టు న్యాయమూర్తి గౌరవనీయులు హాజరు కానున్నారు. అదేవిధంగా, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్, మెడియేషన్ ఆర్బిట్రేషన్ సెంటర్, హైకోర్టు ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ మరియు గౌరవనీయులు సభ్యులు శ్రీమతి సూరెపల్లి నందా, న్యాయమూర్తి, మెడియేషన్ ఆర్బిట్రేషన్ సెంటర్, హైకోర్టు ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ వర్చువల్‌గా హాజరై అడ్వకేట్‌లకు శిక్షణ ఇవ్వనున్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవలు ప్రాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ మరియు హైకోర్టు న్యాయమూర్తి గారి రాక సందర్భంగా జిల్లా న్యాయ సేవలు ప్రాధికార సంస్థ, నల్గొండ ఛైర్మన్ మరియు అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి జీ. సంపూర్ణానంద రానున్నారు .

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**చింతపల్లి, నవంబర్ 22 ( నినాదం)** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ చీరలను ఎంపీడీవో సుజాత, డిపిఎం వీరయ్య, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి లు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నరసింహ, గ్రామ కార్యదర్శి మురళీమోహన్, సీసీ రమేష్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు మానుపాటి మమత, కార్యదర్శి అంబిక, కోశాధికారి మమత , వెలుగు కార్యాలయ సిబ్బంది హైమావతి, వనజ, శీలం మేఘమాల, సిద్దే మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ప్రజల రక్షణ కవచం



**నల్లబెల్లి, నవంబర్ 22 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి రాజ్యాంగం బహుజనుల సంరక్షణ కవచం, దాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యము అని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమార స్వామి పిలుపునిచ్చారు. నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ ఎంపిటీసీ వైనాల వీరాస్వామి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందిన రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది కుమార స్వామి మాట్లాడుతూ,రాజ్యాంగ పరిషత్తు ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో ఏర్పడిన రాజ్యాంగ రచనా కమిటీ సిద్ధం చేసిన రాజ్యాంగాన్ని నవంబర్ 26-1949న రాజ్యాంగ సభ ఆమోదించింది. ఈ రాజ్యాంగం ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వాన్ని కలి గించడానికి ఎంతో శ్రమించి రూపొం దించబడింది అని గుర్తుచేశారు. ఇప్పటి పాలకులు రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, కానీ సంక్షేమ కార్యక్రమాల పేరిట ఓట్ల దండుగా మార్చి, ఎస్సీ, ఎస్టీ, బీసీలైన ఉత్పత్తి వర్గాలకు రాజ్యాంగం అందించే యథార్థ ఫలాలను చేరనివ్వడం లేదని విమర్శించారు. రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపు అవసరం తెలంగాణ దళిత విద్యా వంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం మాట్లాడుతూ,రాజ్యాంగ హక్కులు, మౌళిక సూత్రాలు, ప్రజాస్వామ్య విలువ లు గ్రామ స్థాయికి చేరేలా ప్రతి వర్గం బాధ్యతగా పనిచేయాలి.

### ఘనంగా ఆంజనేయ స్వామి
## వారి పడిపూజ వేడుకలు



**చింతపల్లి, నవంబర్ 22 ( నినాదం) :**
మండల కేంద్రంలోని వంగాల రమేష్ స్వామి స్వగృహంలో శనివారం శ్రీ ఆంజనేయ స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి రమేష్ ఆధ్వర్యం లో శ్రీ ఆంజనేయ స్వామి వారికి అత్యంత ఘనంగా అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం పడిపూజ కార్యక్ర మాన్ని భక్తుల భజనలతో , జైశ్రీరామ్, జై హనుమాన్ ల నామస్మరణలతో పూజా ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావ రణం నెలకొంది. ఈ వేడుకలను బత్తుల పరమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో వర్త్య టీవీ రమేష్ గురుస్వామి,కడారి రవి గురు స్వామి, గొడుగు శ్రీనివాస్ గురు స్వామి, పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు,చేనమోని రాములు గురు స్వామి, చెట్లపల్లి హరి ప్రసాద్ గురుస్వామి, గోవిందు యాదగిరి గురుస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వారి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

**కోదాడ రూరల్ ఎస్సై గోపిరెడ్డి**



**కోదాడ,రూరల్(నినాదం):**
సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా అవగాహన అవసరమని కోదాడ రూరల్ ఎస్సై గోపిరెడ్డి అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రూరల్ మండల పరిధిలోని ద్వారకుంట నెమలిపురి గురుకుల బాలుర ఉన్నత పాఠశాల, కళాశాలలో శనివారం ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలకు భద్రత ,రక్షణ, రోడ్డు నియమ నిబంధనలపై విద్యార్థులకు పోలీస్ కళా బృందాల చేత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై గోపిరెడ్డి మాట్లాడుతూ... ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలని కోరారు.ఆన్లైన్లో నగదు లావాదేవీలు జరిపేవారు నెలకొకసారి తమ పాస్వర్డ్ మార్చుకోవడం సురక్షితమని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ ద్వారా సమాచారం అడిగిన చెప్పవద్దని సూచించారు.నేరం జరిగిన వెంటనే బాధ్యతలు ఫిర్యాదు చేయకపోవడం వల్లే, నేరగాళ్లు చెలగేగిపోతున్నా రని అన్నారు. ఎవరైనా మోసపోయినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేయడంతో మీ డబ్బు మీకు దక్కే అవకాశం ఉంటుందని తెలిపారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని, పుట్టిన తేదీలను ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దని వ్యక్తిగత ఫోటోలను సైతం వాట్సాప్ లకు డీపీలుగా పెట్టుకోవద్దని ఆయన కోరారు.మహిళల భద్రతే తెలంగాణ పోలీసుల లక్ష్యమని దానిలో భాగంగా షీ టీములు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ శ్రీరామ్, ఏఎస్ఐ మల్లయ్య, హెడ్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, రామ్ నరసయ్య, కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, సత్యం,చారి,కృష్ణ,నాగార్జున, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ రూమ్‌లకు
## లబ్ధిదారుల ఎంపిక



**చింతపల్లి, నవంబర్ 22 (నినాదం) :**
మండలంలోని అనాజిపురం గ్రామంలో నిర్మించిన 25 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో ఇల్లు లేని నిరుపేదలను 30 మందిని గుర్తించిన నేపథ్యంలో మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం డ్రా పద్ధతి ద్వారా 25 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఇండ్లు పొందిన లబ్దిదారులకు తాసిల్దార్ పందల విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇఇ .నాగేందర్ గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ ఎండి. అర్షద్ , హౌసింగ్ ఏఈ చందు, అధికారులు, అల్లాజిపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో సెక్యూరిటీ గార్డుల ఎంపిక




**గోదావరిఖని నవంబరు 22 ( నినాదం):** రామగుండం రీజియన్ వన్ ఏరియా జి.యం. కార్యాలయంలో యస్.అండ్.పి.సి విభాగానికి సెక్యూరిటీ గార్డుల ఎంపికను శనివారం లాటరీ విధానంలో నిర్వహించారు. పర్చేజ్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యస్.ఓ. టు జి.యం. చంద్రశేఖర్, పర్చేజ్ డిపార్ట్మెంట్ డివైఎస్ఇ బీమా, ఫైనాన్స్ విభాగం డిజియం ధనలక్ష్మి భాయి, వి.సురేష్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.మొత్తం 41 ఖాళీలకు మూడు సంవత్సరాల ఒప్పందంతో టెండర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసినట్లు చంద్రశేఖర్ తెలిపారు. లాటరీలో ఒకరిని విన్నర్‌గా, ముగ్గురిని స్టాండ్‌బైగా ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక కోడ్‌లపై సింగరేణిలో ఆగ్రహ జ్వాలలు



**గోదావరిఖని నవంబరు 22 ( నినాదం):** కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలంటూ అఖిల భారత కార్మిక సంఘాల పిలుపు మేరకు రామగుండం రీజియన్‌లో కార్మిక సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. గోదావరిఖని 1, 2,11 ఇంక్లైన్ వద్ద కార్మిక కోడ్ ప్రతులను ఐఎఫ్టియు నాయకులు దహనం చేశారు.ఈ సందర్భంగా జీవీఎల్‌బీకేఎస్,ఐఎఫ్‌టీయూ వర్కింగ్ అధ్యక్షుడు ఐ. కృష్ణ మాట్లాడుతూ..కార్మికుల అభిప్రాయాలను పక్కన పెట్టి పాత చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చిన కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తోంది. పెద్ద కంపెనీల ప్రయోజనాల కోసం కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని. వెంటనే కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జీవీఎల్‌బీకేఎస్,ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. నరేష్, రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, కోశాధికారి గుండేటి మల్లేశం, డివిజన్ నాయకులు ఎస్. ప్రసాద్, చింతల శేఖర్, కార్మిక సంఘాల నేతలు శివరాం రెడ్డి, ఆరెపల్లి రాజమౌళి, సంపత్, ఐ. రాజయ్య, ఎం. కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కాల్చడం నేరం..ఐదు వేల జరిమానా

**-పోస్టర్‌ను ఆవిష్కరించిన కమిషనర్ అరుణశ్రీ**



**గోదావరిఖని నవంబరు 22 ( నినాదం):** పర్యావరణంపై చెత్తను తగులబెట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ రూపొందించిన పోస్టర్‌ను అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..చెత్తను కాల్చడం పర్యావరణ నాశనానికి దారితీసే నేర చర్యని, దీనికి ఐదు వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలందరూ చెత్తను తగులబెట్టే అలవాటు పూర్తిగా మానుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్, తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గూళ్ళ అంజన్ కుమార్, నగర పాలక సంస్థ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కౌటాల విద్యార్థులు




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగిన -14 బాలుర జోనల్ లెవెల్ హ్యాండ్ బాల్ పోటీల్లో కొమురం భీమ్ జిల్లా మొదటి స్థానం పొందడం జరిగింది. కొమురం భీమ్ జిల్లా తరపున ప్రతిభ కనబరిచిన కౌటాల ఉన్నత పాఠశాల విద్యార్థు లు కార్తీక్, అక్షయ్, అజయ్, జి.కార్తీక్, రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారన్నారు.

# ప్రజలను పీడించే పాలనే రేవంత్ రెడ్డి ప్రజా పాలన

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి జాప్యం ఎందుకు**

**-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 22:** సిఎం రేవంత్ రెడ్డిది ప్రజాపాలన,ఇందిరమ్మ పాలన కాదు.ఇది ప్రజల మీద ప్రతీకార పాలన,పీడిస్తున్న పాతాలానికి తొక్కేస్తున్న పాలన అంటూ బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.ఈ రోజు కాగజ్ నగర్ లోని జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడాతు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 3 ఏళ్ల క్రితం బోరిగాంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తే, ఇప్పటికి అర్హులకు ఎవరికీ కేటాయించలేదని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్కీ లాటరీ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదవారికి మంజూరైన ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ విషయమై గృహ నిర్మాణ శాఖ మంత్రి, స్పందించి అర్హులైన వారందరికీ బోరిగంలో నిర్మించినడబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించాలని డిమాండ్ చేశారు స్థానిక ఎమ్మెల్యే హరీష్ బాబు కాంట్రాక్టర్ల నుండ్ 9 శాతం కమీషన్లు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఒక పక్క ప్రధాని మోడి భ్రష్టాచార్ ముక్త్ భారత్, అచ్చేదిన్ అంటుంటే ఇక్కడి బిజెపి ఎమ్మెల్యే మాత్రం కమీషన్లకు అలవాటు పడ్డారని తెలిపారు.పేదలకు న్యాయం చేయకుండా, పేదల కష్టాలను పట్టుకోకుండా,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి (ప్రోసీడింగ్స్) ఇచ్చి కూడా నిర్మాణం కాకుండా ఫారెస్ట్ అధికారులు ఆపుటుంటే ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఒకరేమో ఇల్లు కట్టుకోని ఇస్తే,ఇంకొకరు ఇల్లు కట్టడాన్ని అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ చెప్పిన సంక్షేమ పాలన అంటే ఇదేనా అని ఎద్దేవా చేశారు. రేపు జరిగే ప్రతి దివస్,తన జన్మదిన వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు,అభిమానులు అందరూ హాజరుకావాలని అన్నారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాం రావు,కొంగ సత్యనారాయణ,మండల అధ్యక్షులు పార్వతి అంజన్న,మిన్హాజ్,సలీం,యూత్ అధ్యక్షులు కాశిపాక రాజు,హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ సీఐటీయూ నిరసన



**-జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య**

**-4 లేబర్ కోడ్ల ను వెంటనే రద్దు చేయాలి**

**సుల్తానాబాద్, నవంబర్ 22(నినాదం):** లేబర్ కోడ్లనువ్యతిరేకిస్తూ సీఐటీయూ జిల్లా సహా య కార్యదర్శి తాండ అంజయ్య ఆధ్వర్యంలో శ నివారం నల్లబ్యాడ్జిలతోనిరసన కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభు త్వం అమలు చేసిన 4 లేబర్ కోడ్ల ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్టు బడిదారుల ప్రయోజనాలను కాపాడటానికి మాత్ర మే బిజెపి పని చేస్తుందని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చ ట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని విమర్శిం చారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై, లేబర్ కోడ్‌లనురద్దు చేసే వరకు కార్మిక వర్గంపోరాటాల కు సిద్ధం కావాలని కోరారు. పోరాడి సాధించుకు న్న కార్మిక హక్కులను కాలరాసే బిజెపి కార్మిక వ్య తిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో క న్వీనర్ మాతంగి రాజమల్లు, వేగోళం శంకర్ గౌడ్, కొయ్యడ చందు గౌడ్, అనిల్, సది, రాజు, రాము, లక్ష్మణ్, తిరుపతి, శ్రీను, వెంకట్ స్వామి, అశోక్ కృష్ణ, వసంత్, మల్లేశం, నారాయణ, సతీష్, శంక ర్, సంతోష్, రమేష్, శ్రీనివాస్, మహేష్ ,రాజయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవానికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 22(నినాదం):** ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ఆసిఫాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని పివిటిజి లబ్ధిదారులకు పీఎం జన్మన్ కింద నిర్వహించిన ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఎంపి నాగేష్ మాట్లాడుతూ పీఎం జన్మన్ ద్వారా ప్రతి పేద గిరిజనులకి ఇండ్లు అందించడమే లక్ష్యమన్నారు. ఇండ్లు రాని వారికి కూడా భవిష్యత్తులో అందించడం జరుగుతుందన్నారు. పివిటిజిల అభివృద్ధి కోసం వారి వారి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇప్పటికే మల్టీపర్పస్ సెంటర్లను ఏర్పాటు చేశామని వివరించారు. వీటిలో అంగన్వాడి, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ లాంటి సేవలన్నీ ఒకే చోట లభిస్తున్నాయన్నారు. పేద గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జిల్లాలో 2169 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిలో అత్యధికంగా ఆసిఫాబాద్, తిర్యానీ మండలాల్లో మంజూరైనట్లు వివరించారు. ఇండ్ల నిర్మాణాలలో ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వాలు అందిస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 543 ప్రతిపాదనలు పంపించామని 449 మంజూరయ్యాయని మిగతావి కూడా మంజూరు చేయించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. ఇండ్ల నిర్మాణాలలో దళారులను నమ్మి మోసపోవద్దని ఎవరికి వారుగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. అప్పుడే వాటి నాణ్యత ప్రమాణాలు బాగుంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పిడి ప్రకాష్, డిఈ వేణుగోపాల్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి మల్లికార్జున్, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

## ట్రినిటి జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 22 (నినాదం):** న్యాయ సేవాదికార సంస్థ అధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ,18 సంవత్సరాలు పూర్తి కాకముందే ప్రేమ పెళ్లి చేసుకోవడం వల్ల యువత తెలియకుండానే నేరాలలో ఎలా ఇరుక్కుంటున్నారని అన్నారు.18 ఏళ్లు లోకి రాగానే మెజారిటీ కాదని,18 ఏళ్లు నిండడంతో మెజారిటీ అవుతారని, మరియు బాల్యవివాహం ని ఎలా రద్దు చేస్కోవచ్చు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.పోక్సో న్యాయమూర్తి కె. స్వప్న రాణి మాట్లాడుతూ సైబర్ నేరాలలో ఇరుక్కోకుండా తీస్కోవల్సిన జాగ్రత్తల గురించి మరియు లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం వల్ల ఎదురయ్యే పరిణామాలను విద్యార్తులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు నుచ్చు శ్రీనివాస్,టి.హనుమాన్ సింగ్, ఎం.శరత్ కుమార్,టి.నరేష్,ఆర్. ఝాన్సీ తధితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ



**సుల్తానాబాద్, నవంబర్ 22(నినాదం):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో శనివారం సర స్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని విఘ్నేశ్వర మంటపంలో వేద పురోహితులు పూసా ల నాగరాజ్ శర్మ వేద మంత్రోత్సవాల మధ్య నిర్వ హించిన ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయు డు డాక్టర్ పి అశోక్ కుమార్, చైర్పర్సన్ గౌతమి, ఉపాధ్యా యులు జయప్రద, అరుణ, వెంకటేశ్వ ర్లు, రవిప్రసాద్ , విద్య వాలంటర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధలైన వృద్ధులకు చేయూత



**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 22:** జన్మదినం పురస్కరించుకొని అనాధ లైన వృద్ధులకు నిత్యవసర సరుకులతోపాటు బ్లాంకెట్ రగ్గులు సెటర్లు పంపిణీ చేసిన ఎస్ ఆర్ ఎస్ యూత్ సభ్యులు చింతలమానెపల్లి మండలం డబ్బా గ్రామంకి చెందినశ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అనాధ లైన వృద్ధులకు దుప్పట్లు రగ్గులు షెటర్లు నిత్యవసర వస్తువులను అందజేశారు. శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ద్వారా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామనీ సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఎస్ ఆర్ ఎస్ యూత్ సభ్యులకు మండలంలోని ప్రజల నుండి ప్రశంసలు పొందుతున్నారు ఇలాంటి విషయాలు తమకు సమాచారం అందించాలని నియోజకవర్గంలో ఏ ప్రాంతమైనా తమకు తోచిన సహాయాన్ని అందించి, సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలి సంఘం యువ నాయకులు సెండ ముక్తేశ్వర్ మోర్లె పాండురంగ్ నీకోడే సంతోష్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్ కారొబరి రవీంద్రనాథ్ యువకులు డోంగ్రి సంతోష్ జుమిడి సాగర్ బొగ్గుల సంతోష్ కావుడే సాయి కిరణ్ గొలేటి నాగేష్ కిష్టయ్య శ్రీనివాస్ గ్రామ పెద్దలు గ్రామస్థులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కాకతీయలో ఎస్.ఎల్.సి.ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

**విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు నిదర్శనం**

**పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి**



**మంథని టౌన్ నవంబర్ 22 (నినాదం):** మంథని పట్టణంలోని కాకతీయ పాఠ శాలలో శనివారం ఏర్పాటు చేసిన ఎస్.ఎల్.సి.(స్కూల్ లీడ్ కాన్ఫరెన్స్) కార్యక్రమం అం దరినీ ఎంతో ఆకట్టుకుంది. ఎల్ కేజీ నుండి 5 తరగతి విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్ట్ లతో ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో నైపుణ్యం గుర్తించి విద్యార్థులు స్వతహాగా వివిధ రకాల ప్రాజెక్ట్ తయారు చేయడం వారి నైపుణ్యతకు నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వివరంగా వివరించి చెప్పడం జరిగింద న్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు వారిలో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించడం కాకతీయ పాఠశాల యొక్క ప్రత్యేకతగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి,లీడ్ అకాడమిక్ అడ్వైజర్ అరుణ్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి. శ్రీధర్**

**-మొక్కలు నాటిన విద్యార్థులు**




**సుల్తానాబాద్ నవంబర్ 22(నినాదం):** ప్రతి ఒక్కరూ మొక్కలునాటివాటిని సంరక్షించాల ని ప్రభు త్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిప ల్ శ్రీధర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల గ్రౌండ్లో పెద్దపల్లి మై భారత్, స్పోర్ట్స్ క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యం లో ఏక్ పేడ్ మా కే నామ్'కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా కళాశాల విద్యార్థులు మైదానంలో మొక్కలు నా టారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉప న్యాస పోటీలు నిర్వ హించి బహుమతులు అంద జేశారు.కార్యక్రమంలోఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.శ్రీధర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నా టాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలోప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్,ఎస్,ఎస్ సిహెచ్ ప్రభాకర్, స్పోర్ట్స్ ఇంచార్జి కె.సునిల్, మాధ విలత, దేవేందర్, నిర్మల, అరుణ, రాజేందర్, అర్జు న్, రాజశేఖర్, విక్రమాదిత్య, శ్రీనివాస్, వంశీ, మమ త, యువకులు పాల్గొన్నారు.

## తబితా ఆశ్రమంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**గోదావరిఖని నవంబరు 22 ( నినాదం):** కరీంనగర్ సన్‌రైజ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నేతృత్వంలో రామగుండం తబితా ఆశ్రమంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సమాజ సేవలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత కౌశిక హరి శిబిరాన్ని ప్రారంభించారు. ఆశ్రమ పిల్లలకు ఉచిత వైద్య సేవలను అందించడం అభినందనీయ మని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం పిల్లలంద రూ ఆరోగ్యంగా ఉంటేనే తమ లక్ష్యాలను చేరుకోగలరు. నేటి పిల్లలే రేపటి మేధావులనీ అన్నారు. తబితా ఆశ్రమానికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మద్దెల దినేష్ మాట్లాడుతూ ఆశ్రమ పిల్లల నుండి విశేష స్పందన లభించిందని, ఉచిత వైద్యంతో పాటు మందులు, ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.ఆస్పత్రి నిర్వాహకులు మాట్లాడుతూ పేదలు, అనాధలకు సన్‌రైజ్ ఆస్పత్రి తరపున నిరంతరం ఉచిత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. గుండె, బీపీ, షుగర్, కంటి సమస్యలు, ఇసిజి వంటి పరీక్షలను అవసరమైన వారికి ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సన్‌రైజ్ ఆస్పత్రి మేనేజ్‌మెంట్ మేనేజర్ కొత్తూరి రాజేందర్, కోఆర్డినేటర్ జాతకం సతీష్, మార్కెటింగ్ మేనేజర్ తిరుపతి, వైద్య సిబ్బంది, ఐసిబిఎస్ అధికారులు కనుక రాజ, నిర్మల, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు వై. లెనిన్, గంగరపు ప్రసాద్, నరేంద్ర, గౌస్, శ్రీనివాస్, విమల తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఆదివాసి ధర్మ సభ విజయవంతం చేయండి




**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** రాజ్యాంగ విరుద్ధంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడాలను జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23,న ఆదివారం రోజు ఉట్నూర్ లోనీ ఎంపీడీవో గ్రౌండ్స్ లో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీల ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాల నుండి లంబాడ సోదరులు చట్ట విరుద్ధంగా రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసి తెగలకు అందవలసిన రిజర్వేషన్స్ విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ అన్ని కూడా లంబాడ సోదరులే అనుభవిస్తూ నేడు ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తూ వస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా మేము చేస్తున్న ప్రజా పోరాటం న్యాయపోరాటం రాజకీయం పోరాటలకు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు బుద్ధి జీవులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సహాయ సహకారాలు అందించి ఉట్నూర్ లో 23,న జరిగి ఆదివాసీల ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభ కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం

## భరోసా టీం ద్వారా చట్టాలపై అవగాహన సదస్సు




**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 22:** కాగజ్ నగర్ మండలంలో కస్తూరిబా జడ్పీహెచ్ఎస్ , బాలభారతి పాఠశాలలో బాలబాలికలకు భరోసా టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా భరోసా టీం ఇంచార్జ్ మహిళా ఎస్ ఐ తిరుమలమాట్లాడుతూ బాల బాలికలకు భరోసా సెంటర్లు ఏ విధంగా సహాయ పడతాయి వివరించారు. అత్యాచార బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని తెలిపారు భరోసా సెంటర్లో బాధితులకు లభించే సేవల గురించి వివరించారు. భరోసా లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతూ బాలికలకు సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ ఫోక్సో చట్టం గురించి పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి బాల్య వివాహ నిరోధక చట్టం గురించి ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ,విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు. బాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఎలా ముందుకు వెళ్లాలో ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అవగాహన కల్పించడం జరిగింది.మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు , నష్టాలు గురించి ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీం , భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో సహాయం కొరకు భరోసా నెంబర్ 8712670561 కు ఫోన్ చేసి తమ ఫిర్యాదులు చెప్పుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, భరోసా టీం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్పీగా నితికా పంత్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీగా నితికా పంత్ ఐపీఎస్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీకి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పుష్ప గుచ్ఛాలతో ముత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. గతంలో సంగారెడ్డి ఏఎస్పీగా, మేడ్చల్ డి.సి.పి గా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా, ఆదిలాబాద్ బెటాలియన్ కమాండెంట్‌గా విధులు నిర్వహించిన నితికా పంత్ ఐపీఎస్ ప్రస్తుతం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు.సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించడం పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు.నిషేధిత మత్తు పదార్థాలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. బాలికలు మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని వ్యక్తిగత, మతపరమైన దూషణలు చేయడం, తప్పుడు ప్రచారం చేయడం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.జిల్లాలో శాంతి భద్రతలు దెబ్బతినేలా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

# మహిళల అభ్యున్నతే మా ప్రభుత్వ లక్ష్యం



## రహదారులతోనే అభివృద్ధి: మంత్రి తుమ్మల

### శివాయిగూడెం-మంచుకొండ బీటీ రోడ్డుకు శంకుస్థాపన



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22 (నినాదం)** రహదారుల అభివృద్ధి గ్రామాల ఆర్థిక ప్రగతికి పునాది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలం శివాయిగూడెంలో శనివారం మంచు కొండ-శివాయిగూడెం మధ్య రూ. 3.70 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభు త్వం ప్రజలకు చేరువగా పనిచేస్తోం దన్నారు. పుట్టింటి ఆప్యాయతతో మహిళలకు ఇందిరమ్మ చీరలను ఇంటింటికి అందజేసే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పండుగలా నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలకు చీరలను పంపిణీ చేయడం ప్రభుత్వ సంకల్పమ న్నా రు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపా యాల కల్పన ప్రభుత్వం ప్రధాన భాద్యతగా భావిస్తోందని, గ్రామాలు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం మెరు గుపడుతుందని మంత్రి తెలిపారు. పామాయిల్ సాగుకు మంచి అవకా శాలు ఉన్నాయని, ఇది చీడపీడల బెడద లేకుండా లాభదాయక పంటగా రైతులను ఆదుకుంటుంద న్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మం తరావు, పీఆర్ఈసీ వెంకట్ రెడ్డి, ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇంజనీర్లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామా రావు, తహసీల్దార్ శ్వేతతో పాటు పలువురు శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మహిళల గౌరవం, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు,

### పండుగ వాతావరణంలో ఘనంగా చీరల పంపిణీ కార్యక్రమం.

### రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు







**నాగర్ కర్నూల్ ప్రజలది నవంబర్ 22 (నినాదం):** మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ, కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కు పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, మహిళలు స్వశక్తితో ఎదిగి, వారి కాళ్ల మీద వారు నిలబడేలా పథకాలు తెస్తున్నామని, మహిళలు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా రాణించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలను ఉ ద్దేశించి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, ఆడబిడ్డల శ్రేయస్సు కోసం ఫ్రీబస్ సౌకర్యం కల్పించిందన్నారు. వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా వాటికి యజమానులను చేయడం, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణను అప్పగించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు అప్పగించడం వంటి చర్యల అనేక కార్యక్రమాల ద్వారా వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళుతున్నాం. రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ క్యాంటీన్లు, మీ-సేవ కేంద్రాల బలోపేతం, బస్సుల కొనుగోలుకు లోన్లు, సోలార్ కేంద్రాల ఏర్పాటు, వడ్ల కొనుగోలు సెంటర్ల అప్పగింత, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సభ్యులకు, లోన్ల వంటి ఎన్నో కీల పథకాలను మహిళల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు ద్వారా 8 వేల కోట్ల రూపాయలను మిగిల్చిందని, మహిళలు అందరూ బస్సు స్కీం ను వినియోగించుకుంటూనే మహిళలు ఆర్టీసీ బస్సులకు ఓనర్లు అవుతున్నారని మంత్రి సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా పాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ప్రభుత్వం తరఫున తెలంగాణ ఆడబిడ్డలకు సారె పెట్టి గౌరవించాలని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించి, ఇందిరా గాంధీ జయంతి రోజున గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. డిసెంబర్ 9 వరకు 18 ఏళ్లు నిండిన ఇందిరమ్మ చీరలను మహిళలందరికీ చీరలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే చేయూతతో మహిళలు ఆర్థికంగా రాణించాలి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని, మహిళలను వ్యాపారాల్లో రాణించే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే చీరలను మహిళలు గౌరవంగా భావించి, ఆర్థిక అభ్యున్నతికి రాణించేలా వ్యాపారాలను రాణించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని, వారి కోసం రుణాలను అందిస్తున్నదని, వ్యాపార రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఒక ఇంట్లో ఒక మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబం ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగిందని, పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు,సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసేలా కృషి జరుగుతుందన్నారు. పెద్దకొత్తపల్లి మండలానికి సంబంధించిన 67 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను 1 లక్ష 16 వేల చొప్పున చెక్కులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ లబ్ధిదారులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, పెద్దకొత్తపల్లి తాహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో, అధికారులు ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### నిర్దేశిత లక్ష్యం ప్రకారం చేప పిల్లల విడుదల

## పూర్తి చేయాలి: డిప్యూటీ సీఎం

### మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన భట్టి



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 22: (నినాదం):** నిర్దేశిత లక్ష్యం ప్రకారం నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికా రులకు సూచించారు.మంత్రి భట్టి విక్రమార్క కలెక్టర్ అనుదీప్ దురిశె ట్టితో కలిసి మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజక వర్గ పరిధిలో ఉన్న నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లలు విడుదల చేయ నున్నట్లు తెలిపారు.ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాల ని అన్నారు చేప పిల్లల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చా లని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఈ కార్యక్రమం చేపపట్టామ న్నారు.చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికా రులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచా యతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించా లని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, వివిధ శాఖల అధికారు లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, నవంబర్ 22(నినాదం):** నగరంలోని సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్ పనులను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు. వినియోగదారులకు త్వరితగతిన మార్కెట్లు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ మాట్లాడారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకున్నారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల కోసం ప్రత్యేక క్యాంపు ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, కార్మికులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ వంటి దీకకాలిక వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఉచిత మందులను తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్, ఈఈ సంజయ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA


## మహిళలు బలహీనులు కాదు.. బలవంతులు

### నటి రష్మిక మందన్నా కామెంట్స్



ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో దూసుకెళ్తున్న హీరోయిన్ రష్మిక మందన్నా, భాష ఏదైనా పట్టించుకోకుండా వరుస సినిమా ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. అదే వేగంతో విజయాలు కూడా అందిపుచ్చుకుంటూ స్టార్ హీరో రేంజ్ ఫ్యాన్‌బేస్‌ను సంపాదించుకుంది. తాజాగా విడుదలైన 'గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న రష్మిక, సినిమాలకే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండి అభిమానులతో కంటిన్యూ టచ్‌లో ఉ ంటుంది. ఇటీవల ఆమె స్త్రీశక్తి గురించి ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. అమ్మాయిలంతా ఏకమై నిలిస్తే ఆ శక్తిని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టంగా తెలిపింది. మహిళల మధ్య ఉండే భావోద్వేగ అనుబంధం వేరే స్థాయిలో ఉంటుందని, మంచి స్నేహితురాలితో దగ్గరైతే జరగబోయే విషయాలు ముందే అర్థమైపోతాయనే ఫీలింగ్ కలుగుతుందని చెప్పింది. స్త్రీలు ఒకరికొకరు మద్దతు ఇస్తే జీవితం మరింత సులభమవుతుందని, వారు బలహీనులు కాదు, ఎంతో ప్రేమతో, బలంతో ఉండే వ్యక్తులని రష్మిక పేర్కొంది. ఎల్లప్పుడూ తనతో ఉండే స్నేహితురాళ్లకు కృతజ్ఞతలు చెబుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో కూడా ఇలాంటి మంచి ఫ్రెండ్స్ ఉండాలని కోరుకుంటు న్నానని ఆమె చెప్పింది.

## ప్రభాస్ ఫౌజీపై ప్రీక్వెల్ ఊహాగానాలు



ఇప్పటి వరకు రెబల్ స్టార్ 'ప్రభాస్' సీక్వెల్ మూవీస్ మాత్రమే చేశారు. రెండు భాగాలుగా వచ్చిన 'బాహుబలి' భారీ విజయాన్ని సాధించగా.. నెక్స్ కల్కి 2, సలార్ 2 రెడీ అవుతున్నాయి. ఈ లిస్ట్‌లో రాజాసాబ్ కూడా ఉంది. అయితే ఇవన్నీ సీక్వెల్స్ మాత్రమే. ఇప్పుడు ఓ సినిమాకు ప్రీక్వెల్ ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో 'ఫౌజీ' కూడా ఒకటి. సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగష్టులో ఈ సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ వారు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే ఫౌజీ చిత్రానికి ప్రీక్వెల్ చేసే ప్లానింగ్‌లో ఉన్నారట రాఘవపూడి. ఇప్పటి వరకు వచ్చిన ఫౌజీ అవుట్ పుట్ పట్ల ప్రభాస్ చాలా హ్యాపీగా ఉన్నారట. హను వర్క్‌కు ఫిదా అవుతున్నాడట డార్లింగ్. అందుకే ఆయనతో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఓ టాక్ ఉంది. ఇప్పుడు దాదాపుగా ప్రీక్వెల్ ఫిక్స్ అయినట్టేనని తెలుస్తోంది. అయితే ఫౌజీ రిజల్ట్‌ను బట్టి ఈ ప్రాజెక్ట్ ఉంటుందా?, ఉండదా? అనేది డిసైడ్ కానుంది. పౌజీ హిట్ అయితే ప్రీక్వెల్ ఉండే ఛాన్స్ ఉంది, లేదంటే లేదు. ఏదేమైనా ఫౌజీ మాత్రం మామూలుగా ఉండదనేది ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. యుద్ధంలో పుట్టిన ప్రేమకథగా ఈ సినిమా ఉంటుందని ముందు నుంచి ప్రచారంలో ఉంది. మరి ఈసారి హను ఎలా ప్లాన్ చేస్తున్నాడో చూడాలి.



## వారణాసిలో మ్యూజిక్ అదుర్స్

### ఆరు పాటలుంటాయని హింట్ ఇచ్చిన కీరవాణి

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'వారణాసి'. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన ప్రతి వార్త క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రజలు కూడా ఈ మూవీపై క్యూరియసిటీతో ఉన్నారు. తాజాగా చిత్ర సంగీత దర్శకుడు కీరవాణి ఈ సినిమాపై మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు. గోవా వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలకు హాజరైన కీరవాణి.. 'వారణాసి'లో సంగీతం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుందన్నారు. 'అభిమానులు ఈ చిత్రంలో అద్భుతమైన సంగీతాన్ని వింటారు. అంతకు మించి ఇప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పలేను. 'వారణాసి'లో మొత్తం ఆరు పాటలు ఉంటాయి. మనం చేసే పని ఏదైనా కానీ.. దానిపై మనకు స్పష్టత, మనపై మనకు నమ్మకం ఉంటే ఏవిషయమూ గందరగోళంగా అనిపించదు. ఒత్తిడిగా కూడా ఉండదు. నాకు ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎటువంటి గందరగోళం లేదని చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో 'రణ కుంభ' ఆడియో సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ సృష్టిస్తోంది.

## ఆస్కార్ ఎంట్రీ పొందిన హోమ్‌బౌండ్



ఆస్కార్ 2026' కు భారత్ తరఫున అధికారిక ఎంట్రీ పొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. 'ది బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్' విభాగంలో సెలెక్ట్ అయిన ఈ సినిమాలో ఇషాన్ ఖట్టర్ , విశాల్ జెత్వా, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రధారులు. సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ప్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. 23 చిత్రాలను వెనక్కినెట్టి అకాడమీ అవార్డుకు ఎంట్రీ పొందిన 'హోమ్‌బౌండ్'లో ఏముందన్నది చర్చిస్తున్నారు. అది ఉత్తరాదిలోని ఓ గ్రామం. చందన్ కుమార్ (విశాల్ జెత్వా), మహ్మద్ షోయబ్ (ఇషాన్ ఖట్టర్) మంచి స్నేహితులు. వేర్వేరు సామాజిక వర్గాలు, మతాలకు చెందిన వారు సమాజంలో అవమానాలకు గురవుతుంటారు. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించి, తమకంటూ గుర్తింపు పొందేందుకు ప్రయత్నాలు మొదలుపెడతారు. పోలీసు కావడమే ఇద్దరి లక్ష్యం. అలా కానిస్టేబుల్ పరీక్ష రాసినా.. ఫలితాల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉ ండటంతో షోయబ్ ఓ కంపెనీలో ఆఫీస్ బాయ్‌గా చేరతాడు. చందన్ డిగ్రీ చదివేందుకు.. తాను ఇష్టపడిన సుధా భారతి (జాన్వీ కపూర్) చదివే కాలేజీలో జాయిన్ అవుతాడు. ఆ తర్వాత ఊహించని రీతిలో చందన్, షోయబ్ మధ్య మనస్పర్థలొస్తాయి. దానికి కారణమేంటన్నదే కథ. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన సినిమా ఇది. స్నేహం, వివక్ష, ప్రభుత్వ ఉద్యోగానికి ఉండే పోటీ, కొవిడ్ కష్టాలు.. ఇలా పలు పార్శ్వాలతో కూడిన ఈ కథను ఎవరే కోణంలో చూస్తే అదే ప్రధానాంశంగా అనిపిస్తుంది. నెమ్మదిగా సాగినా ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతుంది. స్నేహితులైన చందన్, షోయబ్‌ల లక్ష్యమేంటన్నది ప్రారంభంలోనే అర్థమవుతుంది. ప్రభుత్వ ఉద్యోగానికి ఉండే తీవ్ర పోటీ, పరీక్ష రాసినా ఫలితం తేలకపోతే అభ్యర్థులు పడే మనోవేదన, ఒకవేళ పరీక్షలన్నింటిలో పాస్ అయినా పోస్టింగ్ ఆలస్యం కావడం, చివరకు సర్కారు కొలువుపై ఆశలు వదులుకుని ఏదో ఒక పనిలో చేరడం.. ఇలా మన చుట్టూ జరిగిన, జరుగుతున్న వాటిని కళ్లకు కడుతూ కథలోకి లీనమయ్యేలా చేశారు దర్శకుడు. ఇషాన్, విశాల్ ఒకరికొకరు పోటీ పడి నటించారు. సుధా భారతిగా జాన్వీ కపూర్ కనిపించేది కొద్దిసేపే అయినా ఆకట్టుకుంటారు. 'ఆస్కార్' ఎంట్రీతోపాటు ఇటీవల జరిగిన టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రెండో రన్నరప్‌గా ఇంటర్నేషనల్ పీపుల్స్ ఛాయిస్ అవార్డునూ గెలుచుకుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787